ఆంధ్ర సచిత్ర వారపత్రిక


23-1-81

ఒక రూపాయి



OBM/1765 TEL

ఇప్పుడు మీరు కన్య మీకు కావలసిన రక్షణ ఒక్క కేర్‌ఫ్రీ* మాత్రమే ఇవ్వగలదు



కేర్‌ఫ్రీ మిమల్ని దృష్టిలో పెట్టుకొని తయారు చేయబడింది. ఆ 5 రోజుల శానిటరీ రక్షణకోసం ఇది ఆధునికయువతికి చేదోడు.

కేర్‌ఫ్రీ ఒక ప్రత్యేకంగా చెమ్మనుపీల్చు నేప్‌కిన్. ఇది అధికమైన చెమ్మను పీల్చి మీకు ఇబ్బందిలేకుండా చేస్తుంది వాస్తవంగా, కేర్‌ఫ్రీ ఎంతపీల్చగలదంటే ఒకే ఒక నేప్‌కిన్ మీ పూర్తి సమయంలోని ప్రసరణలో సగం దాకా నిలుపుకోగలదు. కాని తాజా భావనకోసం మీరుఎంత తరుచుగా కావాలంటే అంత తరచుగా మార్చుకోండి.


ఒక్క కేర్‌ఫ్రీ మాత్రమే దిగువ భాగము ప్రక్కలా చుట్టూ ఒక ప్లాస్టిక్ షీల్డ్ కలిగియున్నది. ఇది మరకల పట్ల త్రివిధ అడ్డంకిగా పనిచేస్తుంది.

కేర్‌ఫ్రీ తో మీరు హాయియైన భావన పొందగలరు, నెలలో ఇది ఏరోజో మీరు మరిచిపోతారు—చెమ్మ తగలటం ఉలికి అరవేసే ఇబ్బందిలేదు.

కేర్‌ఫ్రీ వాడకానికి తయారుగా వుంటుంది. మార్చుట చాలాసులభం. పారవేయుట చాలా తేలిక. అతి ఆరోగ్యకరమైనదిగూడా.

కేర్‌ఫ్రీ ధరించండి.

ఎల్లప్పుడూ విశ్వాసంతో ఉండండి.



10 మరియు 20 నేప్‌కిన్ల ప్యాకెట్లలో లభిస్తుంది.

Johnson & Johnson

* కేర్‌ఫ్రీ జాన్సన్ & జాన్సన్ యు.ఎస్.ఎ. వారి ట్రేడ్‌మార్క్. © J & J 78

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]

శుక్రవారం : 23-1-'81
రౌద్రినామ సం. పుష్య బ. తదియ
సంపుటము 74 : సంచిక 19

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

దేశంలో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

SUVARNA

లోకంపోకడ * డిసిమెన్



* కడుపు నిండింది

** వరద బాధితులు

*** చలనం

ఇవీ పాఠకులు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో పద్ద బహుమతి పొందిన దీపావళి కథలను ఎంచుకున్న తీరు. తతిమ్మా రెండు కథలు * కథ; పశేషం **మసిమరకలు కన్సొలేషన్ బహుమతులను అందుకుంటాయి....



డా॥ వెం॥ నరసింహారావు




కల్యాణి సత్యరామ ప్రసాద్


మనలో మాట

ప్రథమ బహుమతి రూ 600 లు పొందిన 'కడుపు నిండింది' రచయిత శ్రీ తాతినేని వెంకట నరసింహారావు కృష్ణాజిల్లాలోని అంగలూరు గ్రామంలో 1934 లో పుట్టారు. గిండీ యింజనీరింగు కాలేజీ మద్రాసు పట్టభద్రులు. రైల్వేలో బరంపురంలో "ఇన్‌స్పెక్టర్ ఆఫ్ వర్క్స్"గా పనిచేస్తూ యిటీవల అక్కడనుంచి మధ్యప్రదేశ్‌లోని బిగ్‌దల్‌పూర్‌కు బదలీ అయినామని తెలియజేశారు. ఒక అరవంద దాకా 'కథలు' అచ్చయ్యాయని తెలియజేస్తున్న శ్రీ నరసింహారావు మా పాఠకులకు పరిచితులే. 1971 దీపావళి పోటీలలో వీరి "మనో వ్యాధికి మందు"కు రెండో బహుమతి లభించింది! వీరికి నలుగురు సంతానం. అంతా చదువులుపూర్తిచేసిజీవితంలోస్థిరపడ్డట్లే మంచి సాహిత్యం చదవడం— పాశ్చాత్య సంగీతాన్ని విని ఆనందించడం వీరి హాబీలు!


ద్వితీయ అదనపు బహుమతి రూ. 500 లు పొందిన 'వరదబాధితులు' రాసిన శ్రీ కల్హూరి సత్యరామ ప్రసాద్ పశ్చిమ గోదావరి జిల్లా "ప్రక్కిలంక"లో 1947లో జన్మించారు. బి యస్.సి. తర్వాత ఎమ్. ఇ (మెకానికల్) డిగ్రీ తీసుకున్నారు. "కోలారు బంగారు గనుల" లో "భారత ఎర్త్ మూవర్స్" సంస్థ రీసెర్చి విభాగంలో ఉద్యోగం చేస్తున్నారు. లోగడ వీరి రచన "తెలుగోడి గోడు" మా పాఠకులకు బాగా వచ్చింది!



విహారి



పంతుల జోగారావు



కొలను వెంకట దుర్గాప్రసాద్

వీరికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు సంతానం. "ప్రజలకి నిజంగా పనికొచ్చే" సినిమాలంటే యిష్టం అని రాస్తున్నారు.

దళసర కథకి తృతీయ బహుమతి రూ. 400 లు పూరగొన్న శ్రీ "విహారి"వి జంట రచయితలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1980 ఫిలిం బ్యాలట్ పత్రం

ముగింపు తేదీ
14–2–'81

1. ఉత్తమ చిత్రం
కోడళ్ళు వస్తున్నారు జాగ్రత్త
2. ఉత్తమ నటుడు
[illegible]
3. ఉత్తమ నటి
[illegible]
4. ఉత్తమ దర్శకుడు
[illegible]
5. ఉత్తమ సంగీత దర్శకుడు
K.V. మహాదేవన్
6. ఉత్తమ సహాయ నటుడు
మురళీమోహన్
7. ఉత్తమ సహాయ నటి
[illegible]
8. ఉత్తమ హాస్యనటుడు
అల్లు రామలింగయ్య
9. ఉత్తమ హాస్యనటి
రమాప్రభ

దీపావళి కథలపై రెండవ బహుమతి రు. 150 లు పొందిన వ్యాసం

ఎక్కువ నచ్చిన కథ "కడుపు నిండింది"

ఈ దీపావళి కథలపోటీలో నాకు ఎక్కువగా నచ్చిన కథ "కడుపు నిండింది". ఈ రోజుల్లో పిల్లలు కన్నవారిపైన కూడా ఆప్యాయతలు చూపించలేకపోతున్నారు. రింతసేపూ తమ గొడవలేకాని కన్నతల్లికూడా ఓ మనిషేనని, ఆ మనిషి తిన్నదా లేదా అన్న దృష్టికాని, ఆమెకు కూడా కనీసావసరాలు తమలాగే ఉంటాయన్న ఇంగితంకాని ఆ పిల్లలకి లేకపోయింది. అయినా ఎవరికోరికలు, ఆకలిమంటలు వాళ్లే చూసుకోవాలి.

రానురాను ఉద్యోగాలు దూరపుకొండలు; నిండమావులు అయిపోతున్నాయి. కులవృత్తి సాటి మరేదీరాదు. యువతలో ఉద్యోగాలకి ఎగబడాలనే కోరిక కాక స్వయంకృషి, పెద్దల మాటపై గౌరవం, స్వయంఉపాధికోసం ఒరవడి కలగాలి. లేకపోతే "వరదబాధితులు"లో లాగ సర్వేశ్వరశాస్త్రి, కృష్ణమూర్తుల వలె ఖేదపడాలి. పైకథలో లాగే ఉద్యోగం ఇప్పించడం కూడా వ్యాపారం అయిపోయింది. కట్నంకోసమో, ఉద్యోగంకోసమో అనాకారిని ఇష్టంలేక చేసుకోవడం, జీవితమంతా కుమిలి పోవడం. "మసిమరకలు"లో శంకరానికి ఈ స్థితే కలుగుతుంది.

అలనాడు వీరేశలింగం పంతులుగారు వంటి పూజ్యులు స్త్రీ పునర్వివాహం కోసం ఎంతో కష్టపడ్డారు. ఇంకా స్త్రీ ద్వితీయ వివాహాలు తప్పులుగా కనిపించడం కడు శోచనీయం. కాని భీరువులయిన స్త్రీలను మధ్యపెట్టి మోసగిస్తారు. ఈ ఇతివృత్తం మీద ఆధారపడ్డ కథ "కథ; విశేషం."

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి" అని కదా ఆర్యోక్తి! మన సంఘం స్త్రీ పునర్వివాహాలకు వలె కులాంతరాలకి కూడా అలవాటు పడలేదు. కాలమే ఆ మార్పు తీసుకురావాలి. అందుకు "చలనం" కలగాలి. వాటికి శ్రీనివాస్, ఆచార్యులవారు వంటి వారలు సారథులు.

— దేవులపల్లి శ్యామల

(54 వ పేజీ చూడండి)

మనలోమాట

1963 నుంచి 'బాబు' అనే పేరుతో కార్టూన్లు గీస్తూ — తెలుగు దేశంలో చాలా మంచిపేరు తెచ్చుకుంటున్నారు. "ముఖ్యవ్యాపకం"కార్టూన్లు వెయ్యడమే ఐనా తన పూర్తి పేరుతో కథలు, పిల్లల కథలు అడపా తడపా రాస్తూంటారు. 1964 లో 'వాడు' అన్న కథ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో పడ్డది. అదే మొదటి కథ. 1972 లో ఒకసారి, 1978 లో మరోసారి దీపావళి కథల పోటీలలో పాల్గొని 'వక్రరేఖ' 'భోజనం' అన్న కథలకు బహుమతులు చూరగొన్న "బాబు"స్వస్థలం విజయవాడ. 1946లో జననం. ఇద్దరు అబ్బాయిలు. ఇటీవలదాకా హైదరాబాద్‌లో ఆదాయంపన్ను శాఖలో ఉద్యోగంచేస్తూ, ఈమధ్యనే స్వస్థలానికి బదిలీ ఐనారు. అన్నట్టు— ఈ సంచిక "ముఖచిత్రం" శ్రీ "బాబు" వేసిందే!

వీరందరికి మా ప్రత్యేక అభినందనలు! అదనపు బహుమతులు త్వరలోనే అందే జేస్తాము—బ్యాలట్‌లో పాల్గొని పోటీలను జయప్రదం చేసిన పాఠకులకు మా కృతజ్ఞతలు—

ఈ కథలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ముగ్గురు వనితలు బహుమతులను చూరగొన్నారు. మొదటి బహుమతి రూ. 250 లు కోరిశపాడు ప్రకాశంజిల్లా నుంచి అయినాల మహాలక్ష్మిగారు పంపిన వ్యాసం చూరగొన్నది. ద్వితీయబహుమతి రూ. 150లు విశాఖపట్టణానికి చెందిన దేవులపల్లి శ్యామలగారు. తృతీయ బహుమతి రూ. 100 లు నెల్లూరు విద్యార్థిని పి. స్వర్ణలతగారు చూరగొన్నారు.

వీరందరికీ మా అభినందనలు. ఈ వ్యాసాలను ఈ సంచికలోనే వేశాము.

* * *

ఇక ఎప్పటిలాగే సినిమా బ్యాలట్ నిర్వహిస్తున్నాము. పాఠకులకు బాగా పరిచయమైన ఈ బ్యాలట్ నిబంధనలను మరోసారి చెప్పక్కరలేదు అనుకుంటున్నాము. బ్యాలట్‌పత్రం నింపి, పంపినవారి పేరు వగైరాలతో పోస్టు చేయండి.

చిత్రాల దర్శకుల, సంగీత దర్శకుల జాబితా, సినిమా పేజీలలో (జి. వి. జి. గారి సేకరణ) వేస్తున్నాము.

ముగింపు తేదీలోగా అందిన బ్యాలట్ పత్రాలనే లెక్కింపు వీలవుతుంది అని మనవి.

* * *

"సంక్రాంతి" సందర్భంగా మా రచయితలకు, పాఠకులకు, ఏజెంట్‌లకు, ప్రకటన కర్తలకు అందరికీ కూడా మా శుభాకాంక్షలు.

"విహారి శాలివాహనల"లో ఒకరిగా మా పాఠకులకు పరిచయమే. 'విహారి'గారి పేరు జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి. జీవిత భీమా సంస్థలో వుద్యోగం. వయస్సు 40 సంవత్సరాలు. స్వస్థలం బందరు. జన్మ స్థలం తెనాలి. ప్రస్తుతం ఉద్యోగం కడపలో... చాలా కథలు, కవితలు, నవలలు వగైరా రాశారు. "నిరంతర పుస్తక పఠనం నా సాహిత్య వ్యాసంగానికి పునాది" అంటున్నారు.

శ్రీ పంతుల జోగారావుగారి 'మసి మరకలు' కథకి రూ. 250 లు, శ్రీ కొలను వెంకట దుర్గాప్రసాద్ ('బాబు')గారి "కథ; విశేషం" కథకు రూ. 250 లు కన్సొలేషన్ బహుమతులు అందుతాయి. శ్రీ జోగారావు ఈమధ్యనే ఎమ్. ఏ. (తెలుగు) పరీక్షకు కట్టి ప్రథమ తరగతిలో ఉత్తీర్ణులైనారు. 1972 నుంచి "తెలుగు భాషా ప్రవీణ" గా అధ్యాపకుని వృత్తిలోవున్న వీరు పార్వతీపురంలో 1949 లో జన్మించారు. విజయనగరంలో చదువుకున్నారు. 'సాలూరు'లో జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా పని చేస్తూ కథలు, కవితలు, నవలికలు రాస్తూవుంటారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. వారి పేర్లు శైలజ, కిరణ్మయి అని తెలియజేశారు.

శ్రీ కొలను వెంకట దుర్గాప్రసాద్

సీరియల్

రాగలహరి

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

జరిగినకథ — 6 : ఆదర్శ దాంపత్య జీవితం సాగిస్తున్న చరణ్, పల్లవిలకు సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు కలగక పోవటంతో, బంధువుల దృష్టంతా వాళ్ళ మీదే వుండేది. కొంత కాలానికి పల్లవికి 'గొడ్రాలు' అన్న పేరు స్థిరపడి పోయింది. ఓ శుభ ముహూర్తాన ఆమె కడుపు తోందన్న వార్త ఆ దంపతులను ఆనంద పరచినా, బిడ్డనెత్తుకునే వరకూ నమ్మకం లేదేమో! అన్న అనుమానం వాళ్ళని విచార సాగరంలో ముంచెత్తుతూ వుంటుంది. చరణ్ పల్లవిలకు పుట్టిన పాపకు 'శృతి' అని పేరు పెట్టుకొంటారు. చరణ్‌కి ప్రమోషన్ రావటంతో చాలా బిజీ అయి పోతాడు. డ్రామాలో బాగా యాక్టింగ్ చేసిందని శృతిని అందరూ మెచ్చు కుంటుంటే, ఆమె కన్నతండ్రి చరణ్ రాక పోవడం తీరని వ్యధకు గురి చేస్తుంది పల్లవిని. పల్లవి మళ్ళీ గర్భవతి అయిందని తెలిసిన చరణ్‌కి లోగడ డాక్టర్ చెప్పిన విషయం గుర్తుకు వస్తుంది. అతని మనస్సు పరి పరి విధాల ఆలోచిస్తూంటుంది. పాపను కన్న పల్లవి ప్రాణం పోవడంతో చరణ్ పిచ్చివాడవుతాడు. ఇక శృతి పరిస్థితి వర్ణనాతీతం. పల్లవి మరణానికి కృతే కారణంగా భావించిన చరణ్, ఆపాప ప్రసక్తి వస్తేనే మండిపడుతుంటాడు.

(గత సంచిక తరువాయి)

పాపకి మూడునెలలు వెళ్ళాయి చరణ్ పూర్తిగా కోలుకోక పోయినా కొద్దిగా నయమే. ఇప్పుడు వారానికోసారి డాక్టరు దగ్గిరికి వెళ్ళి తనే మాట్లాడి వస్తున్నాడు చరణ్. ఆయనతో మాట్లాడి వస్తే ఏదో రిలీఫ్‌గా వుండేది చరణ్‌కి.

చరణ్ పై ఆఫీసరు డాక్టరుతో మాట్లాడి, ఆ తరువాత వారంనించీ చరణ్‌ని ఆఫీసుకి రమ్మన్నాడు—

కొంత ఆఫీసుపని, ఆ ధోరణి వుంటే మనసుకి మార్పు వుండవచ్చునని!

చరణ్ ఒప్పుకున్నాడు.

డాక్టర్ కూడా సరేనన్నాడు.

ఆఫీసుకి వెళ్ళిరావడం మొదలు పెట్టాడు చరణ్

*   *   *

ఆ రోజు శృతి బడినుంచి ఇంటికి వచ్చే సరికి పాప నిద్రపోతోంది. శాంతమ్మ ఇంకా రాలేదు. చరణ్ కూడా ఆఫీసునించి రాలేదు. రామూ శృతికి బోర్న్‌విటా కలిపి ఇచ్చాడు. తాగింది.

శాంతమ్మ దొంగతనం సంగతి అర్థం గాకపోయినా, శాంతమ్మ రాజమ్మంత మంచిది కాదని గ్రహించేసింది శృతి. అందుకే పని వాడితో— "చూడు రామూ! పాపని నువ్వు చూస్తూ వుండవా— రోజూ? నేను వచ్చే దాకా నువ్వు చూస్తే— నే వొచ్చాక నేను చూసుకుంటాను. నాన్న నడిగి నీకు ఎక్కువ డబ్బులిప్పిస్తాగా?" అంది.

ఆ పసి మనసులో ఏముందో అర్థం చేసుకున్న రాము, సరేనన్నాడు.

పల్లవి ఉన్నప్పుడు పనివాడు రామూని సొంత కొడుకులాగా చూసుకునేది. శృతితో సమానంగా ట్రీట్ చేసేది ఆ కృతజ్ఞత వాడిలో వుంది. అందుకే శృతిని, పాపని, చరణ్‌ని కూడా ఎంతో జాగ్రత్తగా చూసు కుంటున్నాడు. మరీ ఈ మధ్య రాజమ్మ వెళ్ళినప్పటినించీ, ఎక్కువ శ్రద్ధగా చూసు కుంటున్నాడు వాళ్ళని.

ఫస్ట్ తారీకు సాయంత్రానికల్లా తండ్రి నడిగి, డబ్బు తెచ్చి శాంతమ్మకీ, రామూకీ ఇచ్చి, స్కూలు ఫీజుకు ఉంచుకుని పాకెట్ ఎక్స్‌పెన్స్ కిచ్చేది శృతి.

ఫస్ట్ తారీకుకి డబ్బు ఇవ్వకపోతే శాంతమ్మ ఊరుకునేది కాదు. అరిచి గోల చేసేది. రామూ అడగడు. ఇస్తే తీసుకుంటాడు!

రాజమ్మ చేసిన పనిలో పావు వంతు పని చెయ్యదు శాంతమ్మ, అయినా రాజమ్మ కిచ్చిన దానికన్నా ఎక్కువే తీసుకుంటోంది, డబ్బు!

రాజమ్మ వెళ్ళి రెండు నెలలు దాటింది. ఇంకా రాలేదు. రామూ సంరక్షణలో పాప వళ్ళుచేసి, బావుంది. శృతికీ, రామూకీ పాపని రెడీ చెయ్యడమంటే ఇష్టం.

ఇద్దరూ పోటీలు పడేవాళ్ళు. ఇద్దర్నీ చూసి బోసినవ్వులు కురిపించేది పాప.

చరణ్ ఈ మూడు నెలలలోనూ పాపను చూడనైనా చూడలేదు.

శాంతమ్మసలు పాపని వేలేసి ముట్టదు. పాపని చూడ్డమే మహాపాపమన్నట్లు మెటికలు విరిచేది.

పైగా 'తల్లిగండం పిల్ల' అనే బిరుదును కూడా ఇచ్చింది పాపకి.

ఇంట్లో జరిగేవాటికి మరికొన్ని చేర్చి కల్పించి, ఇరుగుపొరుగులకి చెప్పడం వుండనే వుంది ఆమెకి! కాలక్షేపానికి లోటులేదు.

కిటికీలోంచి ఎదురింటి కేసి చూస్తోంది శృతి. ఎప్పుడైనా తోచనప్పుడు అట్లా చూస్తూ వుంటుంది శృతి.

ఆ ఇంట్లో అంతకు ముందువరకు ఒక భార్యా, భర్తా, ఒకపిల్లాడూ వుండేవారు. వాళ్ళు ముగ్గురూ కలిసి కబుర్లాడుకోవడం, టీ తాగడం, భోజనం చెయ్యడం, మోటారు సైకిలు పై తిరగడం, వాళ్ళిద్దరూ వెళ్తుంటే ఆవిడ చెయ్యూపుతూ వాళ్ళని పంపించడం, సాయంత్రం గార్డెన్‌లో మూడు కుర్చీల్లో కూచుని రేడియో వినడం— అన్నీ చూస్తూ వుండేది.

అట్లా చూస్తూ వున్నప్పుడు—

"అమ్మ వున్నప్పుడు నేనూ—నాన్న—అమ్మ అట్లా వుండేవాళ్ళం గదా" అనే ఆలోచన తలపుకివచ్చి కళ్ళనీళ్ళు తిరిగేవి.

'ఇప్పుడు?'


అమ్మలేదు.

నాన్న మాట్లాడరు—ఆడరు.

చెల్లికి మాటలు రావు.

శాంతమ్మకి కోపం.

రాజమ్మ లేదు



ఆం! రామూ వున్నాడుగా? నేనూ, రామూ ఆడుకుంటాం? కొన్నాళ్ళకి పాప పెద్దవుతుంది. అప్పుడు నేనూ, రామూ, పాప కలిసి ఎన్నిఆటలు ఆడుకోవచ్చో? అనుకుంటూ వస్తున్న కన్నీటిని ఆపుకుంటూ, వచ్చిన కన్నీటిని గట్టిగా తుడుచుకునేది శ్రుతి.

హెడ్ మిస్ట్రెస్ చెప్పిన 'లేనిదానికి విచారించకు. ఉన్నదానికి సంతోషించు' అనే మాటలు జ్ఞప్తికి తెచ్చుకునేది!

* * *

మొన్ననే ఎదురిల్లు ఖాళీచేసి ఆ పిల్లాడు, తల్లీ, తండ్రీ ఎక్కడికో వెళ్ళిపోయారు. ఆ తరువాత పదిహేనురోజులు ఆ ఇల్లు ఖాళీగానే వుంది.

శ్రుతికి ఆ ఇంటిని చూస్తే ఏమిటోగా వుందిప్పుడు. ఆ విధంగా చూస్తూ కూచున్న శ్రుతి కళ్ళకి, ఎదురింటిముందు వున్నట్లుండి, సామానుతో ఒక పెద్ద లారీ ఆగడం కనిపించింది. ఆ వెనుకనే ఒక టాక్సీ ఆగింది. అందులోనించి మొదట దాదాపు శ్రుతి వయసు వున్న పసిపిల్లను ఎత్తుకుని, ఒక అమ్మాయి దిగింది. "ఆ అమ్మాయి పెద్ద అమ్మాయే, అమ్మంత వుంది..." అనుకుంది శ్రుతి.

రాగలహరి

ఆ వెనుకనే కిలకిల్లాడుతూ నలుగురు పిల్లలు దిగారు. వాళ్ళల్లోకి పెద్దది ఆడపిల్ల. శ్రుతికన్నా పెద్దదిగానే వుంది. మిగిలిన ముగ్గురూ మొగపిల్లలు. వాళ్ల వెనకే ఒక లావాటి ఆవిడ దిగింది. ఆవిడ వెనుకనే ఒక బక్కపలచని ఆయన దిగాడు.

ఆవిడ దిగుతూనే పెద్ద గొంతుతో అరుస్తోంది— "ఏయ్ పిల్లలూ! ఆగండ్రా! కాకుల్లా ఒకటే గోల! అప్పుడే లోపలికి వెళ్ళకండి, పాలు పొంగించాలి. ఒసేవ్ గీతా! పోవే, ఆ ఏర్పాట్లు చూడు. కుంచుంటావేం?" అని అరిచి పోబోతున్న ఆ అమ్మాయి నాపి— "ఇదిగో... అరెరే... పిల్ల! దాన్నెక్కడికి? ఇటివ్వు. అయ్యయ్యో... ఒళ్ళంతా వేడి..." ఇంకా ఏదేదో అరుస్తూ, ఆ అమ్మాయి చేతిలో వున్న పసిపిల్లని లాక్కుంది.

ఆ పసిపిల్ల కేరుమని ఏడుపు ప్రారంభించింది. పిల్లలు వెనక్కి పరుగెత్తుకొచ్చి... "అమ్మా! ఆకలే... ఏదన్నా పెట్టు..." అనడం మొదలు పెట్టారు.

అసలే చికాకుతో వున్న ఆవిడ "ఛీండిర్రా! దివ్వడూ తిండిరంధే! దరిద్రానికి ఆకలెక్కువ అనీ..." అని కసిరింది వాళ్ళని.

"ముప్పు పోవే! ఇంకా నుంచున్నావా?" గదిమింది!

ఆ అమ్మాయి తల వంచుకుని లోపలికి నడిచింది.

"ఆ అమ్మాయి జడ ఎంత బావుందో; పొడుగ్గా!" అనుకుంది శ్రుతి.

ఇంతలో పాప ఏడుపు వినిపించింది. గదిలోకి పరుగెత్తింది శ్రుతి.

* *

ఆ రోజునించీ శ్రుతికి ఎదురింటికేసి చూడడం ఒక వేడుకలాగా వుంది.

ముందుగదిలో ఉయ్యాల వేలాడగట్టారు. ఎదురింట్లో. ఆ అమ్మంత అమ్మాయి, వాళ్ళ పాపకి నీళ్ళుపోసి తెచ్చి అక్కడే అదేదో పొగ వేస్తుంది— ప్రొద్దుటి పూట!

"అది వింత మంచి వాసన. తమింటిదాకా వస్తుంది ఆ వాసన" అనుకుంటుంది శ్రుతి.


ఆ తరువాత పాపకి పౌడరద్ది కాటుకా— బొట్టూ పెట్టి, మంచి రంగురంగుల గౌను తొడిగి, ఉయ్యాల్లో పడుకోబెట్టి, ఊపుతుంది ఆ అమ్మాయి.

పాపింకా నిద్రపోయి వుండదుకానీ, తనకు స్కూలు టైము అయిపోతుంది. అంతకీ తను స్నానంచేసిన దగ్గర్నుంచీ, డ్రెస్సింగూ, చివరికి బూట్లు వేసుకోవడంకూడా అటుచూస్తూనే చేసుకుంటుంది. ఇంక టైం లేకపోవడంతో టిఫిన్‌చేసి వెళ్ళిపోతుంది స్కూలుకి శ్రుతి కానీ, మనసంతా ఆ పాపమీదా, ఆ అమ్మాయి మీదా వుంటుంది. ఒక్కొక్కసారి ఆ పాప స్థానంలో శ్రుతిని ఊహించుకుంటుంది శ్రుతి.

మళ్ళీ సాయంత్రం స్కూలునించి తిరిగి రాంగానే కిటికీ దగ్గరికి పరుగెత్తుతుంది శ్రుతి. పాపని గూడా ఆ గదిలోనే పడుకోబెట్టుకుని ఆడిస్తూ, ఎదురింటికేసి చూస్తూ, బోర్న్‌విటా తాగుతుంది.

అప్పటికే ఎదురింట్లో ఆ అమ్మాయి వాళ్ల పాపకి ఇంకో రంగు రంగుల గౌను వేసి రెడీచేసి, చల్లగాలికి బయట తిప్పుతూ వుంటుంది.

కాసేపటికి ఆ పాప నిద్రపోతుంది.



పాపని ఉయ్యాల్లో పడుకోబెట్టి, లోపలికి వెళ్ళిపోతుంది ఆ అమ్మాయి.

ఇంట్లో ఏమంటుందేమో, తనకి కనబడదు, చాలా సేపటిదాకా.

పన్లన్నీచేస్తూ ఆ అమ్మాయే కనబడు తుంది గానీ, ఆ పెద్దావిడ కనబడేది కాదు. అరుపులు మాత్రం వినబడేవి.

వాళ్ళ ఇల్లు లెవల్ తక్కువగా వుండడం వలన, కిటికీలోంచి అన్నీ స్పష్టంగా కనబడేవి శృతికి. మళ్ళీ రాత్రి చీకటి పడేవేళకి, ఆ అమ్మాయి కనబడేది. పిల్లలందర్నీ పిలిచి, కధలూ, కబుర్లు చెబుతూ ఒకే కంచంలో అన్నం కలిపి పెడుతుంది—ఆ అమ్మాయే

ఆ దృశ్యం చూడడానికి ఎంతో బావుం టుంది శృతికి. తమకి కూడా అట్లాంటి అమ్మాయి ఇంట్లో వుంటే ఎంత బావుం టుంది— అనుకుంటుంది. లేదా తను కూడా ఆ పిల్లల్లో ఒక్కత్తై వుంటే ఎంత బావుండేదో, అనుకుంటుంది రోజూ!

ఆ తరువాత పిల్లలందరికీ, వరండాలో పక్కలువేసి పడుకోబెట్టి కధలు చెబుతూ నిద్రపుచ్చుతుంది.

పెద్ద పిల్లలు చదువుకుంటారు చిన్న వాళ్ళు పడుకుంటారు. వాళ్ళంతా నిద్రపోయే సరికి, పసిపాప లేచి ఏడిచేది.

ఆ పాపకి ఆడిస్తూ పాలుపట్టి, ఉయ్యాలో మళ్ళీ పడుకోబెట్టి జోల పాటలు పాడుతూ నిద్రపుచ్చేది. ఆ పాటతో— పాప ఎంత ఏడుస్తున్నా ఏడుపు ఆపి వినేది. ఆ పాట ఎంతో తియ్యగా, హాయిగా వుంటుంది.

రా గ ల హ రి

ప కస్తూరి రంగరంగా
నాయన్న కావేటి రంగరంగా
శ్రీరంగ రంగ రంగా
నినుబాసి ఎట్లు నే మనుమందురా!
చ1. కంసుణ్ణి సంహరింపా
సద్గురుడు అవతార మెత్తెనపుడూ
దేవకీ గర్భమ్మున
కృష్ణావతారుడై జన్మించెనూ—
2. ఏడు రాత్రుళ్ళు – పగ్గలూ
రాత్రుళ్లు ఏక రాత్రిగ జేసెనూ—
ఆదివారము పూటనూ
అష్టమీ దినమందు జన్మించెనూ.
3. తలతోటి జననమైతే
తనకు బహు మోసమ్ము వచ్చుననుచూ—
ఎదురు కాళ్లను బుట్టెనూ
ఏడుగురు దాదులను చంపెనపుడూ.
4. నెత్తురుతో నిండి బాల
ఆ బాల కేరు కేరున ఏడ్చుచూ
నన్నేల ఎత్తుకొనవే ?
5. నీ పుణ్య మాయె తండ్రీ
నీవొక్క నిమిషమ్ము తాళురన్న—
నీ మామ కంసకుండూ
వస్తాడు నా తండ్రి పవళించరా—
6. గంగనూ ప్రార్థించెనూ
జలనిధుల గంగ తామప్పొంగెనూ—
గంగ నదిలో నప్పుడూ
దేవకీ జలకమ్ము లాడగానే—
7. 'ఇకనైన ఎత్తుకొనవే
ఓ తల్లి దేవకీ వందనమ్ము'

'నీ పుణ్యమాయె తండి
ఇంకొక్క నిమిషమ్ము 'గు'మ

8 ఆడి వస్త్రములు విడిచెనూ
దేవకి పాడి వస్త్రములు కటెనూ
పాత లా పై వేసుకొ
దేవకి బాలుణ్ణి ఎత్తుకొనెనూ.

9 వసుదేవ తనయుడమ్మా
ఈ బిడ్డ వైకుంఠ వాసుడమ్మా
నవనీత చోరుడమ్మా
ఈ బిడ దేవకీ పుత్రుడమ్మా—
ఈ బిడ దేవకీ పుత్రుడమ్మా—

సన్నని గొంతుకతో ఆ అమ్మాయి పాడుతుంటే, ఆ మధుర రాగాలాపన, అలలు—అలలుగా తేలివచ్చి శ్రుతి చెవులకు విందు చేసేది. మైమరచి పోయేది.

పాపని తన పక్కన పడుకో బెట్టమని రాముతో చెప్పి, ఆ పాట వినేది శ్రుతి.

ఆ పాట కృతి చెవిలో కూడా అమృతం పోసేదేమో! ఆ పాప గూడా పాట వింటూ నిద్రపోయేది సవ్వడి లేకుండా.

రామూగూడా శ్రుతిచెప్పడంతో ప్రత్యేకంగా ఆ పాట వినడం మొదలుపెట్టాడు.

వాళ్ళ పాపకి ఆ అమ్మాయి చేసే సంరక్షణా పోషణా చూసిన శ్రుతి, తనుగూడా వీలయినంతగా అట్లాగే శ్రుతికి చెయ్యాలని చూసేది. అనుకరణ పిల్లల గుణం!

"రామూ—ఆ పొగ ఏమిటంటావు? మన పాపకి గూడా వేస్తే బావుంటుంది గదూ?" అంది శ్రుతి రామూతో.

"అది సాంబ్రాణీ చిన్నమ్మా! మీ చిన్నప్పుడు అమ్మ వేసేవారు. నేను రోజూచూసేవాణ్ణి!"

మధురమైన అమ్మ శబ్దంలో కాసేపు కరిగిపోయింది శ్రుతి.

తరువాత తేరుకుని— "నాన్ననడిగి డబ్బు లిస్తాను. అదికొని తీసుకువస్తావా? రేపట్నించి అది మన పాపకి గూడా వేద్దాం" అంది.

"సరే చిన్నమ్మా" అన్నాడు వాడు.

ఆ తరువాత రోజునించీ ఇద్దరూ కంటాలుపడి కృతికి సాంబ్రాణిపొగ వేసేవారు.

సాయంత్రం రాగానే తను రెడీ అయ్యి, పాపని గూడా రెడీ చెయ్యడం మొదలు పెట్టింది శ్రుతి. పొడరద్ది వేరే గౌను వేసేది ప్రతి కృతికి.

అప్పుడనుకుంది శ్రుతి— 'పాప గౌన్లన్నీ పాతవే. కొత్తది ఒక్కటిగూడా లేదు. నాన్న నడిగి కొనాలి' అని.

దోషి-నిర్దోషి

డాక్టర్ దాశరథి

ఒకడు చేసిన నేరానికి
ఒకడు వెళ్ళాడు కారాగారానికి;
ఒకడు చెప్పాడు దొంగ సాక్ష్యం
ఒకణ్ణి హింసించడమే అతని లక్ష్యం!
న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు
అతనికి కలిగించలేదు నిట్టూర్పు
దోషి వీధిలో తిరుగుతున్నాడు
నిర్దోషి ఖైదులో మురుగుతున్నాడు!

"వాళ్ల పాప గౌన్లన్నీ బావుంటాయి. అట్లాంటివి కొంటే ఎంత బావుంటుందో. కొనాలంటే తనకి తెలీదే! రామూకి తెలీదు. నాన్న కొనరు. పోనీ ఆ అమ్మాయికే డబ్బు లిచ్చి కృతికి కొనమంటే, ఒప్పుకుంటుందా?

పోనీ అడిగిచూస్తే ... చాలా మంచి అమ్మాయిలా వుంది. అడిగితే తప్పకుండా ఒప్పుకుంటుంది. ముందు వాళ్ళింటికి వెళ్ళి కొంచెం ఫ్రెండ్‌షిప్ చేసుకుంటే ..." ఆలోచించింది శ్రుతి

వాళ్ళింటికి వెళ్ళాలని ఇష్టం, ఆత్రుత. మళ్ళీ జంకు, బెరుకు—

రోజులు గడిచిపోతున్నాయి, ఇట్లాగే!

సాయంత్రంపూట పాప నెత్తుకుని తమ తోటలో తిప్పేవారు రామూ, శ్రుతీ కలిసి.

పాప గూడా హాయిగా ఆడుకునేది, అన్నీ చూస్తూ నవ్వేది.

ఇప్పుడు శ్రుతికి గూడా కొత్త ఉషారు వచ్చింది రోజూ స్కూల్లో హెడ్‌మిస్ట్రెస్‌కి చెప్పే కబుర్లల్లో ఎదురింటి కబుర్లు కూడా చేరాయి శ్రుతికి. వాళ్లని చూసి తనేం నేర్చుకుందో చెప్తుంటే, ఆశ్చర్యంగా వినేది ఆవిడ.

ఆవిడ చెప్పిన సూక్తుల్లో అదీ ఒకటి.

"ఎదుటి వారిలో వున్న మంచిని నేర్చుకో, చెడుని మర్చిపో" అన్నది.

ఇంత చిన్నపిల్ల నేర్చుకున్న విషయాలన్నీ ఆచరణలో పెడుతుంటే ఆశ్చర్యంగా వుండేది ఆవిడకి.

పెద్ద పెద్ద వాళ్ళు సహితం చెయ్యలేనిది ఇంత చిన్నపిల్ల చేస్తుంటే ఆశ్చర్యమేమరి!

* * *

శాంతమ్మ దుండగాలు మరీ మితిమీరి పోవడంతో, రామూ ఒకనిశ్చయానికి వచ్చాడు. శ్రుతితో చెప్పాడు—

"చిన్నమ్మా, వంటపని గూడా నేనే చేస్తాను. శాంతమ్మని మానిపిద్దాం" అని.

రామూ సంగతి తెలిసిన శ్రుతి 'ఎందుకు' అని అడగకుండానే సరేననేసింది.

ఆ మర్నాటినించే శాంతమ్మ మానేసిందిపని.

మొదట వంటపని కష్టమనిపించినా, ఆ తరువాత అలవాటైపోయింది రామూకి. తను స్వయంగా చేస్తున్నప్పుడు శాంతమ్మ ఎంత దుబారా చేసేదో తెలిసివచ్చింది రామూకి కూడా!

రోజులు తొందరగా గడిచిపోతున్నట్లున్నాయి శ్రుతికి. మనసుకి కాస్త ప్రశాంతత



రాగలహరి

చిక్కుతోందేమోనని, శ్రద్ధగా చదువుకో సాగింది కూడా! ఎదురింటి అమ్మాయితో మాట్లాడాలి. వాళ్ళింటికెళ్ళాలి అనుకుంటూ వుండగానే, మరో మూడు నెలలు గడిచాయి.

16

భరత్‌లో మార్పు బాగా కనిపిస్తోంది. ఆఫీసు పనిని కూడా బాగా చేస్తున్నాడు. ఇంట్లో గొడవేం చెయ్యడం లేదిప్పుడు. శ్రుతితో కబుర్లు చెబుతున్నాడు. శ్రుతికి పాఠాలు చెబుతున్నాడు. రాముతో బాగా మాట్లాడుతున్నాడు. రాముకి చిన్న చిన్న పనులు చెప్తున్నాడు. ఇంట్లో కావల్సినవి కూడా చూసుకోవడం ప్రారంభించాడు.

కానీ—

పాపని మాత్రం కన్నెత్తి చూడ్డంలేదు. పాప వైపుకే వెళ్ళడం లేదు.

పాప బాగా వళ్ళుచేసి, తెల్లబడి, రబ్బరు బొమ్మలాగా వుంది. జుట్టు బాగా వత్తుగా వచ్చి గిరజాలు తిరిగాయి. చాలా ముద్దుగా వుంది. కానీ భరత్‌కి పాప మాటే గిట్టదు!

శ్రుతికి పరీక్షలయి సెలవులిచ్చారు. రెండవ తరగతి పూర్తి చేసి, మూడులోకి వచ్చింది. శ్రుతికి అన్నీ ఫస్టు రాంకులే!

సెలవులు కావడంతో పాపని క్షణం వదలకుండా ఎత్తుకుని తిరుగుతోంది. బాగా ఎత్తుకోవడం వచ్చింది. పాప ఏడుస్తుంటే 'కస్తూరి రంగరంగా' పాట పాడేది శ్రుతి. రోజూ వినడం వలన పాటంతా కరెక్టుగా రాకపోయినా, పదాలు తప్పినా, రాగాన్ని పట్టడం సులువు గనుక, రాగాన్ని పట్టేసి పాడడం నేర్చుకుంది.

ఆ పాట వింటూ, నవ్వుతూ నిద్ర పోయేది పాప.

"ఆ— ఆఁ! ఊ ఊ..." అంటూ తనకు కావల్సినవన్నీ సాధించుకుంటోంది పాప.

'ఇంత అందమైన పాపని— నాన్న చూడరేం? ఎత్తుకోరేం?' అనుకునేది శ్రుతి.

అదే మాట హెడ్ మిస్ట్రెస్‌తో అంటే— "ఇప్పటికే మీ నాన్నగారు చాలా మారారు. త్వరలో పాపని ఎత్తుకునేటంతగా మారతారు చూడు! కానీ, ఓపిక అవసరం." అంటుంది ఆవిడ.

(ఇంకా వుంది)



శాస్తి

జాగర్లమూడి సాంబశివరావు

కోపం వచ్చింది భ్రమరాంబగారికి.

అలాంటిలాంటి కోపం కాదు. కళ్ళు మెరుపులై, పళ్ళు ఉరుములై, తిట్లు పిడుగులై, ఇటలాంటి ఇంటిని కొంపగా మార్చేంత కోపం.

సమయానికి 'తన కోపమే తన శత్రువు' పద్యం జ్ఞాపకానికి రావడంతో ప్రళయం తప్పింది.

చీటికీ మాటికీ కోప్పడేంత చీప్ కాదు భ్రమరాంబ. ఆ మాటకొస్తే అసలు కోపమే రాకూడదు భ్రమరాంబగారికి.

కాని వస్తుంది. వచ్చినవెంటనే లాంఛనాలు పూర్తిచేసుకుని వెళ్ళే సందర్భం అయితే భ్రమరాంబగారికి బాధ లేకపోను.

కోపం తక్కే సందర్భమా అది!

ఆదర్శగృహిణులు అతిథులుగా విచ్చేస్తున్న అరుదైన సందర్భం. భ్రమరాంబగారు లేడీస్ క్లబ్ ప్రెసిడెంటుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని, క్లబ్బు మెంబర్లకు కృతజ్ఞతా సూచకంగా, బ్రహ్మాండమైన డిన్నర్ ఏర్పాటుచేసిన సందర్భం.

క్లబ్బులో ఆమెకంటే ఖరీదైన వాళ్ళెందరున్నా ఆమెదో ప్రత్యేకత! కలుపుగోరు మనిషి, కల్లలేని మనిషి.

ఈ కీర్తి కిరీటాలే ఆమెకు పదవిని తెచ్చిపెట్టేయి. ఇలాంటి మహిళారత్నకు కోపం తెప్పించిన మందభాగ్యులెవరో?

ఎవరో అయితే ఇంత కోపం రాకపోను.

ముద్దుగా 'మొద్దూ' అని పిలుచుకునే 'రత్తాలు' మూలంగా వచ్చింది కోపం.

ఉన్నపళాన దాన్ని ఈడ్చి తన్నాలన్నంత కోపం.

అటు డాక్టర్లూ, ఇటు శ్రీవారూ 'బి.పి.' పాఠంచెప్పి బోరు కొట్టించే ఫలానా పద్యం గుర్తు రాకపోతే, అంతపనీ...

చేస్తే ఏమైవుండేది?

అదేదో సినిమాలో చెప్పినట్లు తన ప్రిస్టేజి మునిసిపాలిటీ మురుగులో కలిసివుండేది.

భ్రమరాంబగారి పుట్టినిల్లూ, మెట్టినిల్లూ హై క్లాస్ కుటుంబాలే కాబట్టేన్నీ, ఆడదాని కోసం అందానికి ఏటన్నారు కాబట్టేన్నీ, ప్రిస్టేజి కాపాడుకోగలిగేరు.

ఇంతకీ రత్తాలు చేసింది తప్పేనా?

భ్రమరాంబగారి భాషలో— తప్పున్నర.

పేనుకు పెత్తనమిచ్చినట్లు, ఇరుగు పొరుగు అమ్మలక్కల్ని డిన్నరుకు ఆహ్వానించే పెద్దరికాన్ని రత్తాలుకిచ్చిందే అనుకుందాం.

ఇంతకాలం అమ్మగారి కనుసన్నల్లో పనిపాట్లు, గొప్పవారి ఆచారాలు నేర్చుకున్న మొద్దుకు ఆ మాత్రం ఇంగితం ఉండద్దూ!

(ఉంటే 'మొద్దు' ఎందుకవుతుంది.?)

భ్రమరాంబగారిది పెద్ద మనసు కాబట్టి, దాని ఆటలు సాగుతున్నాయి.

పనివాళ్ళని ముద్దు చెయ్యడంలో ఆమెకామె సాటి. అందుకే ఆమె నీడకు చేరినవాళ్ళు ఓ పట్టాన విడిచిపోరు.

అదే ఆమె ఔదార్యం!

కాని ఏంలాభం?

వెలుగు వెంట చీకటిలా, మంచి వెనక చెడులా, భ్రమరాంబగారి ప్రక్కనే అనసూయ కాపురముంటోంది.

పాఠకులు క్షమించాలి.

భ్రమరాంబగారి యెడల అనుకోకుండా అపచారం జరిగిపోయింది.

'అనసూయ కాదది అసూయ' — అని భ్రమరాంబగారు అలనాడే సెలవిచ్చేరు.


ఆ సెలవును త్రోసిరాజనటం అపరాధం కాదామరి!

ఇదిగో సరిగ్గా ఇలాంటి తప్పే చేసింది రత్తాలు. తగుదునమ్మా అని, డిన్నరుకు అనసూయను ఆహ్వానిస్తుందా! ఇరుగు పొరుగును పిలిచిరమ్మంటే ఇంటి శత్రువుని పిలుస్తుందా! హవ్వవ్వవ్వవ్వ!

ఈ మొద్దు బుద్ధిలేక పిలిచిందే అనుకో!

ఆ సిగ్గులేన్ది టింగురంగా అంటూ ముస్తాబు కావడమే!

అన్నట్టు అనసూయకు సిగ్గేదీ?



శాస్త్రి

ఉంటే దొంగసచ్చినోణ్ని పన్లో పెట్టుకుంటుందా!

ఏవడా సచ్చినోడు—ఏమా కథ ?

ఇటీవలి వరకూ వాడు భ్రమరాంబగారి పెంపుడు కొడుకే !

అంటే ! భ్రమరాంబగారు గొడ్రాలా ?

అపార్థం అంటే ఇదే! ఆమె నైజం తెలీని వాళ్లంతా ఇంతే! ఆమెకేం— ముత్యాల్లాంటి ముగ్గురు బిడ్డల తల్లి. తమ గారాబంలో చెడిపోతారన్న భయంతో, సిటీలో కాన్వెంటు చదువుకు పంపించేరు వాళ్లాయన.

ఐతే... మరి !?

ఇదిగో యీ అనుమానమే ఆమె గొప్పతనానికి ఆనవాలు.

ఏలాగైనా మాతృ హృదయం కదా ! సదరు హృదయంలో స్టాకు చేయబడిన వాత్సల్యాన్ని పనివాళ్లకు పంచిపెడుతోంది మాతృమూర్తి.

'ఇది మా పనిపిల్ల, వీడు మా పనివాడు' అని చెప్పుకోదెప్పుడూ భ్రమరాంబ. అదే ఆమె గొప్పతనం.

కానీ ఏం లాభం?

భ్రమరాంబగారి గొప్పతనాన్ని అర్థం చేసుకోడానికి రత్తాలు కున్నట్టు తల్లియినాలేదు వాడికి. ఏ కుంతీకుమారి కనిపారేసిందో ! ఏ కణ్వుడు అనాథాశ్రమానికి చేర్చాడో!

మొత్తానికి బతికి బట్ట కట్టేడు. చదువు ఒంటబట్టక వంట నేర్చుకున్నాడు. పధ్నాలుగేళ్ల వయసులో అదృష్టవశాత్తు భ్రమరాంబగారి ఆశ్రయం దొరికింది.

ఐనా... ఏం లాభం?

తల్లిపాలు తాగేడా— గోరు ముద్దలు తిన్నాడా— మాతృ ప్రేమ రుచి తెలియడానికి. అందుకే చెడిపోయేడు. అనసూయ వలలో పడిపోయేడు. పిచ్చికుక్క కాటుతిని, కుక్కగా అరిచే బిడ్డనుగాంచి తల్లి జాలి పడుతుందే గాని, లాలిపాడదు కదా !

భ్రమరాంబగారి పరిస్థితీ అంతే అయింది.

ఔనూ— అనసూయ మాత్రం ఏం చేసిందనీ ?

'భ్రమరాంబగారి అదృష్టం కొద్దీ దొరికేవు నాయనా' అని పొగిడిందంతే !

'మాకో మంచి నీలాంటివంటవాణ్ని చూసిపెట్టు బాబూ' అని అడిగిందంతే !

'భ్రమరాంబగారిచ్చేంత పెద్ద జీతం ఇవ్వలేనుగాని, తిండీ బట్టాయిచ్చి నెలకో వంద ఇచ్చుకుంటా నాయనా' అని ప్రాధేయపడిందంతే !

అప్పుడు గుర్తొచ్చింది వాడికి తన జీతం మాట !

భ్రమరాంబగారిస్తానన్నది—నెల కరవై;

అప్పటికి జరిగిపోయిన — నెలిరవై.

ఆ రోజే అమ్మగార్నడిగేడు 'జీతం ఇప్పించండమ్మా' అని.

శాస్త్రి


ఇదిగో ఇక్కడ కూడ భ్రమరాంబగారి గొప్పతనాన్ని ఒప్పుకుతీరాలి మనం.

పనివాళ్ళకి నెలలపర్యంతం జీతం మాట గుర్తు రానంత గొప్పగా, ప్రేమగా ఆదరించే వాళ్ళెందరున్నారు సమాజంలో !

భూతద్దంపెట్టి వెతికినా భ్రమరాంబ గారొక్కరే కన్పిస్తారు. ఇది అనసూయ సైతం అంగీకరించిన సత్యం.

జీతం అడిగేడన్న మాటేగాని, సూటిగా అమ్మగారి ముఖంలోకి చూడలేకపోయేడు.

చూస్తే—ఏమై వుండేది ?



నువ్వేసే ముగ్గు బావుంటుందో నే వేసే ముగ్గు బావుంటుందో పోటీ పెట్టుకుందామా??

ఏమో! ఎలా చెప్పగలం.

ఆ మాతృమూర్తి కళ్ళలో కదలాడే భావాలను చదవడం వాడి తరమా !

ఆమెకు తెలుసు వాడి మనసును అసూయ కాటేసిందనీ; ఆ విషం వాడి తలకెక్కిందనీ.

అనసూయకొట్టిన దెబ్బ సామాన్యమైంది కాదు.

నమ్మకస్తులైన పని మనుషులు దొరుకుతున్న కాలమా యిది ! పైగా వంటవాడు ! వింత మంచివాడు ! జీతం తీసుకుని వాడు వెళ్ళిపోతే ? వాడు లేని వంటయింటిని వూహించుకున్న భ్రమరాంబగారికానాడే 'బి.పి' స్టార్టయింది.

ఎలాగో ఆవేశాన్ని దిగమింగి వాడికో నీతి కథ చెప్పింది.

ఆ కథ పేరు 'దారి తప్పిన కుమారుడు'. దుర్వ్యసనాలకు లోనైన కుమారుడు, తండ్రి బెదిరించి, తన వాటా ఆస్తిని తెగనమ్మి, సాగినంత కాలం జల్సాచేసి, చివరకు పందుల కాపరిగా మారిన వైనం చెప్పి ముక్కు చీదేసింది.

తన డబ్బుతో వాడెన్ని సినిమాలు చూసేడో, ఎన్ని కోళ్ళు తిన్నాడో, ఎన్నిగుడ్లు మెక్కేడో, ఎంతలా బలిసేడో, తనే ఆశ్రయమివ్వకపోతే కాకా హోటళ్ళలో కప్పులు కడుగుతూ, రోగిష్టిగా ఏ దిక్కుమాలిన చావు చచ్చేవాడో— కళ్ళకు కట్టినట్టు వర్ణించి చెప్పి కర్చీఫ్ కళ్ళకద్దుకుంది.

విధివైపరీత్యం కాకపోతే అసూర్యం పశ్య లాంటి భ్రమరాంబగారి కళ్ళు చెమ్మగిల్లటం ఏమిటి! ఆమెకేం తక్కువని?

వ్యాపారంలో భర్త అయస్కాంతం. నష్టమనే పదం ఆయన డిక్షనరీలో లేదు. ఆర్థిక శాఖలో అజేయుడైనా, హోమ్ శాఖలో భార్యా విధేయుడు. ముత్యాల్లాంటి బిడ్డలు. చుట్టూ ఎత్తయిన ప్రహరీతో కోటలాంటి సొంత భవనం. సొంత వూళ్ళో బంగారం పండే పొలాలు. బ్యాంకులో గుర్తు లేనంత బ్యాలెన్సు. పట్టు చీరలు, పసిడి నగలు సరేసరి.

ఇంత సంపదవున్నా, మిడిసిపడే రకంకాదు భ్రమరాంబ. తనకోసం కొన్న కొత్త కారును నిమిషాలమీద అమ్మించిన నిరాడంబరి భ్రమరాంబ. క్లబ్బుకెళ్ళినా రిక్షాలోనే.

బిజినెస్‌మీద వూళ్ళు వూళ్ళు తిరుగుతూ వుంటాడు భర్త. నెలకు నాలుగు రోజులు ఇంట్లో వుంటే గొప్ప. వారానికోసారి నగలన్నీ బయటికి తీసి, రత్నాలుకు అలంకరించి

(43 వ పేజీ చూడండి)

మకర సంక్రాంతి కథలు



సంక్రాంతి' ధనూరాశి విడిచి మకరరాశిలోనికి భాస్కరుని ఆగమనం 'మకర సంక్రాంతి'. సంక్రాంతి మూడు రోజుల ముచ్చటైన పండుగ. తొలి రోజు భోగిపండుగ. రెండవ రోజున మకరసంక్రమణ దినం, మూడవ రోజున కనుము పండుగగా అనాదినుండి జరుపబడుచున్నది.

'బలి' తొంబది తొమ్మిది యాగాలను చేసి నూరవ యజ్ఞము చేయ సంసిద్ధుడైన తరుణంలో నూరు యజ్ఞాలు చేసినవారికి ఇంద్ర పదవి లభ్యమవుతుందని, తన ఉనికికి ముప్పు వాటిల్లగలదని భయపడిన ఇంద్రుని ప్రార్థనము నాలకించిన విష్ణువు వామనావతారధారియై మూడడుగుల దానము గోరి బలిని పాతాళమున కణచివేసిన గాథ సర్వ విదితమే. ఆ విధముగ పాతాళమున కేగిన 'బలి' యేడాదికోమారు భూలోకమున కరుదెంచి మూడు దినాలపాటు గడిపి తిరిగి పాతాళమునకు పోవునట్లు విష్ణువువద్ద అనుమతినొంది ప్రతి యేటా మూడు రోజులు భూలోకమునకు బలి విచ్చేయునట. ఆ మూడు రోజులే మనము జరుపుకొనే మూడు దినాల మకర సంక్రాంతి పర్వమని విజ్ఞుల పురాణ పరమైన భావన.

గోదాదేవి కథ

'భోగి' పండుగ అంటే సమస్త భోగాలను సమకూర్చునదని అర్థం. ఈ భోగి పండుగకు సంబంధించిన 'గోదాదేవి' కథ ''ఆముక్తమాల్యద''లో వున్నది :

గోదాదేవి అయోనిజ. విష్ణుచిత్తుడనే విల్లిపుత్తూరులోని ఒకానొక వైష్ణవ పూజారికి తులసిచెట్టుకు పాదు చేయుచున్న తరుణంలో భగవద్దత్తంగా ఒక శిశువు లభించింది. ఆ బాలికకు విష్ణుచిత్తుడు 'గోదై' ('పూలదండ' అని అర్థం) అని నామకరణం చేసి పెంచాడు. ఆమెయే గోదాదేవి. ఆమెకు జ్ఞాన భక్తి వైరాగ్యాలు స్వయంగానే ప్రాప్తించాయి. యౌవనం అంకురించినతోడనే శ్రీరంగనాథునే పతిగా నెంచి ఆరాధించసాగింది. తాను పూర్వజన్మలో విష్ణుపత్నిననీ పూర్వజన్మ స్మృతి పొందినదై తదేకనిష్ఠతో విష్ణ్వారాధనదీక్షగ ధనుర్మాస వ్రతంగా నామమిడి వ్రతాచరణ చేయ నారంభించింది. తన కుమార్తె కేదో ఉన్మాదం కలిగిందని విష్ణుచిత్తుడు రోదించగా శ్రీరంగనాథుడతని స్వప్నమున సాక్షాత్కరించి అనేక భాగవత తత్త్వకథలను తెలిపి, గోదాదేవిని శ్రీరంగమున తన సన్నిధికి తోడి తెమ్మని యంతయు మేలగునని తెల్పి అంతర్ధానమయ్యెను. గోదాదేవిని వెంటనిడుకొని విష్ణుచిత్తుడు శ్రీరంగమునకేగి అఘమర్షణ స్నానం చేయించి రంగనాథుని స్తుతించగా, రంగనాథుడు సాక్షాత్కరించి గోదాదేవిని అర్ధాంగిగా స్వీకరించినాడు. ఈ సంఘటన సరిగ్గా మకర సంక్రమణంకు ముందటి రోజున జరిగింది. ఈ విధంగా గోదాదేవిచే రంగనాథుడు సకల భోగాలననుభవింపచేసిన రోజే 'భోగి' పండుగగా రూపొందింది.

'భోగి'నాడు మంటలు ఎందుకు ? సంక్రమణ సమయంలో చలి విపరీతంగా ఉంటుంది. శీతాకాలపు స్తబ్దతను పారద్రోలుటకే 'మంటలు' వేసుకొని సంతసించడం 'భోగి' పండుగనాడు ఆచారమైనదే గాని 'భోగి' పదానికి, మంటలకు ఎక్కడా పొత్తు కుదరదు.

'కనుము' పండుగ

కనుము పండుగ అంటే పశువుల పండుగ. శ్రీకృష్ణుని జననానికి పూర్వము యాదవులందరూ యేటా వర్షాధిదేవత అయిన ఇంద్రుని కటాక్ష నిమిత్తం 'ఇంద్రపూజ' జరిపేవారట. శ్రీకృష్ణుడు తన కాలంలో ఇంద్రపూజను గోపూజగా ప్రవర్తింపచేయుటతో దేవేంద్రుడు కుపితుడై భీకర ప్రళయాన్ని సృజించగా, యాదవులను, గోగణాన్ని రక్షించే నిమిత్తం గోపాలకృష్ణుడు గోవర్ధన పర్వతమును నెత్తి అందరినీ కాపాడెనట. నాటినుండీ మకర సంక్రమణం నాటి తరువాతి రోజున పశువులను పూజించటం, 'కనుము' పండుగ పేరిట ఆచారంగా నిలిచిపోయినదని పురాణగాథ.

'కాటమరాజు' కథ

సంక్రాంతి సంబరాలలో 'గొబ్బిళ్ళు' ముఖ్యమైనవి. వీనికి సంబంధించి తెలుగునాట కొన్ని ప్రాంతాలలో ఒక ఇతిహాసం వాడుకలోనున్నది. పూర్వం 'కాటమరాజు' అనే యాదవ ప్రభువు వుండేవాడట. అతనికి 'గొబ్బి' యనే పేరుగల ఒక ముద్దుల చెల్లెలుండేదట. ఆ యాదవకులతేజం ప్రతి యేటా ఆమెను తన పుట్టింటికి తీసుకొనివచ్చి సంక్రమణ సమయమున గోపూజ ఆమెచే చేయించి, నూతన వస్త్రములతో, పసుపుకుంకుమలతో సత్కరించి, పశువుల పండుగనాడు కనుము చేయించి అత్తగారింటికి పంపేవాడట. అదే ఆచారంగా ఆ కాటమరాజు గతించిన తర్వాత కూడ యాదవులు ఆ ఆచారాన్ని విడువక యేటేటా సంక్రాంతి సమయంలో 'గొబ్బెమ్మ'ను గోమయముతో ప్రతిష్ఠించి, పసుపుకుంకుమలతో అలంకరించి, పూజించి ఆడబిడ్డను అత్తవారింటికి పంపురీతిగా పాటలు పాడుచూ ఆ పేడముద్దలను (గొబ్బిళ్ళను) నీటిలో నిమజ్జనం చేసేవారట. ఆ ఆచారమే నేటికీ మనలో 'గొబ్బిపూజ'గా మిగిలిందట !

\- మారుతి



పై ఫొటో : యడవల్లి సుధాకర్

స్పందన

మంథా వెంకట రమణారావు

28

రోజూ సూర్యుడు ఉదయిస్తాడు, అస్తమిస్తాడు— పగలౌతుంది — చీకటి పడుతుంది. చంద్రుడు పెద్దవాడౌతాడు, చిన్నవాడౌతాడు. శుక్ల పక్షం, కృష్ణ పక్షం — కాలాలూ, ఋతువులూ క్రమం తప్పకుండా నడిచిపోతున్నాయి —

రోజూ అమ్మ తెల్లావారుజామునే లేస్తుంది, స్నానం చేస్తుంది, పొయ్యి రాజేస్తుంది, కాఫీలు చేసి ఇస్తుంది. అదయ్యాక వంటకి ఉపక్రమిస్తుంది, పనిమనిషి గిన్నెలు తోమి ఇచ్చాక. అవే కూరలు ... వంకాయ, బెండకాయ, పొట్లకాయ, బీరకాయ, కేబేజి ... పప్పు ... చారు ... మజ్జిగ ... తిన్నాక తను చిన్ననాడయితే స్కూలుకి, ఇప్పుడయితే కాలేజికి ... నాన్న ఆఫీసుకి ... సాయంత్రం వచ్చాక, అమ్మ పెట్టిన అన్నం తిని, చదువుకోవడం, పడుకోడం ...

ఇందులో కొత్తదనం ఎక్కడుంది ? మార్పు ఎక్కడుంది ? చంపా ఆలోచించింది ... కాని ఒక్కసారిగా జీవితం చటుక్కున మలుపులు తిరుగుతుంది ... అదే నాన్న, ఎప్పుడూ ఆఫీసుకి వెళ్లి వచ్చే నాన్న రిటైరయ్యేరు క్రిందటి నెల! మరింక ఆఫీసుకి వెళ్లరారు !

ఎప్పుడూ స్కూలుకి కాని, కాలేజీకి కాని వెళ్లి వచ్చే తను మరి వెళ్లక్కర్లేదు. బి. ఎస్సి. పరీక్ష లిచ్చేసింది. ఇవాళో రేపో పరీక్షా ఫలితాలు వస్తాయి. పాసవగానే తన చదువు జీవితం సరి. బి. ఇడీ. పై ఊరు పంపి చదివించడానికి నాన్నదగ్గర డబ్బు లేదు. ఔను ! డబ్బులేదు ! ప్రావిడెంట్ ఫండ్, రిటైరయ్యాక, లోన్లు మినహాయించుకొని మూడు వేలొచ్చింది. రూపాయి విలువ పడిపోతున్న కాలంలో మూడువేలేపాటి ?

రామం క్రిందటేడు కేలిఫోర్నియా వెళ్లి పోయినవాడు, ఇంతవరకూ ఒక డాలరన్నా పంపించ లేకపోయేడు ! నెలకి నాలుగువందల డాలర్లు ఇస్తారనుకున్నది, వాళ్ళు మొత్తం ఏడాదికి మూడువేల ఐదువందల డాలర్లిచ్చేరు. ఇండియానించి అమెరికా వెళ్లడానికి విమానం ఖర్చు ఐదువందల డాలర్లు మొత్తం డబ్బులోది కొట్టేసేరు. అక్కడ ఉండడానికీ, తిండికీ, (కాలేజి ఫీజూ, లైబ్రరీ పుస్తకాలు కాక) కొనుక్కోవలసిన పుస్తకాలూ, సరంజామా... అంతటికీ నెలకి మూడువందల డాలర్లు. ఇక్కడ రూపాయి ఎంతో అక్కడ అంతకన్నా తక్కువట డాలరు విలువ. రూపాయిచ్చి మంగలిషాపుకి వెళ్లి నెలనెలా క్షవరం చేయించుకొనే రామం, అక్కడ

(గత సంచిక తరువాయి)

నాలుగు డాలర్లు ఇవ్వవల్సి వస్తోందిట. సరదాకి హోటలు కిక్కడ వెళ్తే రూపాయి పెడితే ఇడ్లీ, దోసె, కాఫీ వస్తుంటా ... అక్కడా ఇడ్లీ, దోసె సరఫరా చేసే భారతీయ రిస్టారెంట్లున్నాయట కాని ... ఒక దోసె ఖరీదు రెండున్నర డాలర్లట ! రెండు ఇడ్లీలు డాలరున్నరట ! అదికాక వెయిటర్‌కి టిప్పు.. ఇక్కడ రెండురూపాయలు పెడితే బాల్కనీలో కుషన్ కుర్చీలో కూర్చొని సినీమా చూడొచ్చును. అక్కడ ఇదేక్లాసు టిక్కెట్టు నాలుగయిదు డాలర్లు— నెలకి ఐదురూపాయిలిస్తే అప్పలమ్మ వచ్చి రోజూ అంట్లూ చెంబులూ తోమి, ఇల్లు ఊడ్చి వెళ్లి పోతోందిక్కడ — అక్కడ లక్షలకొద్దీ డాలర్ల ఆదాయం వచ్చేవాళ్ళు తప్ప, పనిమనుష్యుల సంగతే మరిచిపోవాలిట — తెల్లారి లేచిందగ్గర్నించీ, ఒక సంసారం ఉందంటే అందులోని ప్రతి సభ్యుడూ తన పనులు తాను చేసుకోడమేకాక, ఇంటి పనులలో కూడా సహాయ పడితే రాత్రి ఏ తొమ్మిదికో, పదికో పడుకోవడం ఔతుంది. మన భారతీయులు అక్కడ భార్యాభర్తలిద్దరూ పనిచేస్తారు ... పని దొరుకుతే. యూనివర్సిటీలో చదువుకుంటున్న వారు శెలవల్లో టెంపరరీ జాబ్స్ చేసి డబ్బు సంపాదిస్తారు. ఉద్యోగం అంటూ ఉంటే ఎంతయినా అరువు దొరుకుతుంది. వాయిదాలమీద టీ. వీ. దగ్గర్నించి, ఉండడానికి ఇల్లుకూడా కొనేవచ్చు. వాయిదాలమీద తీరుస్తూ తీరుస్తూ ఉండగా ఉద్యోగం పోయి, మరి వాయిదాలు కట్టలేకపోతే అమ్మకం దారొచ్చి తన వస్తువులు తాను పట్టుకపోతాడు. ఇంటివాడు ఇంట్లోంచి గెంటుతాడు ! అక్కడ ప్రతీదీ వ్యాపారమే — డబ్బుకీ జీవితానికీ ముడి ! కాలానికీ డబ్బుకీ ముడి — అక్కడ వారానికి ఐదురోజులే పని. రెండురోజులు శెలవు. ప్రతి ఒక్కడూ వీకెండ్ లీజర్‌ని అనుభవించడానికి కారువేసుక పై ఊళ్ళలోని సుందర ప్రదేశాలు చూడడానికో, అక్కడి స్నేహితులతో గడపడానికో పోతారు. రెండు మూడువందల మైళ్లదూరం ప్రయాణం అంటే ఇక్కడ పదిమైళ్ళు వెళ్లినట్టుగా వెళ్లివస్తారు. వారికున్న ఎక్స్‌ప్రెస్ కారుల్లో గంటకి అరవైనించి ఎనభై మైళ్ల వేగం కన్నా తక్కువలో నడపడానికి వీల్లేదుట ... ఒక్కో స్పీడ్‌కి ఒక్కోదారి — పెట్రోలు నీళ్లలా వాడతారుట. కారు ఉండి తీరాలిట ప్రతి సంసారానికీ — అది అతి అవసర వస్తువు వారికి.

ఇంకా ఎన్నో సంగతులు రామం రాసేడు అక్కడి జీవన విధానం గురించి. ఏ వయస్సు వారు ఆ వయస్సు వారితో తిరుగుతారు. అక్కడ యువతీ యువకుల జీవన సరళే వేరు. పెళ్లికాని అబ్బాయిలూ, అమ్మాయిలూ ఇక్కడ్లా మడికట్టుక కూర్చోరుట — ప్రతి ఈడొచ్చిన పెళ్లికాని అమ్మాయికీ ఒక బాయ్ ఫ్రెండ్ విధిగా ఉండి తీరుతాడు—దానినే డేటింగ్ అంటారు. వయసొచ్చిన అమ్మాయికి కాని, అబ్బాయికి కాని జంట లేకపోతే ఆమెలో కాని, అతడిలో కాని మానసికంగా కాని, శారీరకంగా కాని ఏదో లోపమున్నట్టు భావిస్తారు. అమ్మాయిలు అమ్మాయిలతోనూ, అబ్బాయిలు అబ్బాయిలతోనూ ఈ దేశంలోలా తిరుగుతే వాళ్లని 'క్వీర్స్' కింద పరిగణిస్తారుట ! అంటే వింత వ్యక్తులు కింద చూస్తారు వారిని. శీలానికి అక్కడ ఏ విలువా లేదుట. పెళ్లికాక ముందు అమ్మాయిలూ, అబ్బాయిలూ విచ్చలవిడిగా ప్రేమ జీవితం అనుభవించడం అక్కడ తప్పుకాదుట — యౌవనం వచ్చే నప్పటినించి అమ్మాయిలకి వారి తల్లులు ప్రతిరోజూ రాత్రి పాలతోసహా సంతాన నిరోధకం మాత్ర ఇస్తారుట. తల్లిదండ్రులు కొడుకులకి భార్యలనీ, కూతుళ్లకి భర్తలని వెతికే బెడద అక్కడ లేదుట— ఎవరి జీవిత భాగస్వాములని వారు వరించి పెళ్లి

జరిగిన కథ-11 · చంప నాన్న కాశీపతి చాలీ చాలని జీతంతో ఆ ఇంటని అలానే నెట్టుకొస్తున్నాడు. మధ్య తరగతి కుటుంబంలోఉండే చికాకులు, సమస్యలు ఆ ఇంట్లోనూ వున్నాయి. చంప నాన్నమ్మకి ఓపిక ఉన్నంత కాలమూ చాకిరీ చేయించుకొన్న కొడుకులూ, కూతుళ్ళూ ఆమెకు ఓపిక తగ్గడంతో ఆమెను పోషించటానికి వంతులుపడ్డారు. చంప మామ అవధానివల్ల నాన్నకి ఏర్పడ్డ చిలుమ గొట్టం అలవాటుతో అమ్మా, నాన్నల మధ్య వాదోపవాదాలు చెలరేగేవి. చంప అన్న రామంని కాలేజీలో చేర్పడానికి అమ్మ గాజులు అమ్మక తప్పలేదు. ఖర్చులు పెరగడంతో నాన్న సిగిరెట్లు మానివేయగా చంప బాధ పడుతుంది. గతంలో తన కంపాస్ బాక్స్ దొంగిలించిన అప్పారావ్‌ని తన పుట్టినరోజు అని చెప్పి తన ఇంటికి నాన్న చెప్పగా ఆహ్వానిస్తుంది చంప. అతను వెళ్ళింతర్వాత అలా దొంగిలించడం అతని తప్పు కాదని ఆ విషయంమీద ఓ లెక్చర్ ఇచ్చాడు నాన్న. గీతత్త అంటే రామానికి ఓ ప్రత్యేకమైన అభిమానం. ఆమెకు అన్నీ వున్నా పిల్లలులేరు. నాన్న చెయ్యి చూసి నీకు ఇద్దరు పిల్లలున్నారని చెప్పగా, ఆమె ముఖం వికసించేది. శ్రీనుమీద ప్రేమ కురిపించే చిన్నాన్న పార్వతీపురంలో ఉన్న ఇల్లు అమ్మేసి తన భాగం డబ్బు తనకు పంపమని ఉత్తరం వ్రాస్తాడు నాన్నకు. అమ్మ ఆలోచించి ఆ ఇల్లు అమ్మటానికే నిశ్చయించుకొంటుంది నాన్నతో సంప్రదించినమీదట. అనుకోకుండా అనేకమైన ఖర్చులు నెత్తినపడడంతో ఇల్లు అమ్మగా వచ్చిన తనవాటా మొత్తం ఖర్చయిపోతుంది. ఈలోగా చంపా పెద్దమనిషయి కూర్చుంటుంది. రామంని వైజాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పిస్తాడు నాన్న, బంధువుల స్నేహితుల సలహా ప్రకారం. చంపా కాలేజీలో చేరుతుంది. తాము చేసుకున్న పెళ్లి ఒప్పందం ప్రకారం లాయర్ ప్రకాశరావు శ్రీనుని మెడికల్ కాలేజీలో చేరేట్లు చేస్తాడు. రామం, లిల్లీలు ప్రేమించుకొంటుంటారు. రామం ఇంజనీరింగ్ ఫస్ట్‌క్లాస్ ఫస్ట్ రేంక్‌లో పాసవగా, ఆ ఆనందాన్ని లిల్లీతో పంచుకుంటాడు. శాంతమ్మ, లిల్లీల బలవంతంతో లిల్లీని రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొనే అమెరికా వెళ్తానని చెప్తాడు రామం శాంతమ్మకు. రామం, లిల్లీల పెండ్లి అయిన తరువాత వాళ్ళు హనీమూన్ యాత్రకి వెళ్లి తిరిగివస్తారు.

చేసుకుంటారు. పెళ్లి చేసుకున్నాక ఒకరి పట్ల ఒకరు విశ్వాసంగా ఉండాలని కోరుకుంటారు. దాని కేమయినా భంగం వాటిల్లితే విడాకులు—ఒకే భార్య, ఒకే భర్త అన్న సిద్ధాంతం వారికి ఆశ్చర్యం కలిగిస్తుంది — జీవితం అంతా ఒకే స్త్రీతో ఎలా కాపురం చేస్తారు మీరు ? అంటూ హాస్య మాడతారట !

ఇవన్నీ రాస్తూ రామం నాన్నకేం రాసేడంటే... ''ఇక్కడి సంసార జీవితంలో లోపించేది శాంతి ... ఆత్మీయత — కొడుకులూ, కూతుళ్లూ వాళ్ల మనాన వారు తిరుగుతారు — తల్లిదండ్రులు పట్టించుకోరు ... పట్టించుకున్నా వారు వినరు — ఏ భార్యా, భర్తా నాలుగయిదేళ్లపాటు సామరస్యంగా దాంపత్య జీవితం గడపడం చూడమిక్కడ — ఇద్దరి మధ్యా కలహాలూ, కావేషాలు, అసంతృప్తి తల ఎత్తడం ... అతడు మరో అమ్మాయి నెవర్నో ప్రేమించడం, లేదా ఆమె మరొక మగాణ్ణి వరించడం జరిగి విడిపోవడం ... ఆ తర్వాతన్నా వారికి ఆనందం ఉంటుందా అంటే అదీ ఉండదు — మొదటి పెళ్లివల్ల పుట్టిన పిల్లలకి జీవితంలో ఒక పెద్ద విఘ్నం ఏర్పడుతుంది — వారికి ఇంటిలో శాంతి కరువయి వీధిని పడతారు — క్రయిము, డ్రగ్స్, సెక్స్ ఈ మూడూ వ్యసనాలకింద మారుతున్నాయి ఇక్కడి యువతకి—'' అంటూ రాసేడు—

''అయితే అమెరికాలో కొన్ని వస్తువులు అతి చవక భారతీయ కొలమానంతో చూస్తే — పాలు, పళ్లు చవక — వంకాయతో సహా అన్ని కూరలూ దొరుకుతాయి—కల్తీ అంటూ ఉండదు — పాలల్లో నీళ్లు కలపడం ... బియ్యంలో రాళ్లు కలపడం అన్న ప్రసక్తే ఉండదు — పెట్రోలు అతి చవక (ఆ కాలం నాటికి) — స్కాచ్ విస్కీ, బీరు మొదలైన నిషా పదార్థాలు ఎంతో చవక. బీరు మంచినీళ్లకి బదులుగా తాగుతారు — కెమెరాలూ, ఫిల్ములు, టి. వీ. సెట్లు, ఫ్రిజ్‌డేర్లు, కార్లు మొదలైన కన్స్యూమర్ వస్తువుల నన్నింటినీ జపాన్‌దేశం ఉత్పత్తిచేసి అమెరికన్ మార్కెట్టుని ముంచెత్తుతోంది అతి చవక ధరలలో — ఏడాది తిరిగేసరికి కొత్త మోడల్స్ కారులు మార్కెట్లోకొచ్చి పడతాయి. ఈ మాత్రం ఆ మాత్రం ఆర్జనున్న పనివాడి భార్య షోరూమ్‌కి వెళ్లి కొత్త మోడల్ కారు తెచ్చేసుకుంటుంది హైర్ పర్చేజ్ స్కీము కింద. ఒకటి రెండేళ్ల పాతకారులు అతి చవగ్గా దొరుకుతాయి. పాతకార్లని అమ్మడం కూడా సమస్యే — కొనేవారుండరు — కొత్తకారు వచ్చేసేక పాతకారు ఉంచుకుందుకి చోటులేక, గేరేజ్ అద్దె ఇచ్చుకోడం కష్టమనిపించి వాటిని ఏ విమానాశ్రయం దగ్గరో వదిలీడం కాని, స్క్రేప్ కింద అమ్మెడం కాని చెయ్యడం జరుగుతుంది — ఒకొక్కప్పుడు ఆ కార్లని పట్టుకపోడానికి డీలర్లకి తిరిగి డబ్బిచ్చుకోవడం కూడా కద్దు. ఏదన్నా వస్తువు పాడయితే దానిని మరమత్తు చేయించేకన్న కొత్తది కొనుకోడం చవక పడుతుంది — అందుకే ఈ నాగరికతని వాడి, విసిరి పారేసే నాగరికత అంటారు ! అది మనుష్యులకీ వర్తిస్తుంది !


ఇక్కడ అతి ప్రియమైన మరో వస్తువు వైద్యం — సోషల్ సెక్యూరిటీ కవరేజ్ ఉంటేనే తప్ప లేకపోతే డాక్టర్లు జలగల్లా పేషెంట్లని పీల్చేస్తారు ! కడుపుతో ఉన్న ఆడదాని కింద డాక్టరుకి ఎంత పొయ్యాలో నీకాశ్చర్యం వేస్తుంది— రక్త పరీక్షలు, తదితర పరీక్షలుతో ప్రారంభించి డెలివరీ అయ్యేసరికి ఐదారువందల డాలర్లు ఖర్చవుతుంది — అంటే రూపాయిలలో మూడువేల పైచిలుకు ! ఇక్కడ పళ్ల డాక్టర్లకి మంచి గిరాకీ — చాలామందికి ఏదో ఒక విధమైన పళ్ల జబ్బు ఉంటుంది ...


కాని ఈ దేశంలో ఉన్నంత మంచి జీవితానికి (ఆర్థికంగా) అవకాశం ప్రపంచంలో ఎక్కడా ఉండదు ... అమెరికా ఈజ్ ఏ లేండ్ ఆఫ్ ప్లెంటిఫుల్ ఆపర్చ్యూనిటీస్ ఇన్ ఎవ్రీ ఫీల్డ్ !'' అంటూ రాసేడు రామం ...


కాని రామానికి నెలనెలా కేటాయించిన డబ్బు బొటాబొటిగా సరిపోతూ ఉండడం వల్ల ఇంటికి ఏమీ పంపడానికి అవకాశం లేకపోయింది ...

వచ్చిన ప్రావిడెంట్ ఫండ్ డబ్బులోంచి నెలకి నాలుగువందల చొప్పున ఇంటికి ఖర్చు పెట్టవలసి వస్తోంది నాన్నకి. ఆ డబ్బు ఇలా ఖర్చుపెడితే, ఏడు నెలలు కూడా రాదు — శ్రీను మెడికల్ చదువు ఈ ఏడంతా ఉంది. హౌసీగా చేస్తే ఏడు. వచ్చే ఏటికి ఏం చేస్తాడో ? ఉద్యోగం చేసేటట్టులేదు. ప్రాక్టీసు పెట్టాలంటే, ఉత్త 'ఎం. బీ.బి. ఎస్.' బోర్డు పెడితే పేషెంట్లు వచ్చే రోజులు పోయేయి ! మెడికల్ డిగ్రీ కూడ రూపాయిలాగే విలువ పోగొట్టుకుంది. డాక్టర్ పేరు పక్కని ఎన్ని అక్షరాల డిగ్రీ ఉంటే అంత గొప్ప ! ఎం. ఆర్. సి. పీ., ఎఫ్. ఆర్. సి. ఎస్. కాకపోయినా, కనీసం ఎం. డీ. కాని, ఎం. ఎస్. కాని ఉంటే తప్ప ఏ పేషెంటూ డాక్టర్‌ని పలకరించడు. తిరిగి డాక్టర్‌కి పాఠాలు చెప్తాడు ! ఇదీ శ్రీను చెప్పేది. అందువల్ల శ్రీను డబ్బు ఆర్జించి, సంసారాన్ని ఆదుకుంటాడన్న ఆశకి ఇప్పటికి తిలోదకాలు వదులుకోవల్సి వచ్చింది. తిరిగి ఇచ్చే మాట అటుంచి నెలకి యాభై రూపాయలు తన ఖర్చుకి నాన్న దగ్గర్నించి పట్టుకపోతున్నాడు. కాబోయే మామగారు నెలనెలా డబ్బు పంపినా, అది బొటాబొటిగా సరిపోగా ఇటూ అటూ అయితే డబ్బు అడగడానికి మొహమాటం మరి !

రిటైరయిన రోజున నాన్నకి పార్టీ ఇచ్చేరు. పూలదండ, బొకే పట్టుక నాన్న ఇంటికి వచ్చేరు కళ్లల్లో నీరు తిరుగుతూ ఉండగా ఆఫీసులో







అంత అనుబంధం. జిల్లాబోర్డు ప్రెసిడెంట్‌ని కలిసి మాట్లాడేరుట ... ఆ సంగతే ఆనందంగా చెప్పేరు ...

"ఏమోయ్ ! అమ్మలూ ! ఓ మంచి మాట!" అన్నారు నాన్న పూలదండ టేబుల్ మీద పడేస్తూ.

"ఏమిటండీ ?" అమ్మ లోనుంచి వచ్చింది.

"రిజల్ట్సువచ్చి చంపా బి. ఎస్సీ. పాసవగానే మన ఊరు హైస్కూల్లో సైన్సు టీచరుగా చంపాని వేస్తామని ప్రెసిడెంటు నాయుడుగారు మాట ఇచ్చేరోయ్ ! ట్రెయినింగ్‌కి తరవాత వీలుచూసుకుని వెళ్లొచ్చన్నారు ! నెలకి దగ్గర దగ్గర మూడువందలు జీతం ఉంటుంది అన్నీ కలుపుకొని !"

అమ్మ ముక్కుమీద వేలు వేసుకుంది. "ఏమిటండీ మీరు మరీ చోద్యం చెప్తున్నారు ! ఆడపిల్లచేత నౌకిరీ చేయిస్తారా ? దానికేదో మంచి సంబంధం చూసి అత్తవారింటికి పంపడం పోయి?!"

"అన్నీ ఆలోచించేను ! ఇప్పుడు చంపా వయసు పద్దెనిమిది వెళ్లి పంధొమ్మిది. ఇరవై నిండందే ఏ ఆడపిల్లకీ పెళ్లి జరిగిపోవడం లేదు కదా ? ఉద్యోగం అంటూ చేతిలో ఉంటే పెళ్లికొడుకులు మొగ్గుతున్నారు ! ఒక్క రెండేళ్లు ! ఈ లోపున రామం తిరిగి వచ్చేస్తాడు ... శ్రీను తృణమో పణమో ఆర్జిస్తాడు ... మంచి సంబంధం చూసి ముడి పెట్టేవచ్చు !"

"ఆడపిల్ల ఆర్జనమీద బతుకుతున్నారన్న అపవాదుండి పోతుందండీ !"

"ఎవరే ఆ అపవాదు వేసేది ? ఎవరన్నా అవసరం పడితే ఇంతవరకూ ఒక రూపాయన్నా అప్పుగా ఇచ్చేరంటే ? ఉద్యోగం దొరకడం ఎంత కష్టమో నీకు తెలుసు కదా ? అటువంటిది కోరి ఆయన ఉద్యోగం ఇస్తామంటూ ఉంటే కాదనడం ఎందుకే ? నా శక్తికి మేరకు నేనూ ఎక్కడన్నా లెఖ్ఖలూ, పద్దులూ రాయడం కోసం ప్రయత్నిస్తాను !" నాన్న అనునయంగా అన్నారు...

ప్రక్కగదిలో నుంచి వింటున్న చంపా ఎదురుగా వచ్చి అంది ... "నాన్నా ! నేను ఆ ఉద్యోగం చేస్తాను ! ఎన్నాళ్లనించో స్కూల్లో పిల్లలకి పాఠాలు చెప్పాలన్న కోరిక నాకుండిపోయింది ! ఎందరో ఆడపిల్లలు ఇవాళా రేపూ ఎన్నో ఉద్యోగాలు చేస్తున్నారు !"

స్పందన

నాన్న తనవేపు ఆశ్చర్యంగా చూసి ... "బ్రేవో చంపా !" అన్నారు చిరునవ్వుతో.

ఆ చర్చ మరి కొంతసేపు నడిచి, అమ్మ మరి చేసేదిలేక ఒప్పుకోడంతో చల్లబడింది. ఇప్పుడు రోజూ నాన్న రిజల్ట్సు కోసం ఆత్రంగా ఎదురు చూడడం పరిపాటయింది –

"నీ నంబరు ఎంత చంపా ?" అని ఆఖరి పరీక్ష, ప్రాక్టికల్స్ ఇచ్చి వస్తూ, ఓసారి అప్పారావ్ గేరేజ్‌కి వెళ్లినప్పుడు, ఎప్పట్లానే కబుర్లలోకి దింపి, టీసినీ, కాఫీ తెప్పించి అప్పారావడిగేడు –

చంపా చెప్పింది.

"ఫస్ట్‌క్లాసొస్తుందిలే ! నువ్వూ ఆ లిల్లీలాగ నర్సింగ్ చెయ్యకూడదూ ?"

"నర్సింగ్ చెయ్యాలని ఉంటే స్కూల్ ఫైనల్ తరవాతే చేసి ఉందును !"

"పాసయ్యేక పెళ్లిచేసుక అత్తారింటికి వెళ్లిపోతావా ?"

సంక్రాంతి

వచ్చింది వచ్చింది మకర సంక్రాంతి !
తెచ్చింది తెచ్చింది సరికొత్త కాంతి !
ముత్యాల ముగ్గుల్లు ముంగిళ్లలోన
మురిశాయి సరికొత్త భంగిమలలోన
పసిడి కాంతుల చిమ్మె పసుపు పారాణి !
శోభిల్లుతున్నాది తెలుగు పూబోణి !
గృహ దేవతల్లాగ గొబ్బెమ్మ లొకచోట
గంగిరెద్దుల వారి గానమ్ము లొకచోట
రాసులలో ధాన్యలక్ష్మి రాజిల్లంగ
కాసులలో ధనలక్ష్మి విలసిల్లంగ
ప్రకృతి సీతాకోకచిలుకలా మారింది !
సృష్టిలో ప్రత్యణువు పులకించిపోయింది !
రావమ్మ సంక్రాంతి 'లచ్చి' రావమ్మ !
తెలుగు వాకిళ్లకు వెలుగు తేవమ్మ !

— కె. సుధాకరరావు

"ఆ ఉద్దేశమే ఉంటే బి. ఎస్సీ. పాసయితేనే కాని ఏ అత్తవారూ ఒల్లమన్నారా ? పాసయి పోగానే వెల్‌కమ్ బోర్డు పట్టుక వచ్చేస్తారా ! పెళ్లి, అత్తవారిల్లూ నా చేతిలో లేవు కదా ?"

"అయితే ఏం చేస్తావ్‌ట ?"

"నీ దగ్గర హెల్పర్‌గా చేరతాను! ' నవ్వింది..

"అమ్మబాబోయ్ ! నువ్వు హెల్పర్‌గా చేరితే ఊళ్లోని బళ్లన్నీ మన గేరేజ్‌కే వస్తాయి ! తప్పక రేపట్నించి చేరు ! నెలకెంత కావాలంటావ్ ?"

"తిండీ, బట్టా ఇయ్యి చాలు !"

"కాకీ యూనిఫారమ్...అంటే బాడీ పంట్లాం వేసుకోవాలి !"

"ఓకే ! నా కేం అభ్యంతరం లేదు !"

అప్పారావు నవ్వేడు ... "అవ్మబాబోయ్ ! మీ నాన్నా, అమ్మ, మీ కులపోళ్లు నన్నీ ఊళ్లో మరుండ నివ్వరు ! నేను మరి ఈ ఊర్లోంచి మకాం ఎత్తియ్యాలి !"

"సర్లే ! నాకు మెజారిటీ వచ్చేవరకూ ఆ ఉద్యోగం కాళీ ఉంచు ! ఎవరడ్డొస్తారో నేనూ చూస్తాను !"

"నీకున్న ధైర్యం నాకు లేదు చెంపా ! అందుకే నిన్ను చూస్తుంటే నా కెంతో ఇది !"

"ఏమిటా ఇది ?"

"ఇది ... అంటే ఇదే !"

తను పాసయినట్టు ... క్లాస్ వచ్చినట్టు చెప్పింది అప్పారావే !

అప్పారావు రెండు లారీలకి ఓనర్ ఇప్పుడు. అవి సరుకులు తీసుకొని రాజమండ్రీ వరకూ వెళ్లి, మళ్లా అక్కడ్నుంచి సరుకుల్తో ఇక్కడికి వస్తాయి. విశాఖపట్నంనించి వచ్చేటప్పుడు యూనివర్సిటీకి వెళ్లి అక్కడ తనకు తెలిసిన ఒక క్లర్క్‌ని చంపా నంబరు గురించి వాకబుచేసి రమ్మని డ్రయివర్లకి ఆదేశం ! రిజల్ట్ చెప్పడానికి ఆ క్లర్క్‌కి ఇనాం పాతిక ముందే చెల్లించడం అయింది –

అర్థరాత్రప్పుడు వచ్చి తలుపుకొట్టి, ఇంట్లో అందర్నీ లేపి మరీ చెప్పేడు అప్పారావు ! "సారీ మాష్టారూ ! రాత్రి నిద్ర చెడగొట్టేను ! లారీ దాన్లో డ్రయివర్ బాబులిచ్చి లేటయిపోయింది ! చంపా ఫస్ట్‌క్లాస్‌లో బి. ఎస్సీ. పాసయింది ! కంగ్రేచ్ లేషన్స్ చెంపా ! మార్కులు కూడా ఒట్టుకొచ్చి నాడండి మా డ్రయివరు !" అంటూ మార్కులు కూడా ఇచ్చేడు అనధికారంగా సంపాదించినవి ఓ

కాగితంమ్మీద రాసి. అప్పారావు ముఖంలో అతడే ఈ పరీక్ష పాసయినంత ఆనందం !

చంపా ఆనందం పట్టలేక అప్పారావు చెయ్యి అందుకొని, కరచాలనం చేస్తూ అంది ... "వెరీ మెనీ థాంక్స్ అప్పారావ్ !"

అమ్మ ముఖం చిట్లించింది తమ అప్పారావు చెయ్యి అలా పట్టుకోడం ఇష్టంలేక ! కాని తను ఏం చెయ్యగలదు ? సహజంగా తను చేసిన పని అది ! ఇంట్లో ఏ స్వీటూ లేకపోతే, బెల్లం ముక్క తెచ్చి, అప్పారావు చేత తినిపించింది.

రెండు రోజుల తరవాత లిల్లీనించీ, శ్రీను నించీ టెలిగ్రాంలు వచ్చేయి చంపా, క్లాస్‌లో పాసయినట్టు — ఆ మర్నాడు పేపర్లలో రిజల్ట్సు పడ్డాయి.

చంపా అప్లికేషన్ పెట్టింది స్కూలు టీచర్ ఉద్యోగానికి. నాన్న వెళ్ళి స్వయంగా జిల్లాబోర్డు ప్రెసిడెంట్‌ని కలుసుకొని దానిమీద ఆర్డర్లు వేయించడమేకాక, ఆర్డర్లు టైపు చేయించి, సంతకం చేయించి పట్టుకొచ్చేరు.

వేసంగి సెలవల తరవాత స్కూళ్ళు తెరవగానే చంపా, తను చదువుకున్న స్కూల్లోనే ఉపాధ్యాయినిగా చేరింది ! ఆమె కన్న ఒక కల ఫలించింది !


29

శ్రీను హౌస్ పూర్తి చెయ్యగానే, తన పెద్ద కూతురు మీనాక్షి నిచ్చి పెళ్ళి చేసెయ్యాలన్న ప్లీడరు ప్రకాశరావు నిర్ణయం, తను వాయిదాలమీద ముందుగా వెళ్లిస్తున్న సొమ్ముకి ఫలితంగా, వాయిదాలు పూర్తికాగానే తన వస్తువు స్వంతం చేసుకుందామన్న కొనుగోలుదారు ఆత్రుతేకాక, తన పరువు ప్రతిష్ఠల దృష్ట్యా కూడా అవసరం అయింది.

ఎవరయినా దగ్గరివారు ఎదురైనప్పుడు ఎప్పుడూ వారు వేసే మొదటి ప్రశ్న ఇదే ... "ఏమయ్యా ప్రకాశం ? ఎప్పుడు మా చేత బూరిముక్క తినిపిస్తావు ?" అనే. "ఇదుగో వచ్చే మాఘంలో తప్పదు ! కుర్రాడి చదువూ పూర్తవుతుంది —" అంటూ ఒక సాకు చెప్తూ వచ్చేడు ప్రకాశరావు.


ఇంతే కాకుండా, ఆ కుటుంబం (కాశీపతి) గురించి తను వింటున్న వార్తలే నిజమైతే శుభస్య శీఘ్రంగా పెళ్ళి జరిపించడం ఉత్తమం! అమెరికా చదువుకి వెళ్లిన కాశీపతి పెద్దకొడుకు రామం, ఇక్కడున్నప్పుడు ఆ నర్సు శాంతమ్మ కూతురు వలలో పడ్డాడనీ, దాన్నే తప్ప మరొకర్తిని పెళ్ళాడ్డనీ విన్నాడు—అదే నిజమైతే, ఆ త్రాష్టుడు తిరిగి వచ్చి ఆ కిరస్తానీ దాన్ని పెళ్ళాడక ముందు శ్రీనుతో తన కూతురి పెళ్ళి జరిపించేస్తేకాని, క్రిస్టియన్ దాన్ని పెళ్ళాడిన పెద్దకొడుకున్న కుటుంబంలోకి తన కూతుర్ని పంపడం తలవంపులుగా ఉంటుంది. తరవాత ఏమయినా తన పరువుకి నష్టంలేదు కాని, మీనాక్షి పెళ్ళికి ముందు అటువంటి అవాంతరం వచ్చి పడకూడదు! ప్రకాశరావుకి కొన్ని పట్టింపులున్నాయి. వర్ణాశ్రమ ధర్మాలకి అనుగుణంగా నడుచుకోవడం ఒకటి మొదటి పట్టింపు — ప్రకాశరావు స్నేహితులతో పార్టీలలో కల్లుతాగేడు, కోడి మాంసం తిన్నాడు, అనాడెప్పుడో దొమ్మరి గుడిసెల్లో దూరేడు — అదంతా వేరు. అవి పిట్టకథలు. మెయిన్ థీమ్‌లోకి రావు ! సంసారానికి సంబంధించినంత మట్టుకు అతడు హిందూ ధర్మాన్ని తూ ... చా ... తప్పకుండా పాటిద్దామని చూస్తాడు—అందువల్ల రామం అమెరికానించి వచ్చి క్రిస్టియన్ దాన్ని పెళ్ళాడక ముందు తన కూతురు పెళ్లి శ్రీనుతో జరిగిపోతేనే కాని, ముందు ఆ సంఘటన జరిగిపోతే మరి మీనాక్షిని శ్రీనుకివ్వడం నీళ్లధారే ఔతుంది.

(ఇంకా ఉంది)



—ఫొటో : శ్రీ నాదు





సమతా మూవీస్
జగమొండి
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం
వి. మధుసూదనరావు
నిర్మాత: కె. చటర్జీ
కథ: ఆర్.కె. ధర్మరాజ్
సంగీతం: చక్రవర్తి
కెమెరా: వెంకట్
కళ: ఎస్. కృష్ణారావు
కూర్పు: వి. అంకిరెడ్డి
alpana



ఆప్కో

ఈ ఋతువుకి తగ్గట్టు, మీ
అభిరుచులకు అనుగుణంగా—మీ
కోసం ఎంచి ఉంచిన ధర్మవరం,
వెంకటగిరి, పోచంపల్లి, ప్రింటెడ్
సిల్క్ చీరెలు! మెత్తటి హాయి
గొలిపే నూలు బట్టలు,
పాలియెస్టర్ బట్టలు , మరియు
జనతా చీరెలు, ధోవతులు! రండి!
మీకోసమే ప్రత్యేకంగా
తయారుచేయబడ్డ వీటిలో మీకు
నచ్చినవి ఎంచుకోండి.

APSHWCSL

ది ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోపరేటివ్ సొసైటి
లిమిటెడ్
నారాయణగూడ, హైదరాబాద్.

KIRON/APCO/812



'ఆశాజ్యోతి'లో మురళీమోహన్, సత్యప్రకాశ్

సినిమా విశేషాలు -జి. వి. జి.


జ్యోతి చిత్ర తొలి చిత్రంలో తమిళ — మలయాళ హీరో

"రైల్వే ట్రాక్‌పై 35 మైళ్ళ వేగంతో వెళ్ళే ట్రాలీపై 'ఇది ఆమని సాగే చైత్రరథం ... ఇది రుక్మిణి ఎక్కిన పూలరథం' అనే పాటను ఇదివరకెన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో తీశాం," అని కె. మురారి అంటే, "44 సారంగ మార్గాల ద్వారా చిత్రీకరణ జరపడం మరో విశేషం," అన్నారు విజయబాపినీడు. వీళ్ళిద్దరూ నిర్మించే జ్యోతి చిత్ర 'ప్రొడక్షన్ నెంబర్ 1'కు ఇటీవల అరకు లోయలో ప్రారంభోత్సవం జరిగింది. "జనవరి 4 నుండి 15 వరకు జరిగిన తొలి షెడ్యూల్‌లో నాలుగు జంట పాటలను కొత్తతారలు ముచ్చెర్ల అరుణ, రాంజీలపై చిత్రీకరించాం," అన్నారు డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు. విజయబాపినీడు కథకు ఆత్రేయ చిత్రానువాదం, సంభాషణలు రాశారు. మహదేవన్, గోపాలరెడ్డి, తార, మాధవరావు, ఎం. ఎ. రెడ్డి తెరవెనుక కృషి చేస్తున్నారు. "జనవరి 1 నుండి 31 వరకు రాజమండ్రి పరిసర ప్రాంతాలలో జరిగే చివరి షెడ్యూల్‌లో అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి, చాట్ల శ్రీరాములు, రాళ్ళపల్లి, రమాప్రభ, జానకి, కల్పనారాయ్, సుమంగళిలతోపాటు ప్రముఖ తమిళ — మలయాళ చిత్రాల హీరో ప్రతాప్‌పోతన్ ఒక ప్రధాన పాత్ర ధరిస్తున్నారు," అని తెలియజేశారు ఈ చిత్రాన్ని సమర్పించే మాగంటి రవీంద్రనాథచౌదరి, కె. నరసింహంనాయుడు.

కె. రామలక్ష్మి చిత్రానికి దాసరి


"నాకో చిత్రాన్ని చేసిపెట్టాలి మీరు — అని కోరినదే తడవుగా 'సోదరి అడిగితే కాదనగలనా ?' అంటూ ప్రోత్సాహమిచ్చారు దాసరిగారు. స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం — అన్ని బాధ్యతలూ వారివే. మా మనవడి పేరున 'గౌతమ్ మూవీస్' అని సంస్థకు పేరెట్టాం. ఏప్రిల్ చివరి వారంలో ప్రారంభిస్తున్నాం," అని వివరించారు రచయిత్రి కె. రామలక్ష్మి.

'భోగిమంటలు'లో నూతన్‌ప్రసాద్





పండంటి జీవితానికి నిండైన చిత్ర దర్పణం!
శ్రీ రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్
పండంటి జీవితం
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: తాతినేని రామారావు * నిర్మాత: మిద్దే రామారావు
తప్పక చూడండి!
సీడెడ్: వి.యంషి.
SREE PUBS
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర



ఈ అనుభవం ఈ అనుభూతి ఈ అనురాగం పెల్లుబికే ఆనందాన్ని వెల్లివిరిసేది

ఈ క్షణాలిక ఎంత మధురం రోజురోజూ


క్యాడ్‌బరీస్
చాక్లెట్లు
Cadbury's MILK CHOCOLATE
DOUBLE DECKER
Milk chocolate covered
Cadbury's 5 star
MILK CHOCOLATE COVERED NOUGATINE AND CARAMEL BAR
అప్పుడప్పుడు మాటలతో తీరనిదది
క్యాడ్‌బరీస్ అందించేదది

రాణీకాసుల రంగమ్మలో గాజుల చెయ్యి వడ్డన

డైనింగ్ రూమ్... రాజశేఖరం (జగ్గయ్య), కొడుకు సుకుమార్ (చిరంజీవి) ఫలహారం చేస్తున్నారు. రాజశేఖరం, సుకుమార్‌వంక తిరిగి, "గాజుల చెయ్యి వడ్డించని భోజనం — భోజనం కాదంటారు. ఇల్లాలు లేని ఇల్లు—ఇల్లు కాదంటారు. అందుచేత, ఇకనుంచి మనం గాజుల చెయ్యి వడ్డనతోనే భోజనం చెయ్యాలి. ఈ ఇంటికో ఇల్లాలిని తీసుకురావాలి. ఏమంటావ్ ?" అన్నాడు.

"నా ఉద్దేశం కూడా అదే, డాడీ! అందుకు వెంటనే మనం ప్రయత్నించాలి."

"అయితే, గుంటూరులో ఓ సంబంధం ఉందట. అది ఖాయపరుస్తాను. చాలా సాంప్రదాయమైన కుటుంబమట."

"వెరీగుడ్! అయితే, ఇక ఆలస్యం చేయకండి. అన్నవరం గుడిలో పెళ్ళి చేసుకొని, ఆ అమ్మాయి మెడలో తాళి కట్టి, వెంటనే ఇంటికి తీసుకొచ్చేయండి."

"నేనా ? పెళ్ళి చేసుకోవడమా ?"

"తప్పేముంది, డాడీ ? మీ వయసెంత ? నలభై — నలభై యైదుకంటే ఎక్కువ ఉండదు. ఈ వయసులో ఎంతమంది పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు; పిల్లల్ని కూడా కంటున్నారు."

"ఇదేం విపరీతంరా ? పెళ్ళీడుకొచ్చిన కొడుకు ఉండగా నేను పెళ్ళి చేసుకోవడమా ? ఊరుకో! లోకం ముక్కుమీద వేలేసుకుంటుంది. మనవళ్ళతో ఆడుకుంటూ, వంటరితనంలో ఉన్న కంటకాన్ని మాపుకోవాలనుకుంటున్నానుగాని, పెళ్ళి చేసుకొని మాత్రం కాదు."



'ఇల్లాలు'లో జయసుధ


"మీతో కొడుగ్గా నేను వాదించడంలేదు. ఓ స్నేహితుడిగా చెబుతున్నాను. మీరు పగలు పడ్డ కష్టాన్నంతా మర్చిపోడానికి తోడు కావాలి. మనసులో ఉన్న మాటలు చెప్పుకోడానికి ఓ మనిషి కావాలి. మీకు సేవలు చేయడానికి అణకువ అయిన వ్యక్తి కావాలి. అలసిపోయిన మీ గుండెను సేద తీర్చడానికి ఉల్లాసపర్చడానికి ఒకరు దగ్గరుండాలి. ఇవన్నీ చేయడనికి నేను పనికిరాను. అందుకే ఇవన్నీ చూసుకోడానికి ఓ అర్ధాంగిని ఎన్నుకోమంటున్నాను."

"అమ్మా, నాన్నా — అని అనమంటూ చిన్నప్పుడు నీకు మాటలు నేర్పాను. నాకే నీతులు చెప్పేటంత ఎత్తు ఎదుగుతావని ఎన్నడూ అనుకోలేదురా!"

"డాడీ! కొడుకు ఎదిగి తండ్రి స్థితికి వస్తాడు. తండ్రి వయసుమీరి కొడుకు స్థితికి వస్తాడు. మీరిప్పుడు కొడుకు స్థాయిలో ఉన్నారు. నేను తండ్రి స్థాయిలో ఉన్నాను. అందుచేత మీరే నా మాట వినాలి. తప్పకుండా వింటారనే నమ్మకం నాకుంది. వస్తా," అంటూ సుకుమార్ లేచి వెళ్ళిపోయాడు.

రాజశేఖరం దిగ్భ్రమతో చూస్తూండిపోయాడు.

తాతినేని ప్రకాశరావు నిర్మించే అనిల్ ప్రొడక్షన్స్ "రాణీకాసుల రంగమ్మ" చిత్రం చాలా భాగం పూర్తయింది. "ఈ చిత్రంలో రెండు విశేషాలున్నాయి. శ్రీదేవి, చిరంజీవి తొలిసారి నాయికా నాయకులుగా నటిస్తున్నారు. జయమాలిని ద్విపాత్రాభినయం — అంటే, ఒక జయమాలిని జానపదరీతిలో నృత్యం చేస్తూంటే, మరో జయమాలిని వెస్టరన్ స్టయిల్లో డాన్స్ చేస్తుంది," అన్నారు ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే రాసి, దర్శకత్వం వహించే టి. ఎల్. వి. ప్రసాద్. నూతన్‌ప్రసాద్, రావుపల్లి, సారథి, అల్లురామలింగయ్య, కృష్ణవేణి ఇతర ముఖ్య పాత్రధారులు. దాసం గోపాలకృష్ణ, వేటూరి, చక్రవర్తి, దేవరాజ్, తోట, కృష్ణన్, కృష్ణమూర్తి, మల్లిబాబు, దాసరి రామకృష్ణ, త్రినాధరెడ్డి, సహదర్శకుడుగా యు. వి. ఎస్. పాణి తెరవెనుక కృషి చేస్తున్నారు.



కె.బాలచందర్
ప్రేమాలయ వారి
ఆకలిరాజ్యం
కలర్
నిర్మాత: ఆర్. వెంకట్రామన్
సంగీతం: ఎం. ఎస్. విశ్వనాథన్
తప్పక చూడండి!
THARAKAPRABHU ADS
కె. బాలచందర్ పదునైన మేధకు ఆకలిరాజ్యం అరుదైన ఉదాహరణ!




స్త్రీ సమస్యలు కథావస్తువుగా రూపొందిన ఉత్తమ చిత్రం!
శ్రీ శివకామేశ్వరీ పిక్చర్స్
మూగకు మాటొస్తే
కలర్
దర్శకత్వం: వి. మధుసూదనరావు
నిర్మాత: కె. విజయకుమార్
SREE PUBS.



ఈ క్రింద విడుదలైన చిత్రాలు, దర్శకుడు, సంగీత దర్శకుడు—ఆ వరుసలో ఇస్తున్నాం.

ఏడంతస్తుల మేడ : దాసరి నారాయణరావు, చక్రవర్తి. శివమెత్తిన సత్యం : వి. మధుసూదనరావు, జె. వి. రాఘవులు. ఛాలెంజ్ రాముడు : టి. ఎల్. వి. ప్రసాద్, చక్రవర్తి. సంసారబంధం : బోయిన సుబ్బారావు, జె. వి. రాఘవులు. భలే కృష్ణుడు : కె. రాఘవేంద్రరావు, చక్రవర్తి. మహాశక్తి : కొమ్మినేని, సత్యం. మంచిని పెంచాలి : మహారథి, ఎ.ఎం. రాజా. నాయకుడు—వినాయకుడు : కె. ప్రత్యగాత్మ, టి. చలపతిరావు. శంకరాభరణం : కె. విశ్వనాథ్, కె. వి. మహదేవన్. సృష్టి రహస్యాలు : ప్రతాప్, పెండ్యాల. దేవుడిచ్చిన కొడుకు : కె. ఎస్. ఆర్. దాస్, సత్యం. మహాలక్ష్మి : రాజాచంద్ర, సత్యం. అగ్నిసంస్కారం : ప్రభాకర్, ఎం. జనార్ధన్. సర్కస్ రాముడు : దాసరి నారాయణరావు, కె. వి. మహదేవన్. కొత్తపేట రౌడీ : పి. సాంబశివరావు, కె. వి. మహదేవన్. చండీప్రియ : వి. మధుసూదనరావు, ఆదినారాయణరావు—సత్యం. శ్రీ వేంకటేశ్వర వ్రత మహాత్మ్యం : కె. ఎస్. ఆర్. దాస్, చక్రవర్తి. బడాయి బసవయ్య : బోయిన సుబ్బారావు, చక్రవర్తి. నిజం : దేవదాస్ కనకాల, జె. వి. రాఘవులు. ఆరని మంటలు : కె. వాసు, సత్యం. బుచ్చిబాబు : దాసరి నారాయణరావు, చక్రవర్తి. మా భూమి : గౌతమ్‌ఘోష్, వింజమూరి సీత—గౌతమ్‌ఘోష్. కక్ష : గుహనాథన్, చక్రవర్తి. ఘరానాదొంగ : కె. రాఘవేంద్రరావు, చక్రవర్తి. సంఘం చెక్కిన శిల్పాలు : విజయనిర్మల, రమేష్‌నాయుడు. మామా అల్లుళ్ళ సవాల్ : కె. ఎస్. ఆర్. దాస్, చక్రవర్తి. సమాధి కడుతున్నాం—చందాలివ్వండి : గూనా నాగేంద్ర ప్రసాద్, జె. వి. రాఘవులు. అందాలరాశి : కె. ఆర్. వి. భక్త, రమేష్‌నాయుడు. జాతర : ధవళ సత్యం, జి. కె. వెంకటేశ్. ఆటగాడు : తాతినేని రామారావు, చక్రవర్తి. పారిజాతం : టి. మాధవరావు, కె. వి. మహదేవన్. దెబ్బ సాయిగాడు : ఆర్. కె. బత్తుల, గోపాలకృష్ణ. ఓ ఇంటి భాగోతం : దేవదాస్ కనకాల, జి. కె. వెంకటేశ్. అదృష్టవంతుడు : జి. సి. శేఖర్, చక్రవర్తి. మోసగాడు : కె. రాఘవేంద్రరావు, చక్రవర్తి. పంచకల్యాణి : ఎస్. ఎస్. రాజా, శ్యామ్. సుజాత : కె. దుర్గా నాగేశ్వరరావు, రమేష్‌నాయుడు. కల్యాణ చక్రవర్తి : ఎం. ఎస్. కోటారెడ్డి, చక్రవర్తి. రామ్ రాబర్ట్ రహీమ్ : విజయనిర్మల, చక్రవర్తి. కొంటెమొగుడు—పెంకిపెళ్ళాం : కట్టా సుబ్బారావు, సత్యం. పున్నమినాగు : రాజశేఖర్, చక్రవర్తి. సుబ్బారాయుడు—సుబ్బలక్ష్మి : కె. హేమాంబరధరరావు, సత్యం. సినిమా పిచ్చోడు : వై. ఈశ్వరరెడ్డి, చక్రవర్తి. అల్లుడు పట్టిన భరతం : కె. విశ్వనాథ్, చక్రవర్తి. చుక్కల్లో చంద్రుడు : సి. ఎస్. రావు, ఎస్. రాజేశ్వరరావు. నన్నాయి అప్పన్న : దీపక్, జి. కె. వెంకటేశ్. బొమ్మల కొలువు : కొమ్మినేని, ఎస్. రాజేశ్వరరావు. కలియుగ రావణాసురుడు : బాపు, కె. వి. మహదేవన్. స్నేహమేరా జీవితం : బి. వి. ప్రసాద్, రోహిణీచంద్ర. రాజాధిరాజు : బాపు, కె. వి. మహదేవన్. సూపర్ మేన్ : వి. మధుసూదనరావు, చక్రవర్తి. చేసిన బాసలు : కె. ఎస్. ఆర్. దాస్, సత్యం. సిరిమల్లె నవ్వింది : విజయనిర్మల, కె. వి. మహదేవన్. గురు : ఐ. వి. శశి, ఇళయరాజా. మాయదారి కృష్ణుడు : ఆర్. త్యాగరాజన్, ఇళయరాజా. నిప్పులాంటి నిజం : కె. రాఘవేంద్రరావు, చక్రవర్తి. ధర్మచక్రం : దీపక్, సత్యం. సీతారాములు : దాసరి నారాయణరావు, సత్యం. నకిలీమనిషి : ఎస్. డి. లాల్, సత్యం. త్రిలోక సుందరి : సింగీతం శ్రీనివాసరావు, ఎం. ఎస్. విశ్వనాథం. దొంగలున్నారు జాగ్రత్త : బి. వి. ప్రసాద్, మహదేవన్. పొదరిల్లు : ఎం. ఎస్. కోటారెడ్డి, జె. వి. రాఘవులు. యువతరం కదిలింది : ధవళ సత్యం, టి. చలపతిరావు. రౌడీరాముడు—కొంటెకృష్ణుడు : కె. రాఘవేంద్రరావు, చక్రవర్తి. బెబ్బులి : వి. మధుసూదనరావు, జె. వి. రాఘవులు. గయ్యాళి గంగమ్మ : బీరం మస్తాన్‌రావు, చక్రవర్తి. రగిలే హృదయాలు : ఎం. మల్లికార్జునరావు, సత్యం. కోడళ్ళొస్తున్నారు జాగ్రత్త : కట్టా సుబ్బారావు, సత్యం. కేటుగాడు : దాసరి నారాయణరావు, కె. వి. మహదేవన్. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి మహాత్మ్యం : కె. కామేశ్వరరావు, ఎస్. రాజేశ్వరరావు. పసుపు పారాణి : దుర్గా నాగేశ్వరరావు, రమేష్‌నాయుడు.


గంగాధర్
విజయలలిత సమర్పించు
రాజా ఆర్ట్ ఎంటర్‌ప్రైజెస్
దేవుడు మావయ్య
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: కె. వాసు
నిర్మాతలు: దేవినేని వెంకట్రామయ్య, త్రినాథ్
సంగీతం: చక్రవర్తి
నిర్మాణ సారధ్యం: జి. రాజేంద్రప్రసాద్
అన్నపూర్ణ



'టాక్సీ డ్రైవర్'లో జయప్రద


1980లో చిత్రాలు

కిలాడి కృష్ణుడు : విజయనిర్మల, రమేష్‌బాబు. కాళి : ఐ. వి. శశి, ఇళయరాజా. తాతయ్య ప్రేమలీలలు : బి. వి. ప్రసాద్, రాజన్ — నాగేంద్ర. ధర్మం దారి తప్పితే : శ్రీనివాసరెడ్డి, ఎం. రంగారావు. పిల్ల జమీందార్ : సింగీతం శ్రీనివాసరావు, చక్రవర్తి. వంశవృక్షం : బాపు, కె. వి. మహదేవన్. లవ్ ఇన్ సింగపూర్ : ఓ. ఎస్. ఆర్., శంకర్ — గణేశ్. శాంతి : పి. వి. సత్యనారాయణ, కె. వి. మహదేవన్. గూటిలోని రామచిలుక : జి. రామమోహనరావు, చక్రవర్తి. బండోడు—గుండమ్మ : దాసరి నారాయణరావు, చక్రవర్తి. మదనమంజరి : బి. విఠలాచార్య, విజయా కృష్ణమూర్తి. రాముడు—పరశురాముడు : ఎం. ఎస్. గోపీనాథ్, సత్యం. రామాయణంలో పిడకలవేట : రాజాచంద్ర, సత్యం. హరే కృష్ణ హలో రాధ : శ్రీధర్, విజయభాస్కర్. గోపాలరావుగారి అమ్మాయి : కె. వాసు, చక్రవర్తి. మేనత్తకూతురు : కొమ్మినేని, చక్రవర్తి. మంగళగౌరి : గిరిధర్, చక్రవర్తి. ప్రేమతరంగాలు : ఎస్. పి. చిట్టిబాబు, చక్రవర్తి. సర్దార్ పాపారాయుడు : దాసరి నారాయణరావు, చక్రవర్తి. శుభోదయం : కె. విశ్వనాథ్, కె. వి. మహదేవన్. మా ఇంటి దేవత : బి. పద్మనాభం, మాస్టర్ వేణు. బంగారులక్ష్మి : ఆర్. త్యాగరాజన్, చక్రవర్తి. మొగుడు కావాలి : కట్టా సుబ్బారావు, జె. వి. రాఘవులు. సరదా రాముడు : కె. వాసు, చక్రవర్తి. స్వప్న : దాసరి నారాయణరావు, సత్యం. అమ్మాయి మొగుడు — మామకు యముడు : అమృతం, ఎం. ఎస్. విశ్వనాథం. గందరగోళం : సింగీతం శ్రీనివాసరావు, చక్రవర్తి. కుక్క : శివరాం ఆర్. కె., నిర్మల్‌కుమార్. సంధ్య : వి. కోదండరామిరెడ్డి, చక్రవర్తి. రక్తబంధం : ఆలూరు రవి, జి. కె. వెంకటేశ్. పెళ్ళిగోల : కట్టా సుబ్బారావు, సత్యం. మానవుడు — మహనీయుడు : పి. చంద్రశేఖరరెడ్డి, చక్రవర్తి. మోహనరాగం : వై. ఆర్. బాబు, మాస్టర్ వేణు. నాగమల్లి : దేవదాస్ కనకాల, రాజన్ — నాగేంద్ర. పసిడి మొగ్గలు : దుర్గా నాగేశ్వరరావు, ఇళయరాజా. తల్లి దీవెన : గోన విజయరత్నం, శంకర్. అల్లరి బావ : పి. సాంబశివరావు, రాజన్ — నాగేంద్ర. మూడుముళ్ళ బంధం : ముత్యాల సుబ్బయ్య, సత్యం. ఆడది గడప దాటితే : బి. ఎస్. నారాయణ, ఎం. బి. శ్రీనివాస్. మూగకు మాటొస్తే : వి. మధుసూదనరావు, చక్రవర్తి. బంగారు బావ : కట్టా సుబ్బారావు, సత్యం.

[సేకరణ : జి. వి. జి.]

[41వ పేజీ చూడండి]

'సంసారం—సంతానం'లో కీ.శే. కె.వి. చలం పాల్గొన్న దృశ్యం



దాసరి నారాయణరావు

నంగునూరు శ్రీనివాసరావు సమర్పించు



లక్ష్మీ ఫిలిమ్స్ కంబైన్స్

శ్రీవారి ముచ్చట్లు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: యస్. ఆర్. అనురాధాదేవి

సంగీతం: చక్రవర్తి కెమెరా: సెల్వరాజ్ ఎడిటింగ్: కృష్ణ ఆర్ట్: భాస్కరరాజు

పూర్ణ

గంగాధర్

కరివేపాకు జీవితం

చల రాధాకృష్ణశర్మ



"**క**రివేపాకు తెమ్మన్నకోరూ, ఏం మనిషో యేమిటో!"

ఇవి అనంతరామయ్య అర్ధాంగి మాటలు. ఆయన అప్పుడే బజారునుంచి కాయగూరలు తెచ్చి, ఆ సంచీ వంటింట్లో వుంచాడు. సంచీ కుమ్మరించి, ఆశాభంగం చెందిన ఆ యిల్లాలు తడుముకోకుండా చెప్పినవే పై మాటలు.

అరటికాయలు, బెండకాయలు... యిలా కింద కుమ్మరించిన కూరగాయల్లో నాలుగైదు రకాలున్నాయి. కొత్తిమేరకట్టలు కూడా వున్నాయి. అల్లం, పచ్చిమిరపకాయలూ వున్నాయి. కరివేపాకు తీసుకురావడం మరిచిపోయాడు అనంతరామయ్య!

"కరివేపాకు లేకపోతే రుచే లేదనుకోండి. ఒక్క వాక్యంలో తన నలభైయేళ్ల పాకశాస్త్ర పాండిత్యాన్ని, వృత్తి రహస్యాన్ని తెలియజేశాడు వంట బ్రాహ్మడు.

అనంతరామయ్య యేమీ మాట్లాడలేదు. కరివేపాకు కోసం ఎవరినో సైకిలుమీద బజారుకి

మూడు గుర్తులు

డా॥ పి. నారాయణరెడ్డి

1

ఆగిపోలేదు
ఆరిపోలేదు
అలిసిపోయావు నువ్వు.
ఎలా తెలిసిందా ?
తెలిసిందిలే నువ్వు వెనక్కి
తిరిగి చూసినప్పుడు.

2

వేడి పోలేదు
ఊడి పోలేదు
ఓడిపోయావు నువ్వు.
ఎలా తెలిసిందా ?
తెలిసిందిలే నువ్వు నన్ను
తెగ తిట్టేనప్పుడు.

3

తరిగిపోలేదు
ఒరిగిపోలేదు
తప్పుకున్నావు నువ్వు.
ఎలా తెలిసిందా ?
తెలిసిందిలే నువ్వు తీసిసి
తెగవేసినప్పుడు.


మిగిలిన తెల్లదనాలని మైమరపించే స్వచ్ఛమయిన
తెల్లదనం యిచ్చే స్కోర్—నీలం డిటర్జెంట్ బిళ్ల
ప్రకాశవంతమయిన తెలుపు. తెల్లని తెలుపు.
సాటిలేని తెలుపు! స్కోర్ నీలం డిటర్జెంట్ బిళ్ల
మీ దుస్తుల మురికిని పోగొట్టి వాటికి
పరిశుభ్రమయిన తెలుపుని యిస్తుంది.
స్కోర్ నీలం డిటర్జెంట్ బిళ్లతో ఎన్నో బట్టలు
వుతకవచ్చు, ఎంతో తెల్లగా, రంగు దుస్తులకి
కూడా మెరుపుతనం తెస్తుంది
విజయ సాధనలో
తళ తళ మెరిసే తెలుపు!
స్కోర్
నీలం డిటర్జెంట్ బిళ్ల
కేరళ స్టేట్ డిటర్జెంట్స్ & కెమికల్స్ లిడ్.
(ఒక ప్రభుత్వ సంస్థ)
LATEST
Score
BLUE DETERGENT CAKE
విజయ సాధనలో
తళ తళ మెరిసే తెలుపు!
FDS KSDC 3022A TEL

పంపించి, యితర పనుల్లో మునిగిపోయాడు.

కరివేపాకు కారణంగా వినిపించిన ఆ మాటలు అనంతరామయ్య కూతురు పార్వతి చెవుల్లో ఖంగు మన్నాయి. ఆమె తొలి సంతానానికి ఆ రోజు బారసాల. అందుకే యిల్లంతా కొంచెం హడావిడిగా వుంది; ముఖ్యంగా వంటింట్లో. ఇంతలో హాల్లోంచి దూసుకువచ్చిన మాటలు కూడా పార్వతి చెవుల్లో మారుమోగాయి.

"రేపట్నుంచీ బామ్మగారికి మాతో మాట్లాడే తీరికుండదు..."

"మనవడు బొద్దుగా తెల్లగా వున్నాడు..."

"మొహమూ ఆ కళ్లూ అంతా మీ అబ్బాయే..."

"రంగు మాత్రం మీదే."

"ఏం పేరు పెడుతున్నారు మనవడికి..."

"మీ మనవణ్ణి కూడా మీ అబ్బాయిలా ఇంజనీర్ని చెయ్యండి."

"ఇంజనీరుగా ఎందుకండి? డాక్టరయితే బావుంటుంది ..."

"అవునవును. అప్పుడు రెండు చేతులా సంపాదించవచ్చు ..."

ఇవన్నీ విని పార్వతి ఆశ్చర్యపోయింది.

మనవణ్ణి చూసి ఎంతగానో మురిసిపోయిందిపార్వతి అత్తగారు. మనవడు పుడితే బావుంటుందని మొదటి నుంచీ ఆవిడ అనుకుంది. అలాగే దేవుళ్లకూ మొక్కుకుంది. ఎలాగయితేనేం, ఆవిడ కోరిక నెరవేరింది.

అత్తగారి సంతోషం చూసి పార్వతీ సంతోషించింది. భర్త ముసిముసి నవ్వుల్ని చూసి మురిసిపోయింది ... కాని తాను ఎంత బాధ పడిందని! ... మాటవరసకైనా ఎవ్వరూ ఆ సంగతి అడగరే ...

అసలు నెల తప్పినప్పట్నుంచీ పార్వతి ఆరోగ్యం అంత తృప్తికరంగా లేకపోయింది. ఏడో నెలలో పుట్టింటికి వచ్చింది. కంటికి రెప్పలా చూసుకునే తల్లి మరింత జాగ్రత్తగా ఆమెను చూడసాగింది. ఉన్నంతలో లోపం చెయ్యకూడదనుకున్న తండ్రి మందు మాకులు కొని తీసుకురావడంలో ముందు వెనకలు చూడలేదు.

తనవల్ల ఎంత ఖర్చవుతోందో యేమిటో! అనుకునేది అప్పుడప్పుడు పార్వతి మనస్సులో. కాని ఆడపిల్ల తండ్రికి యిది తప్పదు! ఉన్నా లేకున్నా ఆ సమయంలో ఉన్నట్టుగానే ప్రవర్తించాలి ... నెలాఖరున ఏ వుద్యోగస్థుని చేతిలో డబ్బుంటుందని, అదృష్టవంతులు కొందరి దగ్గర తప్ప.

అనంతరామయ్యకు ఏదో ఆఫీసులో వుద్యోగం. నాలుగంకెల జీతం. కాని యింటిలో మట్టి పొయ్యి! ఆయన పెద్దకొడుకు బి. యస్సి. పాసయ్యాడు; ఉద్యోగం కోసం వెతుకుతున్నాడు. అప్లికేషన్లకింద సొమ్ము వ్యయమవుతోంది; సరిఅయింది కాకపోయినా అసలు ఉద్యోగమంటూ యేదీ రాలేదు. రెండో సంతానం పార్వతి. తన తాహతుకి మించి ఆమె పెళ్లి జరిపించాడు. మూడోది కూడా ఆడపిల్లే; చదువుకుంటోంది. ఆఖరి సంతానం మగపిల్లవాడు; ఎనిమిదేళ్లవాడు. ఇంకా మాటలు రాలేదు. ఆ విషయంగా ఆయన సంప్రతించని డాక్టరు లేదు; సందర్శించని బాబా లేదు. అనంతరామయ్యకు

కరివేపాకు జీవితం

మాత్రం మనశ్శాంతి లోపించింది ...

ప్రసవ సమయంలో చాలా మందిలా పార్వతి బాధపడకపోయినా సుఖప్రసవం మాత్రం కాదు. ప్రైవేటు నర్సింగు హోములో చేర్పించిన యేడెనిమిది గంటల్లో ఆమెకు పురుడు వచ్చింది; ఎండంటి శిశువుని కన్నది.

నర్సింగు హోముకి వెళ్లిన వెంటనే ఆమెకు గది దొరకలేదు. అందువల్ల హాల్లో అరగంటసేపు కూర్చోవలసి వచ్చింది. ఆ అరగంటలోనూ సాటి స్త్రీల మనః ప్రవృత్తిని తెలుసుకోగలిగింది, వాళ్ల సంభాషణలు విని.

ఉన్నవాడి పండుగ

అన్నపూర్ణవంటి ఆంధ్రలో
ఆకలని అల్లాడే అమాయకులు
ఆశల ఆలయ నిర్మాణం కోసం
కథలు వింటూ కలలు కంటూ
నిరాశ నిస్పృహలమధ్య
జీవనపోరాటం సాగిస్తున్నవేళ
పండగ వచ్చింది పెద్ద పండగ వచ్చింది
అతివృష్టి అనావృష్టి
అన్యాయం అరాచకం
దౌర్జన్యం దౌర్భాగ్యం
హత్యలు ఆత్మహత్యలు
ప్రమాదాలు ప్రదర్శనాలు
మతకల్లోలాలు మానభంగాలు
దేశం దశదిశలా వెర్రెత్తి
వీరవిహారం చేస్తున్నవేళ
పండగ వచ్చింది పెద్ద పండగ వచ్చింది
పెద్దోడికి పేరు తెచ్చి
పేదోడి పరువుతీసి
పరుగు పరుగున పారిపోయింది
అందుకే అది
ఉన్నవాడికి పండుగ
లేనివాడికి దండుగ

"శ్రీవాణి"

"ఏం పిన్నిగారూ ... మీ కోడలికి పురుడొచ్చిందా?"

"ఆ ... మళ్లీ ఆడపిల్ల ..."

"అయితే ఖర్చులో పడ్డారన్నమాటే ..."

"ఆడపిల్లయితే ఖర్చనుకుంటాంగని, మగపిల్లలకి మాత్రం ఖర్చు పెట్టక్కర్లేదూ ... మా మనవడికి ఒకటో క్లాసులో సీటు దొరకలేదు... చివరికి విసిగెత్తిపోయి, మా వారు సొంతంగా బడి పెడితే బావుంటుందనుకున్నారు ..."

"ఆడపిల్లలకి చదువులు అఖ్ఖర్లేదనా మీ అభిప్రాయం?"

"ఎందుకు చెప్పండి, అదో దండగ ..."

"చదువులు చదివి మాత్రం ఏం లాభం లెండి ... ఉద్యోగాలు సద్యోగాలు దొరుకుతున్నాయి కనకనా?"

"మీరెన్ని చెప్పండి ... ఈ రోజుల్లో ఆడపిల్లలైనా, మగపిల్లలైనా ... అందరికీ చదువు చెప్పించవలసిందే."

"ఒక విధంగా చూస్తే ఆడపిల్లలే నయ మనుకోండి ... వాళ్లకి తలిదండ్రులంటే ప్రేమా, జాలీ వుంటాయి ... మగపిల్లలు మరీ కటికవాళ్లుగా తయారవుతున్నారు."

"ఎన్ని చెప్పండి, ముసలితనంలో పోషించేవాళ్లు మగపిల్లలే కదండీ ..."

"ఆ రోజులు పొయ్యాయి. ఎవరి సంసారాన్ని వాళ్లు దిద్దుకుంటే అదే మనల్ని పోషించినంత..."

స్త్రీలు కొందరు ఆడపిల్లలంటే చిన్నచూపు చూడడం చూసి పార్వతి బాధపడింది. ఆ బాధ ముందు ప్రసవవేదన అంత బాధనిపించలేదు. స్త్రీయే స్త్రీని ప్రత్యక్షంగానో పరోక్షంగానో పరిహసించడం అవమానకరం అనుకుంది. వయస్సు పైబడేకొద్దీ తానూ అలాగే ప్రవర్తిస్తుందేమో... పార్వతి మనస్సు చివుక్కుమంది.

డాక్టరమ్మ పార్వతిని చూడడానికి గదిలోకి వచ్చింది. ఆమెను చూసీ చూడగానే 'త్వరలో పురుడు రావచ్చు.' అంది సంతోషంతో. ఆవిడ అరవై వసంతాలు చూసిన అదృష్టవంతురాలు!

"నిజంగానా..." పార్వతి తల్లి ముఖం సంతోషంతో విప్పారింది. "ఎవరో ఒకరు... సుఖంగా ప్రసవిస్తే చాలు." అంది. అంత సంతోషం ఆమె ముఖంలో ఈమధ్య ఎన్నడూ కనిపించలేదు.

అప్పుడనుకుంది పార్వతి మనస్సులో, ఆడపిల్ల పుడితే బావుంటుందని.

ఆ రోజు బారసాల బాగ జరిగింది. ఎక్కువ మంది రాకపోయినా, ముఖ్యులంతా వచ్చారు.

వంట అద్భుతంగా వుందని అందరూ తెగ మెచ్చుకున్నారు. కొందరికి అరటికాయ కూర బాగా నచ్చింది. కొందరికి ముక్కల పులుసు నచ్చినంతగా మరేదీ నచ్చలేదు. మొత్తంమీద అందరూ తృప్తిగా భోజనం చేశారు.

అప్పుడు మళ్లీ పార్వతి మనస్సు పొద్దున వంటింట్లో జరిగిన కరివేపాకు సంభాషణమీదికి మళ్లింది. అంతా వంటను మెచ్చుకున్నారేగాని కరివేపాకుని ఎవ్వరూ తలవలేదు. అయితే మరి కరివేపాకు గతి... పారేయక తప్పదు.


ఎందుకో ఉన్నట్టుండి అనిపించింది పార్వతికి, తన జీవితం... తనలాంటి స్త్రీ జీవితం... కరివేపాకు కాకూడదని. తాను సంతానం కన్నది. నలుగురూ సంతోషించారు... కాని తాను పడిన బాధను ఎవ్వరూ అనుకోలేదు... స్త్రీల సమస్యలు పార్వతి మనస్సులో సుళ్లు తిరగసాగాయి.

వంటింట్లోంచి పార్వతి తల్లి అంటున్న మాటలు వినవస్తున్నాయి –

"కరివేపాకునలా ఎవరైనా పారేసుకుంటార్లా? గిన్నెలో పెట్టి మూత పెడితే, వాడిపోకుండా వుంటుంది..."

కొంతసేపయిన తర్వాత –

"అదేమిటే పార్వతి! పిల్లవాడలా యేడుస్తుంటే, బెల్లం కొట్టిన రాయిలా కూర్చున్నావ్?" అప్పుడే వంటింట్లోంచి వచ్చిన తల్లి మాటలు విని పార్వతి కళ్లు తెరిచింది.



సినిమా

టాక్సీ డ్రయివర్

కాలేజీ గ్రౌండ్ ...

రాజ్యం (జయ) ఓ ఇంగ్లీషు పుస్తకం చదువుతోంది. దాని అట్టమీద అబ్రహాంలింకన్ బొమ్మ ఉంది. జయ (జయప్రద) వస్తూ, "ఏమిటే, ఒంటరిగా కూర్చొని లెనిన్ బుక్ చదువుతున్నావ్?" అంది.

"ఇది మా అన్నయ్యకి ఫేవరిట్ బుక్. స్వయం కృషిమీద అభివృద్ధిలోకి వచ్చిన లెనిన్‌లాంటి వాళ్ళంటే చాలా అభిమానం," అంది రాజ్యం.

"అంటే, మీ అన్నయ్య స్వయం కృషిమీద ఆధారపడ్డాడా? ఏం చదువుకున్నాడు?"

"బి. కాం ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడు."

"ఏం పని చేస్తున్నాడు?"

"టాక్సీ డ్రయివర్."

"బి. కామ్ పాసయిన వ్యక్తి టాక్సీ డ్రయివర్‌గా పని చేస్తున్నాడా? వింతగా ఉందే! మీ అన్నయ్య హాబీస్ ఏమిటి?"

"అన్యాయాన్ని ఎదిరించడం. అందాన్ని ఆరాధించడం ..."

" — అమ్మాయిల్ని ఏడ్పించడం."

"అదేం లేదు. అలా ఏడిపించే వెధవల్ని ఏ కీలుకా కీలు విరగ్గొట్టి బుద్ధి చెప్పటం మాత్రం ఉంది."

"అంటే, స్టంట్ హీరో అన్నమాట! మరి, ఇన్ని మంచి గుణాలున్న మనిషి ఎందుకిలా టాక్సీ డ్రైవర్‌గా బతుకుతున్నట్టూ అని?"

"చెప్పానుగా మా అన్నయ్య ఒక స్వతంత్ర జీవి అని. ధనమదంతో విర్రవీగే గొప్పింటి వారంటే ఎంతో ద్వేషిస్తాడు. అలాగే లంచాలిచ్చి ఉద్యోగం సంపాదించడాన్నీ అసహ్యించుకుంటాడు. అందుకే ఏ గొడవా లేకుండా బాంక్ నించి లోన్ తీసుకొని స్వతంత్రంగా ఓ టాక్సీ నడుపుతున్నాడు."

పేజీలు తిరగేస్తూంటే పుస్తకంలోంచి కింద పడ్డ రాజా (కృష్ణంరాజు) ఫోటోను అందుకుంటూ, "ఇతనేనా మీ అన్నయ్య? హి సీమ్స్ టు బి ఎ వెరీ ఇంటరెస్టింగ్ పర్సన్," అంటున్నప్పుడు జయ ముఖం వికసించింది.

జి. ఆర్. కె. రాజా నిర్మించే "టాక్సీ డ్రయివర్" చిత్రానికి ఎస్. పి. చిట్టిబాబు దర్శకుడు. ★

హేమంతలక్ష్మి

హేమంతలక్ష్మి హేవాకాలతో
శ్రీమంతాలను తెచ్చిన రోజిది.

ప్రొద్దు తెలీని ముద్దు దంపతులు
సుద్దులతో సీతువును జయించిన రోజిది.


చేమంతి పూబంతులు తమ లాస్యాలతో
విరిసిన కన్నెల హాసాల్లాగున్న రోజిది.

హరిలోరంగ హరి అన్న సాతానిజియ్యరు
నాదం వేద నాదమై రవళించిన రోజిది.

రంగారు ముంగారు రంగవల్లులు
ముసలందల సొగసుల ప్రతీకలైన రోజిది.

ఇన్ని రోజుల మోజుల హేమంతలక్ష్మికి
ఇనుమిక్కిలిగా స్వాగతమిద్దాం.
ఎన్నో వేడుకలిప్పుడు చేద్దాం.

"సుచంద్ర"





ప్రచారంలో ప్రథమస్థానం

వార్తల సేకరణలో ప్రథమస్థానం

పాఠకుల ఆదరణలో ప్రథమస్థానం

జ్యోతిచిత్ర

కనివినీ ఎరుగని
రీతిలో
కమనీయమైన
వార్తలతో
కన్నుల కింపైన వర్ణ
చిత్రాలతో
కవ్వించి నవ్వించే
సెట్సుపై కబుర్లతో
ముచ్చట గొలిపే
తారల ముచ్చట్లతో
ఇంటింటా
తారాతోరణంగా
వెలువడుతున్న



అనన్య ప్రచారం కలిగిన తెలుగు సినీ వారపత్రిక!

madhav

ఫాలాక్షుని డైరీ

అతి తెలివి !

మొహరం పండుగ నాడు సికిందరాబాదులో- వో ఆరుగురు విద్యార్థులు అంధులుగా నటిస్తూ పెంచక్కా ఆడవారున్న గుంపులో దూరి వాళ్ళను ంటూ పూసుకుంటూ తిరుగుతూ, అంతతో సంతృప్తి పడక , నెమ్మదిగా అసభ్యకరమైన అర్థాలొచ్చే పాటలు పాడనారంభించారట. దాంతో ఆడంగులకు అనుమానమొచ్చి పోలీసులకు తెలియజేస్తే వాళ్ళొచ్చి ఆ ఆరుగుర్ని అరెస్టు చేశారట.

నేరస్థులకు అండ ?

రాజకీయ వేత్తల అనుగ్రహాలు, అండదండలు వున్నంత కాలమూ నేరస్తులను పట్టుకోడం తేలిక కాదని, యీ నాటి నేరస్థులకు రాజకీయవేత్తల అండదండలు పుష్కలంగా వుంటున్నాయనీ, అందుకే నేరాలను తగ్గించడమయినా కుదరడం లేదని బీహార్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అన్నారట. ఇట్స్ ట్రూ!

పాముల దొంగ !

మద్రాసు గిండిపార్కులో పాముల విభాగం ఉన్నది. ఇందులో అపురూపమైన సర్పాలు ఉన్నాయి. ఈ విభాగం వాచ్‌మన్ సోల్‌మన్ ఇంటిని అనుమానంమీద వన్యప్రాణ అధికారులు సోదా చేస్తే యింట్లో ఏమీ దొరకలేదట. అనుమానం వ్యర్థమయిందేమిటా అని పెరట్లోకివెళ్ళిచూస్తే అక్కడ రెండు తొట్టెలున్నాయట. వాటి మూతలు తీసి చూస్తే లోపల కులకులమని కొన్ని వందల పాములున్నాయట. ఏడడుగులు, అయిదడుగులలోతున్నయీ తొట్టెలలో మొత్తం రెండు వందల అనేక రకాల పాములను సోల్‌మన్ దాచాడట. ఈ పాములను విదేశీయులకు అమ్మజూపుతున్నాడటాతను.

హీరో అయిన హెయిర్ డ్రస్సర్ !

బెంగాలీ విఖ్యాత నటుడు ఉత్తమ్ కుమార్ చనిపోయే నాటికి చాలా సినిమాలు ఆయన సగం సగం నటించినవి వున్నాయట. ఈ సినిమాలనేం చేయాలో తోచక, మళ్ళీ చేయడానికి ఆర్థికసోమత లేక అవస్థ పడే వారికో ఆశాకిరణం కనబడిందట. బొంబాయి తాజమహల్ హొటలులో హెయిర్ డ్రస్సరు గా వున్న 38 ఏళ్ళ హకీమ్ కిర్మానీ అనే అతను దాదాపు ఉత్తమ్‌కుమార్‌లానే వుంటాడని అనుమానించి, నిర్ధారణ చేసుకోడానికి ఉత్తమ్‌కు మేకప్ చేసిన ఆయనకు చూపించితే ఆయనా ఒప్పుకున్నారట. ఆనక ఆ హెయిర్ డ్రస్సర్‌కు మేకప్ చేసి పోటోలు తీసి తృప్తిపడ్డారట. అతను తన మొదటి సినిమాలో షర్మిలా టాగూరు కథా నాయకిట. రెండో సినిమా దేశ్ ప్రేమిలో అతను అమితాబ్‌బచ్చన్‌తోను, శతృఘ్నసిన్హాతోనూ నటిస్తున్నాడట. అయినా నేను నా కత్తెరను, నా వృత్తినీ వదిలేది లేదు అన్నాడట తను.

జపాన్ పై చేయి !

గడియారమంటేనే స్విట్జర్లాండ్ అని అనుకొనే రోజులు పోయాయట. స్విస్ వాచీలకి ఇపుడు గిరాకీ తగ్గి, జపాన్ వాచీలకు పెరుగుతోందట. వాచీలు కొనుక్కొనేవారు స్విస్ వాచి అని గాక జపాన్ వాచి అని అడుగుతున్నారట— మరి హెచ్చెప్పిటియో !!

ఆరుగుర్ని చేసిన హనీమూన్ !

కాలిఫోర్నియాలో సెక్రామెంటోకు చెందిన జార్జి సెకర్నీ అనే ఆయన 1966లో వివాహం చేసుకున్నాడట. పెళ్ళినాడు ప్రపంచ దేశాలన్నీ హనీమూన్ ట్రిప్పులో చూదాం అని అతను తన భార్యకు మాట ఇచ్చాడట. తత్ఫలితంగా ఆరేళ్ళకాలం పన్నెండు వేల మైళ్ళ [మైళ్ళకెన్ని రూపాయలు ?] ఖర్చుతో తన మాట నెరవేర్చుకొన్నాడట. ఈ ఆరేళ్ళ హనీమూన్ ట్రిప్పులో వారికి రష్యాలో కవలపిల్లలు కలిగారట. చైనాలో ఒక పిల్లాడు పుట్టాడట. బ్రెజిలులో వో అమ్మాయి పుట్టిందిట. ఇద్దరుగా స్వదేశం వదిలిన వీరు ఆరుగురుగా ఆరేళ్ళ తరువాత స్వదేశం చేరారట.

సైకిల్ పై ప్రపంచ పర్యటన !

భారతదేశానికి చెందిన జె. కృష్ణ అనే అతను సైకిలుమీద ప్రపంచ పర్యటన ప్రారంభించి యిండోపా అంతా తిరిగి, ఫ్రాన్స్, బెల్జియం, హాలెండ్ పశ్చిమజర్మనీ, డెన్మార్కు, స్వీడన్, ఫిన్లండ్ దేశాలన్నీ దర్శించి ఏడు వేల కిలో మీటర్ల ప్రయాణంచేసిబెర్లిన్ చేరుకున్నాడట. ఇతనికి పద్దెనిమిది సంవత్సరాలేనట— ఇప్పుడెన్నేళ్ళో !!

ఇంగ్లండు కోర్టులో భారత న్యాయవాది !

ఇంగ్లండు న్యాయస్థానంలో బ్రిటిష్‌రాణి స్వయాన మోటాసింగ్ అనే భారతీయుణ్ణి న్యాయవాదిగా నియోగించిందట ఇంగ్లండ్ న్యాయ స్థాన సంప్రదాయం ప్రకారం విగ్గు పెట్టుకోకుండా తనకులసాంప్రదాయంప్రకారం తలపాగాతో మోటా సింగ్ న్యాయస్థానంలో ప్రవేశించారట. ●

రహస్యంగా ఆనందించడం ఆమె హాబీ. ఇంట్లో పనివాళ్ళతోనే ఆమె కాలక్షేపం. ఇలాంటి ఉత్తమ ఇల్లాలి ఉసురు పోసుకుంటున్న అనసూయ నేం చేస్తే పాపం ?

పోనీలెమ్మనుకోడాని కిదేమైనా చిన్న విషయమా?

కన్నబిడ్డకంటె మిన్నగా పెంచింది వాణ్ణి! కలనైన జీతగాడిగా తలచిందా వాణ్ణి !

కాదూ కూడదనుకుంటే, యీ బోడిగాడి స్థానంలో కో — అంటే కోటిమంది. ఈ దేశంలో కూటికిలేని వాళ్ళెంతమంది !

కానీ ఆమె ఆంతర్యం వేరు. వాడి జీతం డబ్బును వడ్డీల కింపట్లో పొదిగి, పెద్ద మొత్తంచేసి, తన చేతులమీదుగా ఒకింటివాణ్ణి చెయ్యాలన్నదే ఆమె తపన.

'తపనకాదు; తపస్సు. పెళ్ళి పేరుతో

శాస్త్రి

(18వ పేజీ తరువాయి)

మరో వాలుగేళ్ళు లాగిస్తుంది. ఆ పైన ఏ బిచ్చగత్తెనో తెచ్చి వాడికి ముడేస్తుంది. వీణ్ణి వంటకీ, దాన్ని అంట్లకీ శాశ్వతంగా బిగిస్తుంది. తెలివంటే భ్రమరాంబ గారిదే' అంటూ చాటుమాటుగా ఆక్షేపించినవాళ్ళు లేకపోలేదు.

వాళ్ళంతా అసూయ కాటుతిన్న వాళ్ళేనని భ్రమరాంబగారి అభిప్రాయం.

ఇలాంటి చవకబారు నిందలకు చలించే రకంకాదు భ్రమరాంబ.

కానీ, వాడు చలించాడే !

అప్పుడప్పుడు ఆర్థిక వ్యవహారాలలో కూడ భర్తకు చక్కని సలహాలిచ్చే భ్రమరాంబగారు అఫ్టరాల్ వంటవాడి సమస్యను పరిష్కరించుకోలేకపోతే 'మహిళారత్న' బిరుదును పరిత్యజించక తప్పదు.


అంచేత... ...

'అసలు నీకు డబ్బెందుకురా చిన్నా ?' — అన్నది ఆప్యాయంగా.

'చిన్న టీ స్టాలు పెట్టుకుందామని' — సిగ్గుపడుతూ చెప్పేడు. అప్పుడనుకుంది భ్రమరాంబ — అసూయ, వాడి ఆయువు పట్టునే కాటేసిందని. వెంటనే ప్రథమ చికిత్సకు ఉపక్రమించి—

'అయ్యగారొచ్చేదాక ఆగలేకపోతే, నీకు డబ్బే ప్రధానమైతే, ఇదిగో దీన్ని తీసికెళ్ళి అంగట్లో అమ్ముకోరా' అంటూ విసురుగా మెడలోంచి హారంతీసి, వాడిచేతిలో పెట్టింది.

కొన్ని క్షణాలపాటు నిశ్చేష్టుడై హారాన్ని



అమ్మగారి పాదాలముందు వదలి, వంటగదిలోకి వెళ్ళిపోయేడు.

ఆ రాత్రి వాడికి అన్నం తినాలనిపించ లేదు. అమ్మగారు హెచ్చరించనూ లేదు. మన సంతా అల్లకల్లోలమై వుంది. చెమ్మగిల్లిన అమ్మగారి కళ్ళే, వాడి కళ్ళకు కనిపిస్తు న్నాయి. నేరం చేసిన వాడిలా క్రుంగిపోయి, గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.

*　　　*　　　*

కళ్ళు తెరిచేడు. ఇంజక్షన్ ఇచ్చిన నర్సు వెళ్ళిపోతూ 'గంటకోసారి మందివ్వండి. మీ అబ్బాయికేం ఫర్వాలేదు' అంటోంది. తనకు సేవచేస్తున్న తల్లెవరా— అని, తల తిప్పి చూసేడు. సాక్షాత్తూ అమ్మగారు.

గుండె చెరువయ్యేలా ఏడ్చాడు.

'ఆసుపత్రిలో ఏడవకూడదు చిన్నా...' అంటూ తల నిమిరింది.

వెధవ టిఫిన్లు కోసం దేవత లాంటి అమ్మగారికి దూరంగా వెళ్లాలనుకోవడం ఎంత పాపమో తెలిసొచ్చింది వాడికి.

ఇంతలో మళ్ళీ నర్సొచ్చింది. మరో ఇంజక్షన్ ఇవ్వడానికి సిద్ధమైంది. సూది మందంటే వాడికి చచ్చేంత భయం. సూది గుచ్చుకుంది.

*　　　*　　　*

ఉలిక్కిపడి లేచాడు. కలలోని దృశ్యాన్ని కళ్లలో నెమరేసుకున్నాడు.

నిజంగానే తనకేదైనా ప్రమాదం జరిగితే? ఆస్పత్రిలో చేరవలసినంత జబ్బు చేస్తే? పక్కింటి అనసూయ సేవచేస్తుందా! టి

శాస్తి

ఫిన్లు మందులు కొనిపెడుతుందా! అమ్మ గారి నీడలోనే నిలకడగా ఉండడం మేలు.

ఈ నిర్ణయానికి వచ్చాక హాయిగా నిద్ర పట్టింది వాడికి.

*　　　*　　　*

కాస్త ఆలస్యంగా నిద్ర లేచిన వాడికి ఆదరంగా సంచిని అందించి కూరగాయల మార్కెట్టుకు పంపింది భ్రమరాంబ. వెంటనే ఎవరికో ఫోన్ చేసింది.

ఈలవేస్తూ మార్కెట్లోకి అడుగు వేయ బోతున్న వాణ్ణి, రెండు పోలీసు సైకిళ్ళు అడ్డగించి, స్టేషనుకు లాక్కెళ్ళేయి.

వాడి సంచిలో ఎస్. ఐ. గారికి బంగారు గొలుసు దొరికింది.

అప్పట్నుంచి భ్రమరాంబగారి భాషలో వాడి పేరు దొంగ సచ్చినోడు.

ఇదిగో యీ ఘట్టంలోకూడ భ్రమరాంబ గారు తమ గొప్పతనాన్ని చాటుకున్నారు. ఎంత దొంగ సచ్చినోడైనా తన బిడ్డలా పెరిగేడు కాబట్టిన్నీ, వాడి మీద వాత్సల్యం పూర్తిగా ఖర్చైపోలేదు కాబట్టిన్నీ, కేసును ఉపసంహరించుకున్నట్టు లోకానికి చాటింది.

ఇది విన్న క్లబ్బు మెంబర్లు ఆమె జాలి గుండెను, మాతృహృదయాన్ని వేనోళ్ళ శ్లాఘించారు. మరికొందరేమో సత్తెకాలం మనిషన్నారు.

అనసూయ మాత్రం అదోలా నవ్వేసింది.

నవ్వితే నవ్వింది—దొంగ సచ్చినోణ్ణి చేరదీస్తుందా!


తీస్తే తీసింది—వాడి ద్వారా రత్తాలు మీద వలేస్తుందా!


*　　　*　　　*

రత్తాల్ని ఆరేళ్ల వయసులోనే భ్రమరాంబ గారు దత్తత చేసుకున్నారు.


కేవలం ఒక్క వాగ్దానంతో ఒక నిండు ప్రాణాన్ని రక్షించిన ఘనత ఆమెకే చెందింది.

'సుబ్బులూ! దాని భవిష్యత్తు గురించి నువ్వు బెంగెట్టుకోక. అది నీ కూతురు కాదిక





ముత్యములవలె మెరిసే పళ్లకోసం
పేస్టువలె నురగవచ్చు......
ఫ్యామిలి
టూత్ పౌడర్
Family
TOOTH POWDER
SRI RAMA INDUSTRIES GUNTUR-522001
CAN BE USED WITH BRUSH ALSO
FAMILY
TOOTH POWDER
Mfrs.
SRI RAMA INDUSTRIES
GUNTUR 522001
తయారుచేయువారు:
శ్రీరామ ఇండస్ట్రీస్. గుంటూరు-1
స్టాకిస్టులు
కావలెను
ESWAR.GNT. Bachi
తిరిగి వాడుకొనుటకు వీలైన ఆకర్షణీయమైన కన్టైనరు



Highly absorbent
hygienic and
comfortable
truly
feminine
సులభ పద్ధతిలో వుపయోగానికి
ఆరోగ్యసూత్రమైన పరిశుభ్రతకి
సుఖప్రదమైన అనుభూతికి
సున్నితమైనవి. స్త్రీలకు శ్రేష్ఠమైనవి.
10 NAPKINS WITH FREE BELT
Vanita
HIGHLY ABSORBENT
HYGIENIC AND
COMFORTABLE
TRULY FEMININE
Vanita
SANITARY NAPKINS
MARKETED BY REAL CHEMISTS VIJAYAWADA
వనిత
శానిటరీ నాప్‌కిన్స్
ఋతు సమయములో వాడుటకు
papub • Bachi
నన్ను మీకు పరిచయం చేస్తున్నవారు:
రియల్ కెమిస్ట్స్, విజయవాడ.

శాస్త్రి

నా కూతురు. తగిన మొగుణ్ణి వెదికి కట్టి దాన్ని చేసే పూచీ నాది" అని, ఇదేళ్ళనాడు అమ్మగారిచ్చిన మాటే, రత్తాలు తల్లికి టానిక్కైంది

తల్లినీ, బిడ్డనీ గాలికి వదిలేసి, ఎవత్తెనో లేవదీసుకుపోయిన మొగుణ్ని తల్చుకుంటూ చిక్కి శల్యమైన సుబ్బుల్ని ఆ విధంగా కాపాడింది భ్రమరాంబ

కూతుర్ని మొద్దని కొట్టినప్పుడల్లా సుబ్బులుకు అమ్మగారి పాతచీరలూ, జాకెట్లూ కానుకలుగా లభించేవి

చిన్నవయసులోనే రత్తాలు వినిమంతరాలైందీ అంటే, అదంతా భ్రమరాంబగారి చలవే. అమ్మగారి కాళ్ళు పట్టటం, అయ్యగారి బూట్లు తుడవటం, అంట్లు తోమటంతో అరితేరింది రత్తాలు.

ఐతే- ఏం లాభం?

దొంగవచ్చినోడి సహవాస దోషం రత్తాలుకు సోకిందన్న నమ్మకంతో వదిపోయింది భ్రమరాంబ ఆ నమ్మకానికి ఆమెకి కారణం లేకపోలేదు.

దొంగవచ్చినోడి కథ ముగింపును చెప్పలార్ని విన్న సుబ్బులు మళ్ళీ జబ్బు పడింది

అలనాటి పాత వాగ్దానంతోనే సుబ్బి జబ్బుకు చికిత్స చేయబోయింది భ్రమరాంబ.

డాక్టరు హస్తవాసిమీద రోగికి విశ్వాసం లేకపోతే, ఎంత గొప్ప చికిత్సయినా ఫెయిల్ కాక తప్పదు కదా!

అంచేత .. ఐదో పదో చేతిలో పెట్టి ధర్మాసుపత్రికి దారి చెప్పింది.

ధర్మాసుపత్రికీ, వేటిబీరకాయకీ, భ్రమరాంబగారి హృదయానికీ తేడా ఏముందిగనక?

కనక—సుబ్బిజబ్బు సరా మామూలే!

తన కూతుర్ని వెంట పంపితే, కొంతకాలం సేవ చేయించుకుని కోలుకుంటానంది సుబ్బులు.

కొన్ని సమయాల్లో కోపం వచ్చినా, తేలిగ్గా నవ్వగలగడం భ్రమరాంబగారి ప్రత్యేకత.

అంచేత అదోలా నవ్వి— "పాపం...పసిపిల్లను. దాన్ని వేగిలేవగానే, ఎలాగో తంటాలుపడు" అన్నది.

సుబ్బులు మొండికేసింది.

ఈ మొండి జబ్బు ముదిరేలా అన్నిందో భ్రమరాంబ గారికి ముందుగా తెలుసు.

సుబ్బులూ వాళ్లది అనసూయగారి అమ్మగారి ఊళ్లేనని, దొంగసచ్చినోడి కథను సుబ్బులుకు చెప్పి తెచ్చుగొట్టింది అదేనని తెలిసినా— ఏమీ ఎరుగనట్లు నటించడంలో ఏదో కిటుకుంది

'సరేనే సుబ్బీ! అలాగే రత్నాల్ని తీసికెళ్ళు కానీ ఇవాళకాదు వచ్చే శుక్రవారం మనింట్లో డిన్నరు. తప్పక నువ్వూ రావాలి. దానికిన్నా శ్రీంగారో ఇచ్చి పంపుతాను'— అన్నది భ్రమరాంబ.

అదిగో ఆ రోజు రానే వచ్చింది.

* * *

ఆర్డరిచ్చిన ఫస్ట్‌క్లాస్ హోటల్నుంచి పదార్థాలతో వ్యాన్ వచ్చేసింది. అతిథులు ఒక్కొక్కరే దిగుతున్నారు. కార్లు, స్కూటర్లు, రిక్షాలు ఒకటే సందడి భ్రమరాంబ అతిథులకు స్వాగతం పలుకుతూనే రత్నాల్ని ముస్తాబు చేస్తోంది. ఆ ప్రేమాభిమానాలను చూస్తుంటే సుబ్బులుకు మతి పోతోంది.

ఆహ్వానాలందిన ఇరుగు పొరుగు నుండి ఒక్క పురుగూ రాలేదు. వాళ్లందరూ మధ్య తరగతి వాళ్ళు. బఫే గురించి భర్తలు చెపుతుంటేనే భయపడేవాళ్లు. బొచ్చెలు పట్టుకుని క్యూలో నిలబడి కూడా తన్నుకు తినాలంటే సిగ్గెయ్యదూ? అనేవాళ్లు.

ఈ విషయంలో అనసూయకు మినహాయింపు ఇవ్వక తప్పదు. ఎక్కడికక్కడ నిజ్జమ్మి రాగల విద్యావంతురాలామె

అనసూయతో కరచాలనం చేసి మరీ స్వాగతం పలికింది భ్రమరాంబ

'ఒసే మొద్దూ! అంటని మేడమీదికి తీసికెళ్ళు' అని, రత్నాల్ని పురమాయించి, సుబ్బుల్ని హాల్లోకి తీసికెళ్లింది.

* * *

బఫేకిముందు పలువురు భ్రమరాంబను అభినందిస్తూ ప్రసంగించారు.

భ్రమరాంబగారు కృతజ్ఞతాంజలి ఘటిస్తూ— తన గొప్పతనాన్ని మరోసారి చాటుకున్నారు.

'ఈ అభినందన సభను వీడ్కోలు సభగా మార్చడానికి మీ అనుమతిని కోరుతున్నాను. నా బిడ్డలాంటి రత్నాలు ఈ రాత్రికే తన తల్లితో వూరెళ్ళిపోతోంది' అని ప్రకటించి భారమైన హృదయంతో నుర్చీలో కూలబడి రత్నాల్ని దగ్గరకు తీసుకుంది.

గాజుల చేతులు చప్పట్లు కొట్టాయి. కొన్ని నోళ్లు భ్రమరాంబగారి మాతృ హృదయానికి జేజేలు చెప్పాయి.

వంటవాడి మీద 'దొంగ' ముద్ర వేసి, జీతం ఎగ్గొట్టిన మహాతల్లి, పసిపిల్లకు వీడ్కోలు పలకటంతో అనసూయ ఆలోచనలో పడింది.

అభాగ్యులను ఆశల పంజరంలో బంధించి, వారిచేత వెట్టిచాకిరి చేయించి, ప్రతిఫలం ముట్టజెప్పకపోగా, అవమానించి పంపటంలో ఆమె పొందుతున్న పైశాచికానందం క్షమార్హం కాదు.

కుట్ర, కుయుక్తి, పరస్పరం తీవమై భ్రమరాంబగా రూపు దాల్చాయనిపిస్తోంది అనసూయకు.

రత్నాలుకు జరుగనున్న కీడేమిటో బోధపడక పరిపరి విధాల శంకిస్తోంది.


ఇన్‌స్పెక్టర్ ఫోన్లో మాట్లాడేరు భ్రమరాంబగారితో. ఆయన అనుమానం తీరింది గాని, ఆందోళన పెరిగింది. హడావుడిగా బయల్దేరుతూ— తల్లీ బిడ్డల్ని అక్కడే ఉంచవలసిందని కానిస్టేబుల్‌తో చెప్పి, స్కూటర్ని పోర్చు చేశాడు.

* * *

అతిథులుఒక్కొక్కరే బయల్దేరుతున్నారు గుమ్మం దగ్గర చేతులు జోడించి వీడ్కోలు పలుకుతోంది భ్రమరాంబ.

పోలీసు జీపు రయ్యిన వచ్చింది. 'రండి రండి ఇన్‌స్పెక్టర్‌గారూ! దొంగలుగారికేరా? అంది అనసూయనేసి క్రీగంట చూస్తూ భ్రమరాంబ.

ఇన్‌స్పెక్టర్ ఏదో కాగితాన్ని ఆమె కందించారు.



బఫే ప్రారంభం కాగానే రత్నాల్ని వెంట తీసుకుని మేడదిగి వెళ్ళిన భ్రమరాంబ, పది నిమిషాల తర్వాత పైకి వచ్చింది.

సుబ్బులు, రత్నాలు— అమ్మగారి ఆశీస్సులతో క్షేమంగా రిక్షాలో ప్రయాణించి రైల్వే స్టేషన్ చేరుకున్న కొద్దినిమిషాలకే పోలీసులు వాళ్లని చుట్టు ముట్టేరు.

పోలీస్ స్టేషన్‌లో ఎస్. ఐ. సమక్షంలో వాళ ట్రంకు పెట్టెను సోదా చేయగా, పాత బట్టల మడతల్లో వెయ్యి రూపాయల నిధి దొరికింది.

తన బిడ్డ చేసిన ఐదేళ్ల చాకిరికి గాను భ్రమరాంబగారిచ్చిన పైకం— అని చెప్పింది సుబ్బులు.

నిశ్చేష్టురాలైందామె. మరో జీపులో డి. ఎస్. పి. గారు విచ్చేశారు. వెంటనే పోలీసులు కోటలో ప్రవేశించి గాలింపు ప్రారంభించారు. మర్యాదగా తాళం చెవుల గుత్తిని ఇన్‌స్పెక్టర్‌కి అందించింది భ్రమరాంబ.

ఇంటి బయట చేరిన అమ్మలక్కలు గుసగుసలు పోతున్నారు అనసూయ పోలీసుసోదా గురించి కామెంటరీ ఇస్తోంది.

"వాళ్ళాయన దొంగనచ్చినోడు. దొంగ నోట్ల వ్యాపారం చేస్తుంటాడు పాపం! భ్రమరాంబగారు అమాయకురాలు కదా! రత్నాలుకు జీతం కింద దొంగనోట్లనిచ్చి, మంచినోట్లన్న భ్రమతో సుబ్బులుపై దొంగతనం ఆరోపించి, అభాసుపాలైంది"

యు యు. — విమ్మిగనూరు

జ్ఞానినని గర్వించడం కంటే మించిన అజ్ఞానం లేదు. ఏమంటారు?

జ్ఞానినని చెప్పుకున్నా దిక్కు లేదే—ఇకచెప్పుకోక పోతే ఎవరు గుర్తిస్తారు—ఈరోజుల్లో మీరు జ్ఞాని అని! ఈనాటి నినాదం బ్లోయువర్ నోన్ ట్రంపెట్!!

వేణి — విజయవాడ

పాటతో సంపాదించాను. మరి మీ స్వరం కూడా వినబడితే టేప్ చేస్తాను.

చిట్టితల్లీ! గాడిద పిల్ల కోమలంగా ఉందని "ఇది ఇంత అందంగా ఉంది, ఎంతబాగాపాడుతుందో" అన్నారట. అరచి చూపించిందట. అలా అవుతుంది నా అవస్థ. ఇంత శరీరం ఉంది ఎంతైనా బాగా ఉండాలి కంఠం అనుకోకండి!! నింటే మ్యూలుపరుగెటా ?!

కళ్యాణి — బెండమూర్లంక

మా అన్నయ్య ఒక అమ్మాయిని ప్రేమించాడు. పదవ తరగతి చదివాడు. అమ్మా, నాన్న ఒప్పుకోడం లేదు.

వృత్తి వ్యవసాయం అయితే చదువు బాధ లేదు. స్వయం సంపాదన లేకుండా ఎవరినైనా ఎలా ఎదిరించి పెళ్ళాడగలరు?!ఉట్టి ప్రేమబువ్వపెట్టదు. జానెడు పొట్ట బువ్వ పెట్టక వూరుకోదు!

విజయానంద్. ఆదోని

కథలు రాసే వాళ్ళు ఎక్కువగా ఆడవాళ్ళే అయి ఉండడానికి కారణం ఏమిటి?

ఏముంది, ఆడ పేరు రుచి!

పి ఎస్. ఆర్. — మొగల్తూరు

అక్కయ్యగారూ, హృదయానికీ మనసుకీ తేడా ఏమిటి?

హృదయం ఆవేశానికీ, మనస్సు ఆలోచనకూ చిహ్నాలు. హృదయం ఆరాటానికి మనసు పూరటకి నిలయాలు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎస్. ఆర్. ఎ. సికింద్రాబాదు

చేస్తామంటారేగాని చాలా మంది చెప్పినది చేయరెందుకని?

చేస్తానని చెప్పి, చేసినంత ఘనతా సంపాదించి వచ్చు కదా! ఇక చేయడం ఎందుకు శ్రమ! అనుకుంటారు.

మీరిప్పటి వరకు సాధించనదేమిటి?

ఏం లేదు. బ్రతకడానికి ప్రయత్నించడం తోటే కాలం కాస్తా అయిపోయింది. ఇక బ్రతకడానికి టైమేది-ఏదేనా సాధించడానికి టైమేది?!

ఏది వాస్తవికత అని మీ అభిప్రాయం?

దైనందిన జీవిత సంఘటనలు గుది గుచ్చడం కాదు వాస్తవికత. ఆ సంఘటనలని కుతూహలం రేకెత్తించేలా చిత్రీకరించడం వాస్తవికత అనుకుంటాను నేను! పక్కింటి బామ్మగారి కీళ్ల నొప్పులూ, ఎదురింటి పారిజాతాన్ని మొగుడు తన్నడమూ, పక్కవీధి ముకుందంగారి మన్మథ లీలలూ, గుసగుసలాడుకుందుకూ, బుగ్గలు నొక్కుకుందుకూ, చెప్పుకొందుకూ బాగుంటాయేమోగాని యథాతథంగా కాగితానికెక్కిస్తే చప్పగాను ఉండొచ్చు. వాళ్ళకి తెలిస్తే బజారున పడేయనూ వచ్చు.

ఉమ — విజయవాడ

జానకి విముక్తి సీరియల్‌లో వెంకట్రావుపై మీ అభిప్రాయం?

జరుగుతున్న సీరియల్‌పై అభిప్రాయ ప్రకటన చేయకూడదు. పూర్తికానివ్వండి ముందు.

కె వి ఆర్. — మద్రాసు

మీరు బ్రాహ్మణ సంఘాలను బలపరుస్తారా?

తప్పకుండాను. అన్ని కులాలకీ సంఘాలుండి హక్కులు రక్షించుకొంటున్నప్పుడు — సంఘంగా ఏర్పడి కనీసం ఆత్మ గౌరవ రక్షణే కోరడం తప్పుకాదే.

ఏ ఎస్ ఆర్ — హైదరాబాదు

మహిళా దర్శకులు కూడా హింసలు, బలాత్కారాలు దారుణంగా చిత్రీకరించడం అన్యాయం కదుటండీ?

నిజమే. కాని సినీరంగం మనీరంగం. డబ్బు రావాలి. పిక్చర్ సక్సెస్ కావాలంటే — అందరూ ఏవో కొన్ని సరుకులు ఉండాలని నమ్ముతున్నారు.

వెంకట్ ఉరవకొండ

జీవితంలో హెచ్చు ప్రాధాన్యం జీవిత పురోభివృద్ధికా రక్త సంబంధానికా?

ముందు జీవిత పురోభివృద్ధికి పాటుపడండి. రక్త సంబంధాలు— దాని వెంటనే వస్తాయి! వినలేదా— చెరువు నిండిన కప్పలు పది వేలు చేరు—నని.

వి ఎల్. ఖమ్మం


ఎంత డబ్బు పంపినా ఇంకా ఇంకా పంపలేదని వేధిస్తారు. ఇవ్వకపోతే బెదిరిస్తారు. ఇంకెంతకాలం పంపగలం? లేకపోతే మా పిల్లని వేధిస్తారు.... పరిష్కారం చెప్పండి?

పిల్ల పిరికిదీ మీరూ అభయం ఇవ్వలేని వాళ్ళు అయితే ఈ పీడించడం— అనంతంగా సాగుతుంది. ఆడపిల్లని కనడం తప్పుకాదు. కని పెంచి పెద్దచేసి చదువుసంధ్యలు నేర్పించి ఓ అయ్య చేతిలో పెట్టి ఆనందించాలనుకోవడం తప్పుకాదు. కాని ఓ అయ్య చేతిలో పెట్టేశాక మనకింకేం బాధ్యత అని చేతులు కడుక్కోవడం— ఒక తప్పు. ప్రతి చిన్న విషయంలో కలుగచేసుకోవడం ఒక తప్పు. ఆడపిల్లకి ధైర్యం చెప్పాలి. చదివించినదెందుకు? ఇంగితమ్మెరిగి సంసారం చక్కదిద్దుకోవడానికి కాదా? అమ్మాయిలు ఆత్మ గౌరవాన్ని చంపుకు బ్రతకక్కరలేకుండానే గదా చదువు. పెళ్ళి పటిష్టం కావాలంటే భార్యాభర్తల మధ్య అనురాగం ఒక్కటే చాలదు. ఒకరిపై ఒకరికి పూర్తి విశ్వాసం ఉండాలి ఇది పెరగాలంటే పెళ్ళయిన తొమ్మిదిన్నర నెలల! పిల్లల్ని కనేయకూడదు! పిల్లలు బంధాన్ని పటిష్టం చేస్తారు. గాని పడి ఉండేలా కూడా శృంగలిస్తారు అందుకే కొత్త దంపతులు కుటుంబనియంత్రణ పాటించి ఒకరిపై ఒకరు విశ్వాసాలు పెంచుకోవాలి తరువాత వాళ్ళే కల్పతారు పిల్లలు . . . పిల్లల్ని ఎరగా పెట్టి తల్లులను పీడించే తత్వం చాలావుందిది దేనికీ భయపడి పారిపోకుండావే చదువుసంధ్యలు.

రవి. — ఆదోని

ఆడదాని మనస్తత్వం సముద్రంలాంటిదంట రెందుకు?

ఈదగలరేమో గాని అర్థం చేసుకోలేరు— సముద్రాన్ని. అలాగే ఆడదాన్నినూ. అర్థం అయినట్టే ఉంటుంది— కాని అర్థంకాదు— ఆడది.



భోగి మంటలు

సెగలేని పొగలతో
నివురు కప్పి నీళ్ళు కారిపోయే అగ్గి
యుగ యుగాలు నిలిచి రగిలినా
మిగిలేది వట్టి బుగ్గి !
నిప్పు నికరమైన దైతే
నిమిషంలో గుప్పున మండి,
నింగిని వెలిగించి, నిలువునా
కప్పురంలా కాలిపోవాలి !!
కనుక, నేటి "భోగి మంటల"కు
చేవలేని మొద్దులు కాదు
చైతన్యమున్న చితుకులు కావాలి;
వెనుక, వేడితో కూడిన కాంతీ,
వాడితో కూడిన క్రాంతీ,
తెనుగువాడి "సంక్రాంతీ" రావాలి !!!

— "సప్తశ్రీ"

ఎస్. ఆర్. — నెల్లూరు

మీరింతవరకు ఎన్నో నవలలు రాసి ఉంటారు. క రచయిత్రిగా నేడు ప్రచురితం అవుతున్న ఇతర రచనలపై మీ అభిప్రాయం ఏమిటి? మీరు ఊహించి కథలు రాస్తారా? నేడు విచ్చలవిడిగా తిరుగుతూ కొత్త ఫ్యాషన్లనే కోరుతున్న యువతీ యువకులపై మీ అభిప్రాయం ఏమిటి?

నేటి సాహిత్యం చాలా విలువైనదనీ, ప్రత్యక్ష రవ్యువనీ రాస్తున్నవాళ్లే అనడం లేదు. ఈ రోజున రీడబిలిటీకున్న ప్రాధాన్యం దేనికీ అక్కర లేదన్న భావన ఉంది...ఇక వాస్తవికత అంటే పక్కింటి పిన్నిగారి జీవితగాథకాదు. వాస్తవసంఘటన్నేను ప్రాతి పదికగా మాత్రమే స్వీకరిస్తాను. అది ఉత్తేజపరిస్తే వచ్చేదే—నిజమైన వాస్తవ రచన. నేటి యువతీ యువకులు మీరంటున్నంత అల్పజీవులు కారు. ఆధునిక పోకడల మధ్య వారితో నిలబడే విలువలున్న చిన్నెలున్నాయి. అవి కానరాకుండాపోతున్నది— కూపస్తమండూకాలకే.

వి. కె. — పోలమూరు

నేటి సమాజంలో స్త్రీకి ఉండే విలువ పెరిగిందంటారా? తరిగిందంటారా?

ఆర్థికపరంగా పెరిగింది— . సంపాదించి పెడు తూంది కనుక. మానవత్వపరంగా తరిగింది— ఇంకా సాటి మనిషిగా చూడబడడంలేదు గనుక.

ఎన్. కె. ఆర్. — ఆదవాని

విధి ఒక విష వలయం అన్నారొక కవి. జీవితమే రంగుల వలయం అన్నాడు మరొక కవి. మరి ఈ కవి — మగవాడే మగువకు వలయం అంటాను.

పులిని చూసి నక్క వాతెట్టుకొన్నట్టుంది— మీ కవితా వాహిని! క్షమించండి.

యువభారతి 17వ వార్షికోత్సవం :

డిసెంబరు 12, 13, 14 తేదీలలో జరిగిన యువభారతి 17వ వార్షికోత్సవం మంచి ప్రసంగాలతో, చలోక్తులతో సహృదయులను ఆకట్టుకుంది. మొదటి రోజున డాక్టర్ దాశరథి అధ్యక్షత వహించి శ్రీయుతులు విశ్వనాథ సూర్యనారాయణ, జయప్రభల కవితా సంకలనం సూర్యుడు కూడా ఉదయిస్తాడు ఆవిష్కరించారు. డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి బాలబాలికల ప్రోత్సాహం కోసం మహాపురుషుల జీవిత ఘట్టాలతో రచించిన చిన్ని పుస్తకం వేగు చుక్కలును ఇన్‌కమ్ టాక్సు కమిషనరు శ్రీ టి. ఎస్. ఆర్. నరసింహం ఆవిష్కరించారు. కట్టమంచి రామలింగారెడ్డిని గురించి, కేంద్ర సాహిత్య అకాడమీ దక్షిణ ప్రాంత కార్యదర్శి శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ, శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మను గురించి ఆయనకు అత్యంత సన్నిహితుడైన శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ ప్రసంగించారు. ఇద్దరు ఆ మహనీయుల జీవితాలలోని వివిధ ఘట్టాలను వివరించారు. వారి చలోక్తులను తెలిపారు. 13న ఆచార్య బి. రామరాజు కొమర్రాజు లక్ష్మణరావును గురించి, డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు గిడుగు రామమూర్తి పంతులను గురించి ప్రసంగించారు. ఈ సమావేశం అధ్యక్షత వహించిన శ్రీ కె. వి. భాస్కరరావు, ముఖ్య అతిథి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. పున్నయ్యల చలోక్తులతోను చాల రంజుగా కొనసాగింది. రాజరికం అంతరించినా, సాహిత్యంలో రాజరికం తొలగలేదు. ఒక వైపు రామరాజు, మరొక వైపు రామరాజు విన్నపాలు కాదు వెన్నపాలు, కరణానికి, వ్యాకరణానికి సంస్కారం కావాలి అని భాస్కరరావు పెక్కు చలోక్తులు విసిరారు. మూడవ రోజున రాష్ట్ర రవాణా శాఖామాత్యులు శ్రీ పరకాల శేషావతారం ఆలోచనాలహరి వ్యాస సంపుటిని ఆవిష్కరించారు. డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, శ్రీ ముట్నూరి

హైదరాబాదు నోట్‌బుక్

కృష్ణారావును గురించి, డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గురించి ప్రసంగించారు. యువభారతి నిర్వాహకుల కొక మనవి. యువభారతి నిర్వాహకులు తమ సభలను కచ్చితంగా ప్రారంభిస్తారు. సమయ పాలనకు పెట్టింది పేరు. అనవసరమైన పరస్పర ప్రశంసలవల్ల, ప్రసంగాల వల్ల ముఖ్య ప్రసంగాలు సంగ్రహించుకోవలసి వస్తుంది. అన్నం కంటే ఆవకాయ ఎక్కువయిపోతున్నది. కనుక వక్తలకు సమయ నియమం చేసినట్లే అధ్యక్షులు, మున్నగువారికి నియమం చేయాలి. లేకపోతే యువభారతి వేదికను కొందరు పరస్పరం పొగడ్తలకు వినియోగించుకునే ప్రమాదం ఉంది. ఎవరయినాసరే ఎన్ని నిముషాలంటే అన్ని నిముషాలే మాట్లాడాలి ఖచ్చితంగా. ప్రతి వారూ కొండ అద్దమందు కొంచెమై వుండదా ? అన్న వేమన సూక్తిని పాటించడం సంగ్రహంగా చెప్పడంలోనే తమ నేర్పును చూపాలి. లేకపోతే, సహృదయుల ఓర్పు సన్నగిల్లుతుంది.

శ్రీ నీలా జంగయ్య సలహా :

ఆస్థాన విద్వాంసులు భాషకు మాత్రమే కాక ప్రతి విజ్ఞాన శాఖకూ, అల్పసంఖ్యాక భాషలన్నిటికీ ఉండాలని సుప్రసిద్ధ కవి శ్రీ నీలా జంగయ్య ముఖ్యమంత్రికి ఇటీవల విజ్ఞప్తి చేశారు. పూర్వం ప్రతి రాజస్థానంలో పలువురు ఆస్థాన కవులుండేవారని, విక్రమార్కుని ఆస్థానంలో తొమ్మండుగురు, కృష్ణదేవరాయుల ఆస్థానంలో అష్టదిగ్గజాలు కాక తమిళ, కన్నడ కవులూ ఉండేవారని, కనుక ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య వివిధ శాఖలకు ఆస్థాన విద్వాంసులను నియమించాలని శ్రీ జంగయ్య కోరారు. సంస్కృత, ప్రాకృత, ఆంధ్ర, శాస్త్రీయ సంగీత, లలిత సంగీత, శాస్త్రీయ నాట్య, జానపద నాట్య, శాస్త్రీయ శిల్ప చిత్ర, ఆధునిక చిత్ర, జ్యోతిష, వాస్తు, వైద్య విజ్ఞాన శాఖలకు ఆస్థాన విద్వాంసులు ఉండాలని శ్రీ జంగయ్య వివరించారు.

శ్రీ బాపురెడ్డి సాహిత్య రజతోత్సవం :

డిసెంబరు 23న వంశీ ఆర్ట్స్ అండ్ థియేటర్ వారు డాక్టర్ దాశరథి అధ్యక్షతన ఏర్పాటుచేసిన బాపురెడ్డి సాహితీ రజతోత్సవంలో ముఖ్య అతిథి రాష్ట్ర మంత్రి శ్రీ బాగారెడ్డి, డాక్టర్ సి. నారాయణరెడ్డి, డాక్టర్ బోయి భీమన్న, డాక్టర్ రావూరి సత్యనారాయణరావు, డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీయుతులు దేవులపల్లి రామానుజరావు, కె. వి. భాస్కరరావు, కోకా రాఘవరావు, ఎం. వి. నారాయణరావు [డైరెక్టర్ జనరల్, పోలీసు], శ్రీమతి మాదిరెడ్డి సులోచన శ్రీ బాపురెడ్డి ఉత్తమ పరిపాలకుడే గాక, ఉత్తమ పదపాలకుడని ప్రశంసించారు. శ్రీ విన్నకోట మురళీకృష్ణ సంగీత దర్శకత్వంలో పలువురు యువ గాయనీ గాయకులు శ్రీ బాపురెడ్డి గేయాలు ఆలపించారు.


ఆంధ్రకేసరి పీఠం :

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం దేశానికి చేసిన బహుముఖ సేవను పురస్కరించుకొని రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ఆయన పేర ఒక పీఠం స్థాపించాలనే సూచనను రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి శ్రీ డి. మునుస్వామి డిసెంబర్ 9న జరిగిన ఒక గోష్ఠిలో బలపరచారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి భావనలు అన్న ఈ గోష్ఠిని ప్రకాశం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంటు స్టడీస్ టి. వి. సి. టి. ఏ. ఏర్పాటు చేసింది. ప్రకాశం ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు శ్రీ జవహర్‌లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం. వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ, సంఘంలో వ్యాపించిన అవినీతిని, రాజకీయ ధృఢ సంకల్పభావాన్ని బలంగా ఎదుర్కొనాలని కోరారు.

ఉపశ్రుతి :

శ్రీ దేవులపల్లి రామానుజరావుకు ప్రతి రోజూ కనీసం నాలుగు మైళ్లన్నా నడిచే అలవాటు. ఈ మధ్య ఒక సాయంకాలం రాజభవన్ రోడ్డులో విసవిస వెళ్లుతున్నారు. ఎక్కడికి సార్, అంత తొందరగా దయచేస్తున్నారు ? అని ప్రశ్నించాను. నా మామూలు వాక్కు అన్నారు ఆయన. ప్రక్కనే ఉన్న సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి వెంటనే మీరు నడలవారు, మేము నుడులవారు అని చలోక్తి విసిరారు. నడలు, నుడులు రెండూ కావాలి. ఏవి లేకపోయినా కష్టమే అన్నారు మరొకరు.

—తిరుమల రామచంద్ర




Nestle
NESCAFE
Instant
నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొ నడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ, చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి– హామీపత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు– వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ అంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తరప్రత్యుత్త రాలకి తావులేదు కాని–తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు– రచన పేరు– అది పంపిన తేదీ, వివ రంగా వ్రాయండే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ అంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్‌లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్‌ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ రచనల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగు తుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'వద్దు' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి వద్దు "ప్రతు"లను– కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు తపాలలోపోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు.

సం॥

ఆరోగ్య సలహాలు

ఎస్. వి. యు – బరంపూర్

నాకు చాలా రోజులుగా విరోచనము గట్టిగా పోతోంది. ఒక్కొక్కసారి రోజులో ఒక్కసారికూడా విరోచనము అవదు. కొన్ని నెలనుండి అసనము నందు మంటగా ఉంటోంది. డాక్టరుకి చూపించి మందులు ఆయింట్‌మెంటు వాడుతున్నాను. ప్రయోజనం కనిపించలేదు. వరుసగా 2,3 గంటలు కూర్చుంటే మంటగా ఉంటోంది.

ఆహారంతోపాటు తగినంత ప్రవాహం నీరు తీసుకోనకపోయినవారికి విరేచనం సాఫీగా అవదు. కొందరికి ఆహారంలో గరుకు పదార్థం [రఫేజు] లేనందువల్ల మల విసర్జన కాదు. కొందరికి శరీర తత్వాన్నను సరించి [వాత ప్రకృతి] మల విసర్జన [విరేచనానికి మందు వాడినా] సరిగా కాదు. కొందరికి ఆసనభాగంలో పైల్స్, ఫిస్టులా, ఫిషర్ మొదలయిన రోగాలు ఉన్నప్పుడు కూడా ఇలా మలబద్ధకం ఏర్పడుతుంది. ప్రాక్టోస్కోప్ ద్వారా ఆ ఆసన భాగాన్ని పరీక్షింపచేసుకోవటం వల్ల ఈ రోగాలు నిర్ధారింప బడతాయి. పైల్స్, ఫిషర్, ఫిస్టులా ఉన్నవారికి ఆయా రోగాలననుసరించి చికిత్స చేయవలసి ఉంటుంది.

డి. సి. కె. – కమలాపురం

నాకు 21 సం. లు. ఒక సంవత్సరము నుండి మలమూత్రములువిసర్జించునప్పుడు వాటితోపాటు తెల్లని చీము పడుతున్నది. డాక్టర్లకి చూపించి మందు వాడినప్పుడు కొన్ని రోజులు చీముపడదు. మరలా ఆరంభిస్తుంది. దీనికి కారణమేమిటి?

అమీబియాసిస్ అనే రోగం వల్ల ఇలా మలవిసర్జన సమయంలో చీముపడే అవకాశం ఉంటుంది. మలపరీక్ష 3, 4 సార్లు చేయించటం వల్ల సర్జనులు సిగ్మాయిడో స్కోప్‌తో పరీక్ష చేయటం వల్ల రోగ నిర్ధారణ జరుగుతుంది.

ఈ రోగం ఉన్నవారు ఈ అమీబియా పూర్తిగా పోయేదాకా చికిత్స పొందటం, అవి తిరిగి శరీరానికి చేరకుండా పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవటం, మలవిసర్జనకి సానిటరీ లెట్రిను లు వాడటం మొదలైన జాగ్రత్తలు తీసుకోవాలి.

— డా॥ కె. వెంకటేశ్వరరావు





ఆరోగ్యంచిందే పళ్ళు, చిగుళ్ళకోసం నమ్మకంగా వాడబడేది లవంగనూనె

క్రొత్త ఇదిగో


ప్రామిస్ పళ్ళపొడి

అనాదిగా వాడబడుతున్న లవంగనూనెతో కూర్చినది

లవంగనూనెతో కూడిన ప్రామిస్ పళ్ళపొడి మీకెలా తోడ్పడుతుందో చూడండి.

- నోటిలో దుర్వాసనను, దంతక్షయాన్ని కలిగించే క్రిములను తొలగిస్తుంది. మీ నోటిని శుభ్రంగా రూపొందిస్తుంది.
- మీ చిగుళ్ళు ఆరోగ్యం చిందించేలా చేసి అతి మెల్లగా రుద్దుతుంది.
- మీ పళ్ళను తెల్లగా తళతళలాడేలా చేస్తుంది.
- పిప్పరమెంట్ మరియు లవంగనూనె యొక్క పోటిలేని రుచి.

బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి అధునాతన సాధనాలు



కొత్తది. సాటిలేనిది. లవంగనూనె గలది ప్రామిస్ పళ్ళపొడి

CHAITRA-BLS-438 TEL

దీపావళి కథలపై మొదటి బహుమతి రు. 250 లు పొందిన వ్యాసం

ఓ గొప్ప కథ

ఓ గొప్ప కథ. ఏ బాధకు క్రుంగిపోతుందో, ఏ ఆనందానికి పొంగిపోతుందో ఊహించలేని, కొలవలేని శ్రీనివాస్ మనస్తత్వం యెంతో చక్కగా, నేర్పుగా, రమణీయమైన శైలిలో సరైన వేగంతో నడిపారు కథకులు. ఏ సిద్ధాంతమూ అర్థం చెప్పలేని 'మనిషి' శ్రీనివాస్ కులంగాని పిల్లను భార్యగా స్వీకరించి, యింటి నుండి గెంటివేయబడి, ఆమె యింకొకడితో లేచిపోయి తిరిగి తన సహచర్యానికే వస్తానంటే— ఆమెను సహృదయంతో స్వీకరించడంలో అతని పాత్ర తారస్థాయికి చేరుకుంది. మనిషిని గురించి— జీవితాన్ని గురించి శ్రీనివాస్ ద్వారా యెంతో గొప్పగా చెప్పారు రచయిత నిజంగా యిదో అపూర్వమైన కథ— ''చలనం.''

సంక్రాంతి పండక్కి సరదాగా కాలం గడపడానికి సంతానమంతా యెక్కడెక్కడ్నుంచో వచ్చినపుడు, ఆ రోజు పనిమనిషి రాకపోయినా యింటిపని—వంటపని అంతా తనే చేసుకుపోయి— సాయంత్రానికి అందరూ పందేలు వేసుకుని గిన్నెలన్నీ ఖాళీచేసి పోయినపుడు తనకు యేమీ మిగలకపోయినా, ఆ తృప్తితో కడుపునిండిన ఓ మాతృమూర్తి కథ. తల్లి హృదయం యెంత విశాలమైనదో, ఎంత ఉన్నతమైనదో చెప్పే ఓ తల్లి కథ— ''కడుపు నిండింది.'' ఎంతో సహజత్వం— నిండుదనం వున్న కథ యిది.

గోదావరి వడ్డున వున్న తన కొద్దిపాటి పొలం వరద వస్తే మునిగిపోతుందేమోనని భయపడుతూ, పీడకలలు కంటూ, తన కొడుకును చదివించడానికి, ఆపైన ఉద్యోగం దొరికించుకోడానికి ఉన్న అయిదెకరాలూ కొట్టుకుపోయినప్పుడు, నదులు పొంగితేనే కాదు, వరదలొస్తేనే కాదు, యింకెన్నో రకాల వరదలొచ్చి కుటుంబాలు కూలిపోతాయి, ఆస్తులు అంతరించిపోతాయి అని చెప్పే కథ ''వరదబాధితులు''— ఉద్యోగాలు సంపాయించడంలో, చదువులు సాగించడంలో చిన్న తరగతి కుటుంబాలు పడే పాట్లు చక్కగా వర్ణించారు రచయిత. చక్కని సామాజిక అవగాహన వున్న కథ యిది.

పెద్దవారి స్వార్థపు చిక్కుల్లో యిరుక్కుపోయిన ఓ అనాథ ఏ విధంగా నలిగిపోయాడో, మగ పిల్లలకోసం ఆడ పిల్లల తల్లిదండ్రులు యే యే ఉపాయాలను యెన్నెన్ని పుప్పులు పన్నుతున్నారో తెలిపే కథ యీ ''మసి మరకలు.'' ఉద్యోగం ఎరజూపి యింకో స్వార్థపరుడైన ఆఫీసరుగారికి లొంగకుండా చిన్నప్పట్నుంచీ పెంచి పెద్దచేసిన రావూజీ

దీపావళి కథలపై మూడవబహుమతి రు. 100 లు పొందిన వ్యాసం

ప్రథమస్థానానికి అర్హమయినది 'కథ;సశేషం'

బహుమతి పొందిన ఐదు కథలలో ప్రథమ స్థానానికి అర్హమైనది ''కథ; సశేషం'' కథలో సాంఘిక స్పృహ, సామాజిక అవగాహన యిమిడి వున్నాయి. మగవాడు ఎన్ని పెళ్ళిళ్ళు చేసుకున్నా అభ్యంతర పెట్టని సమాజం స్త్రీ పునర్వివాహాన్ని హర్షించలేక పోతున్నది. ఆశలు, కోరికలు అన్నీ చంపుకొని జీవచ్ఛవంలా బతకమని స్త్రీని శాసిస్తున్నది. ఏ స్త్రీ అయినా ధైర్యంచేసి ముందడుగు వేస్తే ఆమెకు మిగిలేది అవమానాలు, అవహేళనలు మాత్రమే. ఆమె అందాన్ని, యవ్వనాన్ని అనుభవించడానికి వేటకుక్కల్లా కాచుకొనివున్న పురుష పుంగవులు వివాహం అంటేమాత్రం ఆమడదూరం వెళ్ళిపోతారు. పెద్దలందరిలో మార్పు రానంతవరకు సుజల లాంటి స్త్రీల కథలు సశేషంగా మిగిలిపోక తప్పదు.

'కడుపు నిండింది' కథలో యీనాటి ఆధునిక కుటుంబాన్ని కళ్ళకు కట్టినట్టుగా చిత్రించారు. తల్లి మనసులోని తియ్యదనం, కమ్మదనం చవిచూపిన అనుభూతి కలిగింది.

తను తిన్నా తినకపోయినా తన బిడ్డలందరూ సంతృప్తిగా వుండాలని ఆరాటపడే మంచి మనసు తల్లులకే సాధ్యం. భగవంతుడు ప్రతిచోట తానుండలేక తల్లులను సృష్టించి పంపాడనే మాట నిజమనిపిస్తుంది యీ కథలో సరస్వతమ్మను చూస్తుంటే! కాని అంతటి త్యాగమూర్తిని గురించి పట్టించుకునేవారే లేకపోయారు. ఇదీ లోకంతీరు!

'మసి మరకలు' కథలో శంకరం పాత్ర విపరీతమైన సానుభూతికి నోచుకుంటుంది. తన అవసరంకోసం శంకరాన్ని వశీకరానివాడుగా చేసిన అనంతరావు లాంటివాళ్ళు సమాజంలో ఎందరోవున్నారు. అయితే శంకరం లాంటి ఉన్నతమనస్కులే కరువు. తన జీవితానికి పరిపూర్ణత సంపాదించే గొప్ప అవకాశం వచ్చినా, అనంతరావు ఎడల విశ్వాసంతో ఆ అవకాశాన్ని తిరస్కరించిన అతని హృదయ సంస్కారం మహోన్నతం!

''వరద బాధితులు'' కథలో అందచేయబడ్డ సందేశం యీనాటి సమాజానికి, అందులోని వ్యక్తులకు ఎంతో ఉపయోగకరంగా వుంది. కులవృత్తులను వదిలి, చదువు పేరుతో ఉన్న ఆస్తిని అమ్ముకొని ఉద్యోగాలు దొరకక అలమటించే వ్యక్తుల హృదయఘోష యిందులో వినిపించనేశారు. ఈ నిరుద్యోగ వరదబాధితులకు సుఖం ఎప్పుడో! కాలమే యీ సమస్యను పరిష్కరించాలి.

ముక్కుకు సూటిగా బతికే వ్యక్తులకు ఎదురుదెబ్బలు తప్పవని నిరూపించే కథ 'చలనం'. దేనికీ చలించని స్థిరమనస్తత్వం కూడ వాళ్ళకేనంటుంది. తన సిద్ధాంతాల కోసం, నమ్మకాలకోసం అయిన వారందరికీ దూరమైన శ్రీనివాస్ వ్యక్తిత్వం తిరిగివస్తున్న మేరీని స్వీకరించడానికి సిద్ధపడటంతో ఉన్నత స్థాయికి పెరిగింది. నిజంగా యిలాంటి వ్యక్తులు అపురూపం.

— పి. స్వర్ణలత

వ్యాఖ్యానిక బలకావడానికి యిష్టపడిన గంగి గోవు లాంటి శంకరం మనస్తత్వ చిత్రణ బాగుంది. అతడు పాటించిన నీతి గొప్పగా వుంది.

పెళ్ళి మీద పెళ్ళి చేసుకుంటూ పోతే ఆడదాన్ని సమాజం ఎంతనీచంగాచూస్తుందో, ఎంత హీనంగా చిత్రిస్తుందో తెలిపే కథ— "కథ; నశేషం." కాని ఆ స్త్రీ కోరుకునేవి దొరికించుకోడానికి పడి తాపత్రయాన్ని అర్థంజేసుకోలేని సమాజం పైన ఓ విసురు ఈ కథ. వనజ వాదం బాగుంది.

అయివోల మహాలక్ష్మి

వారఫలం

23-1-1981 శుక్రవారం మొదలు 29-1-1981 గురువారం వరకు

మేషం: — ఈ వారమంతా అన్నిరంగాలలో ఉత్తమ ఫలితాన్ని అందుకోగలరు. వ్యాపారం, శ్రమకరమైన, అధిక లాభాన్ని ఆర్జించి పెట్ట గలదు. మానశికంగా వికాసం గలవారం. చాలమందికి క్రీడావనిలో అవకాశాలు, రాజకీయంగా కొందరకు మంచి అవకాశాలుంటాయని చెప్పవచ్చు. స్త్రీలకు, విద్యా వైజ్ఞానిక రంగాల్లో ప్రగతి, స్వల్ప ధనలబ్ధి గలవారం.

వృషభం:— మీ మేలుగోరి కొందరు చెప్పే సలహాలను పాటించండి. మీకే మేలుంటుంది. పోటివారి పోటీ హెచ్చే అవకాశమున్నది. ఎంత శాంతంగా, నిబ్బరంగా వ్యాపారంసాగిస్తే అంత మేలున్నది. మీకన్నా ఉన్నత పదవిలో ఉన్నవారు, మీ ఎడల మన్నన చూపించగలరు. విద్యార్థి వర్గానికి, కంట్రాక్టర్లకు, వైద్యులకు అవకాశాలు ఆయా రంగాలలో లభిస్తాయి. స్త్రీలకు : నూతన వస్తు సేకరణ లభ్యం.

మిథునం:—శ్రమకరమైన పరిస్థితుల నెదుర్కొనవలసి రావచ్చు. మీ ఆత్మీయులు ఇంటికి రాగలరు. ఆరోగ్యలోపం కనిపిస్తుంది. వృద్ధులు ఎంతో జాగరూకత వహించదగిన సమయం. కోర్టు వ్యవహారాలంటే, ఫాయిదా పడగలవు. వ్యాపారస్తులకు అనుకూల వారం. స్త్రీలకు, కళారంగావకాశాలు, ఉద్యోగానుకూలత చెప్పదగిన వారం.

కర్కాటకం:—మీ వృత్తిలో ప్రగతి గమనింప గలరు. ఉద్యోగంలో పై అంతస్తుకు పోయేమార్గ మున్నది. నూతన విషయాలు అనేకం తెలిసికొను టకు అవకాశమున్నది. రచయితలకు, పత్రికా ప్రకటన కర్తలకు ఉపయోగకరమైన వారం. రాశిలో రాహువు, మకరంలో కేతువు, కొన్ని విధాల మీకు ఇబ్బందిని కలిగింపనున్నారు. స్త్రీలకు, ఆటపాటల్లో చేయి తిరిగిన వారికి క్రీడావనిలో అవ కాశాలున్నాయి.

సింహం:—ఈ వారం, ఈరాశికి, రాజకీయ వాదులకు అనేకంగా అవకాశాలుంటాయి. వ్యాపారం చేసే వారికి సర్వానుకూలత చెప్పదగియున్నది. ఉత్తర ప్రత్యుత్తరాల మూలంగా, యోగకారకాలు, లాభ దాయకములైన అనేక విషయాలు తెలిసికోగలరు. స్త్రీలకు : వ్యాపారం చేసే వారికి, ఉద్యోగంలోని వారికి సర్వానుకూల ప్రదమైన వారం.

కన్య:—గత వారానికన్నా, అన్ని విధాలా మేలైన వారం. పాడిపంటలతోయిల్లు కళకళలాడుతుంది. ఇంటి మీదగాని, ఆస్తిమీదగాని తీసికొన్న బాకీలు క్రమంగా తీరిపోయే అవకాశాలుంటాయి. చాలమందికి క్రీడా వనిలో విశేషావకాశాలు లభింపనున్నవి. స్త్రీలకు: ప్రయాణాలనుకూలత, ఉద్యోగంలో ప్రమోషన్, దైవ కార్యానుకూలతగల వారం. కృషి చేయండి. మేలున్నది.

తుల:—ప్రతి విషయంలోనూ మీకు చొరవ ఏర్పడుతుంది. చేయగలిగినంత పని ఏర్పడుతుంది. మీ ఆలోచనలు ఫలింపగలవు. వ్యాపారం ఫలదాయకం. ఉద్యోగ వృత్తులందు అధిక శ్రద్ధాసక్తులవసరం. స్త్రీలకు : విద్యా వైజ్ఞానిక రంగాలలో, చొరవ ఏర్పడటం, కొందరకు నూతనోద్యోగాలు ఫలితానికి రాగల్గటం గమనించగ్గలరు.

వృశ్చికం:—కష్టమునకు తగిన ఫలితమున్నది. వ్యాపార రంగాన అధిక లాభార్జనకు అవకాశమున్నది. ఒకరిదగ్గర ఉద్యోగం చేసేవారికి, క్రొత్తగా వ్యాపారం కనీసం జాయింటుగా అయినా ప్రారంభించే అవ కాశమున్నది. ధనలబ్ధి గలవారం. ఉత్తరాలమూలాన ఒకానొక వ్యక్తి విషయాన్నిగూర్చి వార్త లందగలవు. స్త్రీలక్కు :— అన్నివిధాల మేలైనవారం. ఆదాయ మున్నది.

ధనుస్సు:—మీ ప్రతిభ రాణించగలదు. ఆలో చనలు ఫలింపనున్నవి. బంధు మిత్రులు రాగలరు. నూతన విషయాలు అనేకం తెలిసికొనే అవకాశ మున్నది. ఆరోగ్యం లోపించుతుంది కూడా. వయసు మీరినవారు, మరీ శ్రద్ధ వహించాలి. స్త్రీలకు : శుభ కార్యాలోచనలు, కుటుంబానందం సమకూడ గలవారం.

మకరం:—నిశ్చయంగా ధనలాభమున్నది. విలాస వస్తుసేకరణకు ధనం వ్యయింపగలరు. ఆరోగ్యం బాగుంటుంది. బాగా కృషి చేయండి. వ్యాపార లాభం, వ్యవహారానుకూలత గల వారం. స్త్రీలకు : వ్యవహారాలుంటే, పరిష్కారం కాగలవు. క్రీడావనిలో చాలమందికి నూతనావకాశాలందగలవు. ధనాదాయం చెప్పదగిన వారం.

కుంభం:— ఎంత ఆలోచించినా, శ్రద్ధా సక్తులతో పని చేసినా, ఆదాయం చెప్ప వీలులేదు. జాయింటు వ్యాపారంగాని భారీ వ్యాపారంగాని బాగా సాగుతుందని చెప్పవీలులేదు. వ్యాపార రంగాన పోటి వారి పోటీ హెచ్చుతుంది. స్త్రీలకు :చేసిన పనే మరం, చేయవలసి రావటం, ఆరోగ్యలోపం కనిపించటలా ఈ వారం చెప్పదగిన విషయాలు.

మీనం:—కుటుంబ వ్యవహారాలు విసుగు కలి గింపనున్నవి. చాలమంది ప్రయత్నింపాలి గాని, నూతనోద్యోగాలు ప్రాప్తించనున్నది. వ్యాపారం సామాన్యంగా సాగిపోతుంది. చాలమందికి అనవసరమైన పేచీలు సంభవింపనున్నవి. ఇతరులతో సంభాషించే సమయంలో, ఈ వారమంతా ఎంత జాగరూకత వహిస్తే అంత మంచిది. స్త్రీలకు విద్యా వైజ్ఞానిక రంగాలలో, కళారంగాలలో అనుకూలత, నూతనావ కాశాలు చెప్పదగిన వారం.

పహ్లాన్ కో. సత్యరంగయ్యశాస్త్రి

అవీ - ఇవీ - అన్నీ



బొమ్మ : టి. ఎస్. మూర్తి

హిందూ ధర్మము సంస్కృతి -

వేదావిర్భావం మొదలు విదేశాలలో హిందూ సంస్కృతి దాకా యెన్నో అంశాలను చిన్న చిన్న సులభగ్రాహ్యమైన వ్యాసాల రూపంలో ఒక దగ్గర చేర్చడానికి ప్రముఖ యువ పత్రికారచయిత అయిన దంటు మోహన్‌దాస్ కరంచంద్ గాంధి [డి. ఎం. కె. గాంధి] చేసిన గట్టి ప్రయత్నమే వంద పుటల ఈ చిన్ని ఉపయోగకరమైన పొత్తము. ఈ పుస్తకం చివర ధ్యాన శ్లోకాలు, దండకాలు, భక్తి గీతాలు అని చేర్చడం తీర్థ యాత్రా స్థలాల విశేషాలు వ్రాయడం రచయిత సమయస్ఫూర్తికి గుర్తులు. రచన శైలి సాఫీగా ఉన్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక సహాయంతో ముద్రణ పొందిన ఈ గ్రంథం వెల 5 రూ. లు. దీని కోసం రచయిత పేర రాయప్రోలు వారి ఇల్లు, పున్నమ్మతోట, విజయవాడ—10కి వ్రాయాలి.

నెల్లూరులో తెలుగు నాటక శత జయంతోత్సవాలు

నెల్లూరు ఫిలింజర్నలిస్టు అసోసియేషన్ [నెఫ్జా] వారు తమ 17వ వార్షికోత్సవముల సందర్భంగా, తెలుగు నాటక శతజయంతోత్సవాలను నెల్లూరు టవున్ హాల్లో మార్చి నెల 10వ తారీఖు నుండి 15వ తారీఖు వరకు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలలో నాటకాలు, నాటికలు, ఏకపాత్రాభినయ పోటీలు జరుగుతాయి. ఈ ఉత్సవంలో ప్రముఖ సినీ దర్శకులు శ్రీ కట్టా సుబ్బారావు, శ్రీ కె. వాసు, శ్రీ పి. సాంబశివరావు, శ్రీ బి. వి. ప్రసాద్, శ్రీ బోయిన సుబ్బారావు, శ్రీ ఎం. ఎస్. కోటారెడ్డి, శ్రీ బీరం మస్తాన్‌రావు, శ్రీ పి. సి. రెడ్డి, శ్రీ ప్రతాప్‌గార్లు పాల్గొంటారు. వీరే గాక ప్రఖ్యాత సినీనటులు శ్రీ కృష్ణంరాజు, శ్రీ అల్లు రామలింగయ్య, శ్రీ సత్యనారాయణ, శ్రీ రావుగోపాలరావు, శ్రీ నూతన్ ప్రసాద్ మరియు శ్రీమతి పూర్వాశి శారద, కుమారి గీత, కుమారి మంజు భార్గవి, కుమారి సువర్ణ తదితరులు పాల్గొంటారని, కళాకారులు కొంతమంది ప్రముఖ జర్నలిస్టులను కూడా సన్మానించ నిశ్చయించారు అని కార్యదర్శి శ్రీ సుందరరామిరెడ్డి తెలుపుతున్నారు. వివరాలకు : నెఫ్జా నాటక కళాపరిషత్, నెల్లూరుకు వ్రాయవచ్చును.

మినీ కవితా విప్లవం

శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ దీనికి ముందు ముక్కలు రాస్తూ ఇది "చెంబులో చందమామ"లా ఉంది అని గమ్మత్తుగా అన్నా చక్కగా చెప్పారు. ఎడిటింగ్‌విషయంలో ముందు ముక్కలలో పై రచయిత అన్న మాటలివి— ఈ మినీ కవితలని గుచ్చెత్తి పోసిన యువరచయిత శ్రీ కొల్లూరి గుర్తుంచుకోవాలి 189 మంది రచయితలు రాసిన చిన్న చిన్న కవితలు దీనిలో 'ఒక్క ఫ్రేమ్' జనాలు ఎక్కి కూర్చున్నట్లు ఇరుక్కున్నట్లు ఉండి పోయాయి. ఐనా సంకలనకర్త ఉత్సాహం మెచ్చుకోతగ్గది. ఇన్ని కవితలున్న ఈ 172 పుటల పుస్తకం వెల రూ. 10 లు. మినీ కవులందరికీ పనికొస్తుంది. ప్రతులకి సాంస్కృతి సమాఖ్య పేర ఎక్స్‌రే పబ్లిషర్స్, అమలాపురంకి వ్రాయాలి.

ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు!

ఒకప్పుడు అత్యంత వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటిగా పరిగణింపబడిన ఆంధ్రప్రదేశ్, గత 24 సంవత్సరాలలోనూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఐదవ స్థానాన్ని ఆక్రమించింది. అందుబాటులో ఉన్న సహజ వనరులను, శ్రమ సంపదను సద్వినియోగపరుచుకుని ఏకాగ్రతతో, దృఢ నిశ్చయంతో వ్యవహరించి ప్రజల సంక్షేమానికి కృషిచేయడమనేఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని పథకాలు, కార్యక్రమాలు రూపొందిస్తోంది.

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధం కావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రముఖ పాత్ర వహిస్తోంది.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో రైతులది ప్రధాన పాత్ర. వారిని ప్రోత్సహించి అధికోత్పత్తికి తోడ్పడే విధంగా చెరకు, ధాన్యం, వేరుసెనగ పంటలకు మద్దతుధర పెంచారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూసేందుకు రాష్ట్రంలో 250 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 10 ఎకరాల మెట్ట, 5 ఎకరాల మాగాణి లోపు వున్న రైతులను భూమిశిస్తు చెల్లింపు నుండి మినహాయించారు. వరదలు, క్షామపీడిత ప్రాంతాలలోనిరైతుల రుణాలు చెల్లించే విధానాన్ని సులభతరం చేశారు. రాష్ట్రంలో ప్రధాన పంటలైన వరి, జొన్న, వేరుసెనగ పంటలకు భీమా పథకం ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలో త్వరితగతిని జరుగుతున్న పారిశ్రామికీకరణకు విద్యుచ్ఛక్తికోసం నాగార్జునసాగర్, శ్రీశైలం విద్యుదుత్పాదన పథకాల విస్తరణ, పోచంపాడు జలవిద్యుత్ పథకాలను అనుమతించాలని ప్రణాళికా సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రామగుండంవద్ద నిర్మాణంలో ఉన్న సూపర్ థర్మల్ స్టేషనుతోబాటు భద్రాచలంలో కూడ అటువంటి కేంద్రాన్నొక దానిని నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

గ్రామీణ ప్రాంతాలలో మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి వీలుగా ప్రతిశాసనసభ నియోజక వర్గంలోనూ ఒక పారిశ్రామిక యూనిట్టును ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 4000 పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పడం గమ్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే పనిచేయడం ప్రారంభించిన 14 జిల్లా పారిశ్రామిక కేంద్రాలతో పాటు మరో ఎనిమిది జిల్లా పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఖాయిలాపడ్డ పరిశ్రమల సమస్యలను పరిష్కరించి వాటిని పునరుద్ధరించేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలు, కార్యక్రమాలలో బలహీనవర్గాల ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యాన్నిస్తున్నారు. మహిళా సంక్షేమానికి ఒక కార్పొరేషనుతోపాటు షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతుల వారి ఆర్థిక అవసరాలకు మూడు ప్రత్యేక కార్పొరేషన్లు పనిచేస్తున్నాయి.

బలహీనవర్గాల సంక్షేమానికి అమలు జరుపుతున్న పథకాలను సచివాలయంలో ఒక ప్రత్యేక విభాగం పర్యవేక్షిస్తోంది.

రజతోత్సవాలు జరుపుకుంటున్న ఆంధ్రప్రదేశ్, ఆత్మ విశ్వాసంతో, ఘనవిజయాలను సాధిస్తూ, ఉజ్జ్వల భవిష్యత్తులోకి అడుగు పెడుతోంది.

([illegible])

ఉత్తరాలు

ముఖచిత్రం

ఎన్. టి. రామారావు ముఖచిత్రంతో వెలువడిన 2.1.81వ తేది సంచిక చూడ ముచ్చటగా ఉంది. రాగలహరి సీరియల్ చదువుతున్నంతసేపు సంతృప్తికరంగా ఉంది. జ్యోతి కథ ఆసక్తికరంగా ఉంది. ప్రతి వారం కన్నులకింపు అయిన ముఖచిత్రాలు ప్రచురిస్తున్నందుకు మీకు కృతజ్ఞతలు.

పి. రవీందర్ [మహబూబ్‌నగర్]

* *

ఎన్. టి. రామారావు ముఖచిత్రంగా విడుదలైన 2.1.81 తేది నాటి పత్రిక చూడ ముచ్చటగ ఉంది. సూపర్ హిట్ అనిపించింది. సీరియల్స్, కథలు బాగున్నాయి. ఇదీ జీవితం కథ మాత్రం చాల బాగుంది. రచయిత కొమ్మిడి మహేంద్రరెడ్డికి మా అభినందనములు.

సాక జ్ఞానసాగర్ [తాడికొండ]

సామాన్యుని సణుగుడు

9.1.81 సంచికలోని సామాన్యుని సణుగుడులో సైకిలెక్కగలవా? వీరాజీ గారి వ్యాసం చాల బాగుంది. అదే సంచికలో ప్రచురించిన చల్లనిమాట కథ అంత బాగాలేదు. కార్టూన్ల సంఖ్య పెంచండి.

వైదిడి ప్రసాద్ [కాకినాడ]

ధర్మపథం

బులుసు వేంకట రమణయ్యగారు ధర్మపథంలో ఎన్నో తెలియని విషయాలు తెలియబరుస్తున్నారు.

జియో లక్ష్మన్ [పార్వతీపురం]

కార్టూన్స్

నటి సులక్షణ ముఖచిత్రం ఈ వారం పత్రికకు [26.12.80] వన్నె తెచ్చింది.

తులసీరాం, కాటూరి గార్ల కార్టూన్లు కడుపుబ్బ నవ్వించాయి.

మీ పత్రికలో కలర్ స్టిల్స్ చాలా బాగుంటున్నాయి.

కె. వి. ఎస్. ఎల్. నరసింహారావు [కొండేపూడి]

కథలు

నటి సుజాత ముఖ చిత్రంతో వెలువడిన సంచిలో [19.12.80] మీరు ప్రచురించిన ఏకచంద్ర వృత్తాలు కథ ఎంతో సహజంగా ఉండి, మాకు చాలా నచ్చింది. కథనంలో నో ట్విస్ట్‌ను, వెరైటీని సాధించారు రచయిత ఈ కథలో. చాలా కాలం తరువాత నో మంచి కథ చదివిన అనుభూతిని మిగిల్చిన మీకు మా ధన్యవాదాలు. ఒకే మూసలో అవాస్తవికంగా, అసంఖ్యాకంగా వెలువడుతూన్న నేటి కథా సాహిత్యంలో మెరుపులను అప్పుడప్పుడూ మాకందించే మీ [మా] అభిమాన వారపత్రిక నిర్వాహకులకు, రచయితలకూ మా హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు!

బి.వి.ఎల్. శేషగిరిరావు [అద్దంకి]

* *

2.1.81 తేది నాటి మా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైన ఇదీ జీవితం, జ్యోతి కథలు మమ్మెంతో ఆకర్షించినవి. స్పందన సీరియల్ పత్రికకే ఒక ఆణిముత్యంలా వెలిగిపోతూ మా ప్రీతిపాత్రమవుతున్నది.

కృష్ణలీల, వై. చంద్రశేఖరరెడ్డి [తిరుపతి]

* * *

మా అభిమాన పత్రికలో ఈ వారం 2.1,81 జ్యోతి, ఇదీ జీవితం కథలు బాగున్నాయి. స్పందన సీరియల్ చక్కగా నడుస్తోంది. రాగలహరి ఆసక్తిదాయకంగా ఉంది. ప్రచురిస్తున్న మీకు మా ధన్యవాదాలు.

డి. అరుణ [హైదరాబాదు]

సీరియల్స్

రాధిక ముఖచిత్రంతో వెలువడిన మీ [మా] ఆంధ్రపత్రికను చూచి చాలా బాధపడ్డాం. రాగలహరి సీరియల్‌లో పల్లవి చచ్చిపోవడం, చరణ్ కృతి పట్ల కోపావేశాలతో ప్రవర్తించడం చాల బాధ అనిపించింది. ఇకపోతే స్పందన సీరియల్ గత రెండు వారాలనుంచి ఆసక్తికరంగా సాగుతోంది. ఈ సంచికలో లాయర్ ప్రకాశరావు కొడుకు సుబ్బారావును కాకినాడ మెడికల్ కాలేజీలో డొనేషన్‌కట్టి చేర్పించినట్లు వ్రాసారు రచయితగారు. కాకినాడలో ప్రస్తుతం ఏ విధమైన డొనేషన్ కాలేజీ లేదు. ఈ వారం ప్రచురించిన కథ మాకు నచ్చింది. కార్టూన్స్ కడుపుబ్బ నవ్వించాయి.

లక్కురి సత్యనారాయణ,మిత్రులు [కాకినాడ]

* * *

9.1.81 పత్రికలోని రాగలహరి చదువుతుంటే ఏడుపు వచ్చింది. పల్లవి చనిపోవటంతో చరణ్‌కి, శృతికి చాల కష్టాలొచ్చిపడ్డాయి. ఈ వారం కథ చదివినంతసేపూ చాలా బాధపడ్డాను.

బి. శాంతకుమారి [విజయవాడ]

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


పొదుపు మరియు రక్షకకు –
స్టేన్స్ టైర్ రిట్రెడ్
చిరకాల మన్నిక, దారి బిగువు ఆకర్షణీయమయిన
రూపు, తక్కువ వ్యయములో అందచేయుచున్నారు —స్టేన్స్ టైర్ రిట్రెడ్
స్టేన్స్ టైర్
అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
ట్రిచీ రోడ్, కొయమత్తూరు-641 018
ఫ్యాక్టరీలు : కొయమత్తూరు, కొట్టాయం, విజయవాడ, ట్రిచీ,
కాలికట్, మంగళూరు, వెల్లూరు, హైదరాబాద్, సేలం,
ఎర్నాకుళం, టుటికోరిన్, త్రిచూర్, మధురై, బెంగళూరు,
బళ్ళారి మరియు కాకినాడ.
MAC/ST/002/TEL


సుందరాంగుల సుందరస్వప్నాలకు
సౌందర్యరూపకల్పన —
రాజ్‌కమల్
చీరలు
SHREE SITARAM TEXTILES BOMBAY 2
RAJKAMAL
Agent for South India,
Babulal Shiv Shanker Agencies.
Inder Bagh, Sultan Bazar, Hyderabad-A.P. Phone : 45950.